బుధవారం 08-5-2024 సంపుటి: 17
సంచిక: 58
RNI No : TELTEL/2008/24799

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్, హైదరాబాద్
పేజీలు: 12
వెల: రూ.5









# సంపాదకీయం

## ప్రియాంకను పక్కన పెట్టడంలో ఆంతర్యం?

కాంగ్రెస్ చేసిన తప్పులనే మళ్లీమళ్లీ చేస్తోంది. రాహుల్‌ను ప్రధాని అభ్యర్థిగా ఫోకస్ చేసే క్రమంలో ప్రియాంకను దూరం పెడుతున్నారు. ఈ దఫా కాంగ్రెస్ కూటమి గెలుస్తుందన్న పూర్తి విశ్వాసంతో ఇండియా కూటమి నేతలు ఉన్నారు. అందుకే సోనియా కూడా రాహుల్‌ను ప్రధానిగా చూడాలని ముచ్చట పడుతున్నారు. ఈ క్రమంలో ప్రియాంకను రాహుల్‌కు పోటీగా రాకుండా ముందే తప్పించారు. పోటీ చేయకుండా పక్కన పెట్టారు. ఇదంతా సోనియా కనుసన్నల్లోనే జరుగుతోంది. కొడుకును మాత్రమే ప్రధానిగా చేయాలనుకుంటున్న సోనియా...ప్రియాంకకు ఉన్న ఛరిష్మాను గుర్తించడం లేదు. ప్రియాంక అచ్చ ఇందిరాలా ఉండడం..ఆమె మాట్లాడినట్లే మాట్లాడడం,. హావభావాలు కూడా అలాగే ఉంటున్నాయి. ఈ క్రమంలో ఇందిరపై ప్రజల్లో ఇంకా చెరగని ముద్ర ఉంది. దీనిని అందిపుచ్చుకోవాలనే ఆశ కాంగ్రెస్‌లో కనిపించడం లేదు. కేవలం రాహుల్‌ను ప్రమోట్ చేయడం పనిగా ఎఐసిసి పనిచేస్తోంది. అందుకే ప్రియాంకను ఎన్నికల పోరునుంచి దూర పెట్టారని తెలుస్తోంది. రాహుల్ వయనాడ్ నుంచి పోటీ చేస్తున్నా.. మళ్లీ రాయబరేలిలో నామినేషన్ వేయించారు. నిజానికి ఇక్కడ ప్రియాంక పోటీ చేస్తారన్న ప్రచారం సాగింది. కానీ అనూహ్యంగా ఆమెను పక్కకు తప్పించారు. వయస్సు, అనారోగ్యం రీత్యా ప్రత్యక్ష ఎన్నికలకు దూరం గా ఉండాలని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ నిర్ణయించుకున్నారు. రెండు నెలల క్రితం రాజస్థాన్ నుండి రాజ్యసభకు ఎన్నిక కావడం ద్వారా రాయ్‌బరేలీ నుండి పోటీ చేయబోవడం లేదనే సంకేతం ఇచ్చారు. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత అమేథీ వైపు చూడని రాహుల్ గాంధీ అప్పుడు గెలుపొందిన కేరళలోని వాయనాడ్ పైననే దృష్టి కేంద్రీకరిస్తూ ఉండడంతో గాంధీ కుటుంబానికి దశాబ్దాలుగా కంచుకోటలుగా పేరొందిన ఈ రెండు నియోజకవర్గాలను వదిలి వేస్తున్నారా? అనే అభిప్రాయం కలిగింది. మధ్యలో ప్రియాంక గాంధీ తల్లి నియోజకవర్గం నుండి పోటీ చేస్తారని ప్రచారాం సాగినా స్పష్టత లేకుండా పోయింది. ఇదంతా కూడా కావాలని చేస్తున్నట్లుగానే భావించాలి. రాజకీయంగా రాహుల్‌కు అడ్డం కాకూడదనే ఎత్తులు వేస్తున్నారు. అందుకే ప్రియాంకకు ప్రాధాన్యం తగ్గిస్తూ వస్తున్నారు. ఆమెను కేవలం కొన్ని ప్రాంతాలకే ప్రచారానికి పరిమితం చేస్తున్నారు. ఇకపతే కాంగ్రెస్ నేతలంతా రాహుల్ కాబోయే ప్రధాని అని ప్రచారం చేసుకుంటున్నారు. కాంగ్రెస్‌లో మాత్రం ప్రియాంకపై ఉన్న నమ్మకం రాహుల్‌పై ఉండడం లేదు. ఆయనను ముందుకు పెట్టి ఎన్నికలకు వెళితే గెలవమనే బలమైన విశ్వాసంతో ఉన్నారు. ఇకపోతే రాహుల్ అమేథీ నుంచి కాకుండా రాయబరేలి నుంచి రెండో నామినేషన్ వేశారు. ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్లు అమేథీ నుండి పోటీ చేసేందుకు భయపడ్డారా? అనే ప్రశ్న తలెత్తుతుంది. 2014లో ఓటమి చెందినా నియోజకవర్గాన్ని వదలకుండా అంటిపెట్టుకొని ఉండటం ద్వారా కొంత సానుభూతి పొందడంతో కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ 2019లో రాహుల్ గాంధీపై గెలుపొందగలిగారు. అదే విధంగా రాహుల్ సైతం ఓటమి అనంతరం నియోజకవర్గాన్ని వదలకుండా ఉండివుంటే ఇప్పుడు పరిస్థితి మరో విధంగా ఉండేది. దేశంలోనే అత్యధికంగా 80 లోక్‌సభ సీట్లు గల ఉత్తర ప్రదేశ్‌లో రాజకీయంగా పట్టు ఏర్పర్చుకోకుండా జాతీయ రాజకీయాలను శాసింపలేమని భావించే ప్రధాని నరేంద్ర మోడీ వారణాసి నుండి లోక్‌సభకు ఎన్నికవుతున్నారు. అదే విధంగా జాతీయ స్థాయిలో బిజెపిని ఎదిరించగలిగే సామర్థ్యం గల ఏకైక పార్టీగా పేరొందిన కాంగ్రెస్ ఉత్తరప్రదేశ్‌ను వదిలి వేయడంతోనే ఇప్పుడు రాజకీయంగా ఉనికి కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. అందుకనే కాంగ్రెస్‌కు చెందిన పలువురు సీనియర్ నాయకులు ఉత్తరప్రదేశ్ లో పోటీ చేయకుండా వదిలివేయవద్దని చెప్పడంతోనే రాహుల్ చివరకు పోటీకి ఒప్పుకున్నట్లు తెలుస్తున్నది. అయితే అమేథీలోనే పోటీ చేసి గెలుపొందాలని మల్లికార్జున్ ఖర్గే వంటి సీనియర్ నేతలు సూచించినట్లు సమాచారం. రాహుల్ గెలుపొందే అవకాశాలు మెండుగా ఉన్నాయని చెప్పినా పోటీకి వెనుకాడడం ఓ విధంగా కాంగ్రెస్‌ను ఆత్మరక్షణలో పడవేసింది. అందులకే అమేథీలో ఓడిపోయి వయనాడ్ వెళ్లిన రాహుల్ గాంధీ ఇప్పుడు అక్కడ కూడా ఓడిపోతాడనే భయంతోనే రాయ్‌బరేలీ నుంచి పోటీ చేస్తున్నారని ప్రధాని నరేంద్ర మోడీ ఎద్దేవా చేయగలిగారు. వాస్తవానికి రాయ్‌బరేలీలో బిజెపికి బలమైన అభ్యర్థి లేరు. ఉమా భారతి నుండి అనేక మంది పేర్లతో సర్వేలు జరిపించినా ఎవ్వరికీ గెలిచే అవకాశాలు లేవని వెల్లడైంది. వరుణ్ గాంధీ అయితే గెలిచే అవకాశాలు ఉన్నాయని సర్వేలు వెల్లడించడంతో ఆయనను పోటీ చేయించాలని జెపి నడ్డా, అమిత్ షా వంటివారు ఎంతగా ప్రయత్నించినా సాధ్యం కాలేదు.కాంగ్రెస్ పార్టీలోని పెద్దలతో పాటు సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ కూడా గాంధీ కుటుంబం నుండి ఎవ్వరో ఒకరు పోటీచేయాలని పట్టుబట్టడంతో పోటీ చేస్తున్నారు. అయితే ఇప్పుడు రెండు చోట్ల నుండి గెలుపొందితే ఏ సీటుకు రాజీనామా చేస్తారనే ప్రశ్న తలెత్తుతున్నది. నిజానికి ప్రియాంకను పోటీ చేయిస్తే...యూపిలో కూడా పరస్థితులు కాంగ్రెస్‌కు అనుకూలంగా మారుతాయని అంతా ఆశించారు. కానీ మొత్తంగానే ఆమెను పోటీకి దూరం పెట్టారు. ఇదంతా కుటుంబ వ్యవహారంగా సాగిన డ్రామాగా ప్రచారం సాగుతోంది. పార్టీలో రాహుల్ గాంధీ సమర్థ నిర్ణయం తీసుకోవడంలో జాప్యం చేయడం కాంగ్రెస్ పార్టీలో పలు కీలక అంశాలలో ఆయన అస్థిర ధోరణిని వెల్లడి చేస్తున్నది. అయితే ఈ దఫా ఎన్నికల్లో మోడీ వ్యతిరేకత కారణంగా బిజెపి ఓడిపోతుందని, కాంగ్రెస్ కూటమి గెలుస్తుంది. బలంగా నమ్ముతున్నారు. అందుకే రాహుల్‌నే ముందుకు పెట్టి కథ నడిపించేలా సోనియా చక్రం తిప్పారు. కొడుకు ప్రధాని అయితే చూడాలని సోనియా ఉ÷-వవీళ్లూరుతున్నారు. అదే ప్రియాంక అయితే ఆమెకు పెద్దగా నాందం ఉండకపోవచ్చు. అందుకే కొడుకు భవిష్యత్ కోసం సోనియా ఆరటపడుతున్నారు. అందుకే ప్రియాంకను పక్కన పెట్టారిన అనుకోవాలి.

## తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టిన కేసీఆర్

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ టా÷-గ్గ÷ట్ అని, 100 రోజుల పరిపాలన చూసే తీర్పు ఇవ్వాలని కోరుతున్నామని, 100 రోజుల్లోనే అన్నీ అయిపోవాలంటే ఎలా? అని రేవంత్ అడిగారు. తాము అధికారంలోకి వచ్చిన 150 రోజుల్లో కేవలం 100 రోజులు మాత్రమే తాము పరిపాలన చేశామని, డిసెంబర్ 7వ తేదీన బాధ్యతలు చేపడితే, మార్చి 17వ తేదీ నుంచి ప్రభుత్వ వ్యవస్థలన్నీ ఇసి పరిధిలోకి వెళ్లిపోయాయని గుర్తు చేశారు. తాము అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 6 గ్యారెంటీల్లో 5 గ్యారెంటీలను అమలు చేశామన్నారు. తెలంగాణలో చీరలు, లంగలు, బనియన్, డ్రాయర్ల భాష కొనసాగుతోంది. తెలంగాణ ప్రజలకు ఈ భాష నుంచి విముక్తి ఉందా..? లేదా..? అని సీఎం రేవంత్ రెడ్డిని మీడియా ప్రతినిధి అడిగారు. రేవంత్ స్పందిస్తూ.. ప్రాబ్లం మీ దగ్గరే ఉంది. మిమ్మల్ని ఒకరిద్దరిని జైలుకు పంపిస్తే కానీ సమస్య పరిష్కారం కాదు. ఇట్ల మాట్లాడగానే వాటిని ప్రసారం చేయకుండా బ్యాన్ చేయాలి. ఇలా మాట్లాడే వారిని చూపించడం బంద్ చేయాలి. సోషల్ రెస్పాన్సిబిలిటీ మీ మీద ఎక్కువ ఉంది. పొలిటికల్ రెస్పాన్సిబిలిటీ మాది. పొలిటికల్ యాంబీషన్స్ మాకు ఉంటాయి. సామాజిక బాధ్యత అమలు చేయాల్సినోళ్లు మీరు. అలాంటి భాష మాట్లాడే వారి ప్రసంగాలను నియంత్రించాలి లేదా నిషేధించాలి. అప్పుడే ఈ సమాజానికి బాధ తప్పుద్ది అని రేవంత్ సమాధానం ఇచ్చారు.



## పట్టభద్ర ఎమ్మెల్సీగా రాకేశ్‌రెడ్డి నామినేషన్

మొదటిపేజీ తరువాయి..

ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. ÷ూకేశ్ రెడ్డి సొంతూరు.. హన్మకొండ జిల్లాలోని హసన్‌పర్తి మండలం వంగపహాడ్. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన రాకేశ్ రెడ్డి.. బిట్స్ పిలానీలో మాస్టర్ మేనేజ్‌మెంట్ స్టడీస్, మాస్టర్స్ ఇన్ ఫైనాన్స్ పూర్తి చేశారు. సిటీ బ్యాంక్ మేనేజర్‌గా, జేపీ మోర్గాన్, ఫేస్‌బుక్ లాంటి పలు అంతర్జాతీయ కార్పొరేట్ కంపెనీల్లో బెంగళూరు, అమెరికాలలో ఏడేళ్ల పాటు ఉన్నతస్థాయిలో ఉద్యోగాలు చేసిన ఆయన రాజకీయాలపై ఆసక్తితో రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2013లో బీజేపీలో చేరి ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. అంచెలంచెలుగా ఎదుగుతూ బీజేపీలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శిగా, రెండు పర్యాయాలు రాష్ట్ర అధికార ప్రతినిధిగా పనిచేశారు. బీజేపీలో వరంగల్ పశ్చిమ టికెట్ ఆశించిన రాకేష్ రెడ్డి వరంగల్ కేంద్రంగా అనేక ఆధ్యాత్మిక, సామాజిక, సేవా కార్యక్రమాలు చేసి ప్రజల్లోకి చొచ్చుకెళ్ళారు. కానీ బీజేపీ ఎమ్మెల్యే టికెట్ కేటాయించకపోవడంతో 2023, నవంబర్‌లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఉన్నత విద్యావంతుడు, మంచి వాగ్దాటి, క్లీన్ ఇమేజ్‌తో పాటు, క్లిష్ట పరిస్థితుల్లో సైతం ఫలితాలు రాబట్టగల సమర్థత, కష్టపడి పనిచేసే సొంత టీమ్ ఉంటడం వారికి కలిసొచ్చే అంశాలు. యువతలో, విద్యావంతులలో మంచి పట్టున్న రాకేష్ రెడ్డికి రాష్ట్ర వ్యాప్తంగా అభిమానులు, ఫాలోయింగ్ ఉండటంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కేసీఆర్ ప్రకటించారు. ఇదిలావుంటే జనం లేక రేవంత్ రెడ్డి సభలు వెలవెల పోతున్నాయి. కానీ, కేసీఆర్ మీటింగ్‌లకు జనం ఎదురు చుస్తున్నారని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిఅన్నారు. మంగళవారం నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి నామినేషన్ సందర్భంగా నల్లగొండ పట్టణంలోని లక్ష్మి గా÷-డ్గ÷న్స్ లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఐదు నెలల్లో ఒక్క వాగ్దానం నెరవేర్చలేదని విమర్శించారు. నిరుద్యోగుల జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు. మెగా డీఎస్సీ వేయలేదు. నిరుద్యోగ భృతి లేదు. విద్యార్థులకు భరోసా కార్డు లేదన్నారు. మండలి ఉప ఎన్నికల్లో రాకేష్ రెడ్డి ని ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకోవాలన్నారు. తీన్మార్ మల్లన్నను ఘోరంగా ఓడించాల్సిన అవసరం ఉంది. బీఆర్ఎస్ పార్టీ ఈ సీట్‌లో గెలిచి మండలి ఎన్నికల్లో మరోసారి గులాబీ జెండా ఎగరావేద్దామన్నారు.

## ప్రమాదంలో పడ్డ ప్రజాస్వామ్యం



మొదటిపేజీ తరువాయి..

దేశంలో సంపద, వనరులు, అధికారం కొద్దిమంది చేతుల్లోనే నలిగిపోతోంది. జనాభా దామాషా ప్రకారం ప్రజలు వనరులు పొందలేకపోతున్నారు. దాని ప్రకారం వనరులను మేం సమానంగా పంచుతాం. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కులగణన చేపడతాం అని వివరించారు. అవసరమైతే రిజర్వేషన్ల శాంత పెంచే ప్రయత్నం చేస్తామని అన్నారు. కానీ ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లు తొలగించేందుకు భాజపా ప్రభుత్వం కుట్ర చేస్తోందని, దేశంలోని 90 శాతం ప్రజల హక్కులు కాలరాసేందుకు చూస్తున్నారని విమర్శించారు. హక్కులను కాపాడుకునేందుకు ఓటు ద్వారా హస్తం పార్టీని నిలబెట్టుకోవాలి. కాషాయ పార్టీకి ఓటు వస్తే భవిష్యత్తు లేకుండా పోతుంది. ఆ పార్టీ హయాంలో దేశ ప్రజాస్వామ్యం పెను ప్రమాదంలో పడింది. ఆర్ఎస్ఎస్ దేశం కోసం పోరాటం చేస్తున్నట్లు నటిస్తోంది. రాష్ట్రంలో భాజపాకు స్థానం లేకుండా చేయాలి. దేశంలో ఆ పార్టీ అధికారంలోకి రాకుండా బలహీన వర్గాలు కృషి చేయాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. రిజర్వేషన్లు ఎత్తివేయడం లక్ష్యంగా బీజేపీ ప్రయత్నం చేస్తోందని, అందువల్ల ప్రజలు అప్రమత్తం కావాలని భట్టి విక్రమార్క అన్నారు. నాలుగు వందల సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ చూస్తోందన్నారు. 'సంపద పెంచుతాం.. పంచుతాం' ఇదే కాంగ్రెస్ నినాదమని తెలిపారు. కులగణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇవ్వగానే బీజేపీ కుట్రలు మొదలు పెట్టిందని భట్టి విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేపట్టామన్నారు. దేశంలో అధికారంలోకి రాగానే మా ప్రభుత్వం కులగణన చేస్తుందని తెలిపారు. బిజెపితో ఉన్న ప్రమాదాన్ని గుర్తించి .. రిజర్వేషన్లు కాపాడుకునేందుకు ఎస్సీ, ఎస్టీ ,బీసీ లు కాంగ్రెస్‌కు ఓటు వేయాలని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం ప్రమాదంలో ఉందన్నారు. దేశంలో భయానక పరిస్థితులు ఉన్నాయన్నారు. కేసీఆర్, బీజేపీ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు బీజేపీ చేస్తున్న అన్యాయానికి కేసీఆర్ మద్దతు ఇస్తున్నారన్నారు. కేసీఆర్, బీజేపీ ముసుగు తీసేసి మాట్లాడితే మంచిదన్నారు. మోదీ ప్రధాని అయిన నాటి నుంచే రిజర్వేషన్లు ఎత్తేసే కుట్ర మొదలైందన్నారు. భారత రాజ్యాంగాన్ని మారుస్తామని బీజేపీ నేతలు బహిరంగంగా చెబుతున్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో గుమ్మడికాయల దొంగ.. అంటే భుజాలు తడుముకున్నట్లు కేసీఆర్ పరిస్థితి ఉందని పేర్కొన్నారు. తెలంగాణలో మా పార్టీ 14 సీట్లు గెలుపు పక్కా అని పేర్కొన్నారు. బిజెపి ప్రజల హక్కులను తొక్కి పెట్టాలని చూస్తోందని మండిపడ్డారు. కేంద్రంలో కాంగ్రెస్ పవర్లోకి వస్తేనే రిజర్వేషన్ల కుట్ర ఆగుతోందన్నారు. మతం పేరుతో రాజకీయాలు చేసే బీజేపీని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఉన్న వాస్తవాలు మాట్లాడితే బీజేపీ నేతలు కేసులు పెట్టి బెదిరిస్తున్నారని మండిపడ్డారు. రాజ్యాంగం ఇచ్చిన రిజర్వేషన్లను ఎత్తేస్తారా? అని ప్రశ్నించారు భట్టి . రిజర్వేషన్లు ఎత్తేసేందుకు 400 సీట్లు అడుగుతున్నారు.. ఈ ఎన్నికల్లో బీజేపీని బొంద పెట్టాల్సిందేనని చెప్పారు. రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పెద్దలు అమలు చేస్తూ వచ్చారు. కేంద్రంలో కాంగ్రెస్ పవర్లోకి రాగానే కులగణన చేస్తుందన్నారు. ఫెడరల్ స్ఫూర్తిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మల్టీ పార్టీ సిస్టమ్ ఉన్నటువంటి దేశం భారత్ అని చెప్పారు. 10 సంవత్సరాల్లో దేశంలో బీజేపీ అల్లకల్లోలం సృష్టించిందన్నారు. అవినీతిలో మునిగి తేలిన కేసీఆర్ గురించి మాట్లాడటానికి ఏం లేదని భట్టి అన్నారు

# భారీవర్షం..

మొదటిపేజీ తరువాయి..

కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి సభ రద్దు అయింది. సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొనాల్సిన కాంగ్రెస్ జనజాతర సభకోసం కరీంనగర్ ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన టెంట్లు కుప్పకూలాయి. ఈదురుగాలుల ధాటికి కుర్చీలు చెల్లాచెదురయ్యాయి. ఆ సమయంలో టెంట్ల కింద కార్యకర్తలు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. కాగా, జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలకు పలు కొనుగోలు కేంద్రాల్లోని రైతుల ధన్యం తడిసిపోయింది. చెట్లు విరిగి పడటంతో పలుచోట్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అటు రాష్ట్రంలోని పలు జిల్లాలో వర్షం పడింది. రంగారెడ్డి, భోంగీర్, మల్కాజిగిరి, జనగాం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో మంగళవారం ఉదయం అక్కడక్కడా వర్షాలు కురిసి ప్రజలకు కొంత ఊరటనిచ్చాయి. హైదరాబాద్‌లోని మారుమూల ప్రాంతాల్లో కూడా అక్కడక్కడా వర్షాలు కురిశాయి. హైదరాబాద్‌లోని దక్షిణ ప్రాంతంలోని దిల్‌సుఖ్‌నగర్, కాప్రా, చాంద్రాయణగుట్ట, చార్మినార్, మలక్‌పేట్, గోషామహల్, ఆసిఫ్‌నగర్ ప్రాంతాల్లో 3 మిల్లీమీటర్ల వరకు వర్షపాతం నమోదైంది. గత కొన్ని వారాలుగా రాష్ట్రంలో ఎండలు చుక్కలు చూపించాయి. ఎండ తీవ్రత నుండి వర్షం హైదరాబాద్ ప్రజలకు ఉపశమనం కలిగించిందని నగర వాసులు చెబుతున్నారు. హైదరాబాద్‌లో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. భారీగా ఈదురుగాలులు వీచాయి. కూకట్‌పల్లి, మూసాపేట్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. బాలానగర్, ఫతేనగర్, సనత్ నగర్‌లోనూ వర్షం పడుతోంది. జీడిమెట్ల, చింతల్, షాపూర్, కుత్బుల్లాపూర్, మియాపూర్, చందానగర్, గచ్చిబౌలి, మాదాపూర్‌లో ఈదురుగాలతో కూడిన వర్షం కురుస్తోంది. జూబ్లీ హిల్స్, బంజారా హిల్స్ ప్రాంతాల్లో పెనుగాలులు వీచాయి. అదే సమయంలో భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కారణంగా చెట్లు, హోర్డింగ్స్ నేలకూలాయి. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ సన్నిధిలో సాయంత్రం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో ఎండలనుంచి భక్తులు ఉపశపనం పొందేందుకు ఆలయ సన్నిధిలో ఏర్పాటు చేసిన చలువపందిళ్లు, రేకుల షెడ్డు ఈదురు గాలులకు నెలమట్టం అయ్యాయి. దీంతో పక్కనే పార్కింగ్ చేసిన బైకులు స్వల్పంగా డ్యామేజ్ అయ్యాయి. భారీ వర్షం కురిసినప్పటికీ తడుస్తూనే స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. యాదగిరిగుట్టతో పాటుగా తెలంగాణలో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడ్డాయి. తెలంగాణలో రాగల ఐదుజిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మంగళవారం కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, జనగాం, భువనగిరి, రంగారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటలకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. మరికొన్ని జిల్లాల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆదిలాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ అయ్యింది. బుధవారం పలుచోట్ల తేలికపాటి చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. 9న ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలతో పాటు మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాలో వర్షాలు పడుతాయని పేర్కొంది. గురు, శుక్రవారాల్లోనూ పలు చోట్ల ఈదురుగాలులతో వానలు పడే అవకాశాలున్నాయని వాతావరణశాఖ వివరించింది.



## భారత్ స్నేహహస్తం అందిస్తుంది

### శక్తివంతమైన దేశంగానూ ఎదిగింది విదేవాంగమంత్రి జై శంకర్

న్యూఢిల్లీ,మే7: భారత్ నేడు ప్రపంచదేశాలతో స్నేహపూర్వకంగా వ్యవహరించడమే కాకుండా, శక్తిమంతమైన దేశంగాను ఎదిగిందని విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ మంగళవారం అన్నారు. దిల్లీ యూనివర్సిటీలోని హన్స్‌రాజ్ కాలేజీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 'వికసిత భారత్ - ది వాయిస్ ఆఫ్ ది యూత్' అనే అంశంపై విద్యార్థులతో ముచ్చటించారు. వికసిత భారత్ ఒక నినాదం మాత్రమే కాదని, గత 10 సంవత్సరాలుగా మనం వేసుకున్న పునాది అని జైశంకర్ పేర్కొన్నారు. ఉక్రెయిన్ వంటి దేశాల్లో యుద్ధాల వల్ల



ఇబ్బందిపడుతున్న భారత పౌరులను తిరిగి స్వదేశానికి తీసుకు రావడానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఆయన వివరించారు. రాబోయే 25 ఏళ్లలో దేశ భవిష్యత్తు పూర్తిగా మారిపోనుందని, అమృత్ కాల్ రాబోతోందని జైశంకర్ విశ్వాసం వ్యక్తంచేశారు. ఒక సినిమా తీయడానికి అయిన ఖర్చు కంటే తక్కువ బ్జడెట్‌తో చంద్రయాన్-3 ని రూపొందించి మనం విజయం సాధించామని విద్యార్థులకు గుర్తు చేశారు. ఈ విజయంతో ప్రపంచమంతా భారత్ వైపు చూసిందని తెలిపారు. నెలకు దాదాపు 12 బిలియన్ల నగదు రహిత లావాదేవీలు జరుపుతూ భారత్ డిజిటల్ ఎకానమీగా ఎదుగుతోందని విదేశాంగ మంత్రి తెలిపారు. ఏడాదిలో నాలుగు బిలియన్ల లావాదేవీలు జరిగే అమెరికా కంటే ఇది ఎక్కువ అని ఆయన వివరించారు.

## కేసీఆర్ బస్సు యాత్ర మరో రోజు పొడిగింపు

మొదటిపేజీ తరువాయి..

షెడ్యూల్ ప్రకారం 10వ తేదీన సిద్దిపేటలో బస్సు యాత్ర ముగియాలి. బస్సు యాత్ర ముగింపు సందర్భంగా సిద్దిపేటలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని పార్టీ నిర్ణయించింది. సభ ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. అయితే మరో రోజు బస్సు యాత్రను పొడిగించింది బీఆర్ఎస్ పార్టీ. చివరి రోజున గజ్వేల్‌లో





కేసీఆర్ పర్యటించనున్నారు. మంగళవారం సాయంత్రం 5 గంటలకు కామారెడ్డిలోని జేపీ చౌక్ వద్ద కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్ పాల్గొంటారు. అనంతరం రాత్రి 8 గంటలకు మెదక్‌లోని రాందాస్ కూడలిలో నిర్వహించనున్న రోడ్‌షోలో పాల్గొనున్నారు. కాగా, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవడమే లక్ష్యంగా ఏప్రిల్ 24న కేసీఆర్ బస్సు యాత్ర ప్రారంభించిన విషయం విదితమే. అధినేత బస్సుయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తున్నది.

## రైతుభరోసా విడుదలపై ఈసి ఆంక్షలు

మొదటిపేజీ తరువాయి..

స్పష్టం చేసింది. రైతు భరోసా విషయంలో ఎన్నికల కమిషన్‌కు ఎన్ వేణుకుమార్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. రైతు భరోసా చెల్లింపులపై రేవంత్ వ్యాఖ్యలపై ఆయన ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు ఫిర్యాదును పరిశీలించిన ఎన్నికల కమిషన్ సీఎం రేవంత్ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని పేర్కొంది.రైతు



భరోసా నిధుల విడుదలపై ఆంక్షలు విధించింది. ఇదిలా ఉండగా.. ఐదుఎకరాలు పైబడిన వ్యవసాయ భూమి ఉన్న వారికి రైతు భరోసా నిధులను ప్రభుత్వం సోమవారం విడుదల చేసింది. ఈ మేరకు రైతుల ఖాతాల్లో నగదును ప్రభుత్వం జమ చేస్తున్నట్లు పేర్కొంది. ఐదెకరాల లోపు ఉన్న రైతులకు ఇప్పటికే నిధులు విడుదలవగా.. తాజాగా ఐదెకరాలుపైబడిన వారికి చెల్లింపులు ప్రారంభించింది. ఇటీవల ఎన్నికల బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి మే 9వ తేదీలోగా రైతులందరికీ రైతుభరోసా నిధులు విడుదల చేస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే.

## కాంగ్రెస్ సర్కార్ కూలడం ఖాయం


మొదటిపేజీ తరువాయి..

తర్వాత కాంగ్రెస్ కనుమరగువుతుందని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నాడు జక్రాన్‌పల్లిలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ధర్మపురి అర్వింద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్మపురి అర్వింద్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ఎన్నికల హామలు అమలు చేయని రేవంత్ రెడ్డికి రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదని అన్నారు. మోదీతోనే దేశంలో సుస్థిర పాలన సాధ్యమని ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు. భారత ముస్లింలకు బీజేపీ అండగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భూములు ఇస్తే.. ఏడాదిలో జక్రాన్‌పల్లి ఎయిర్‌పోర్టు పూర్తి చేస్తామని తెలిపారు.

### పార్లమెంట్ ఎన్నికల్లోనూ కేసీఆర్‌కు

## బుద్ధిచెప్పాలి

మొదటిపేజీ తరువాయి..



కేసీఆర్‌లో మార్పువస్తుందని, రైతులకు క్షమాపణ చెప్పి ఓట్లు అడుగుతారని ఆశించామని అన్నారు. కానీ, ఆయనలో మార్పు రాలేదు సరికదా.. ఈ ప్రభుత్వం పడిపోతుందని అంటున్నారని మండిపడ్డారు. వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యకు మద్దతుగా హనుమకొండలో నిర్వహించిన ఎన్నికల ప్రచార బహిరంగ సభలో రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. సీఎం కుర్చీ నుంచి దిగిపోవడానికి నేను అల్లాటప్పాగా రాలేదు. ఉద్యమం పేరిట అమాయకులైన పిల్లన్ని చంపి పదవిలోకి రాలేదు. నిరంకుశ ప్రభుత్వంపై పదేళ్లు పోరాడి సీఎం కుర్చీలో కూర్చున్నా. పదేళ్లుగా అధికారంలో ఉన్న మోదీ దిగిపోవాలని కేసీఆర్ ఎందుకు అనడం లేదు. కుమార్తె బెయిల్ కోసం ఎంపీ సీట్లను ఆయన మోదీకి తాకట్టుపెట్టారు. ఈ ఎన్నికలు తెలంగాణ - గుజరాత్ మధ్య ఫైనల్ మ్యాచ్ లాంటివి. విభజన చట్టంలో యూపీఏ ప్రభుత్వం తెలంగాణకు భారీ పరిశ్రమలు ఇచ్చింది. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు పరిశ్రమ నిర్మించాలని విభజన చట్టంలో పెట్టారు. హైదరాబాద్‌కు ఐటీఐఆర్ ప్రాజెక్టును యూపీఏ ప్రభుత్వం మంజూరు చేసింది. విభజనచట్టంలోని పరిశ్రమలు, ప్రాజెక్టులను మోదీ సర్కారు రద్దు చేసింది. తెలంగాణకు రావాల్సిన ప్రాజెక్టులను మోదీ తన స్వరాష్ట్రం గుజరాత్‌కు తరలించారు. మోదీ గుజరాత్‌కు మాత్రమే ప్రధానా? దేశం మొత్తానికా?ఈ పదేళ్లలో తెలంగాణకు మోదీ గాడిదగుడ్డు మాత్రమే ఇచ్చారని రేవంత్ విమర్శించారు.

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 08-5-2024 | సంపుటి: 17 | సంచిక: 58 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రములు అంత్యములు, వర్జ్యం అద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## రైతుభరోసా విడుదలపై ఈసి ఆంక్షలు

**ఎన్నికలయ్యాకే విడుదల చేయాలని వెల్లడి**



హైదరాబాద్,మే7: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కారుకు ఎన్నికల సంఘం షాక్ ఇచ్చింది. రైతు భరోసా నిధుల విడుదలపై ఎన్నికల కమిషన్ ఆంక్షలు విధించింది. లోక్‌సభ ఎన్నికల పోలింగ్ తర్వాత నిధులు విడుదల చేయాలని మిగతా 2లో..

## కేసీఆర్ బస్సు యాత్ర మరో రోజు పొడిగింపు



హైదరాబాద్,మే7: బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బస్సు యాత్ర మరో రోజు పొడిగించారు. మే 11వ తేదీన ఉదయం 10 గంటలకు గజ్వేల్ నియోజకవర్గంలో రోడ్డు షో నిర్వహించనున్నారు కేసీఆర్. ఆ రోడ్ షోతో కేసీఆర్ బస్సు యాత్ర ముగియనుంది. మిగతా 2లో..



## మూడోదశ పోలింగ్‌లో ఓటేసిన ప్రముఖులు

**ఓటు హక్కు వినియోగించుకున్న అమిత్ షా**

**భార్యతో కలసి ఓటేసి గౌతమ్ ఆదానీ**



# పోలింగ్‌కు మండుటెండల భయం

### రెండు దఫాల్లోనూ తగ్గిన ఓటింగ్ శాతం

### మూడో దశలోనూ మందకొడిగా పోలింగ్

న్యూఢిల్లీ,మే7: సార్వత్రిక సమరంలో మూడో దశ పోలింగ్ మంగళవారం కొనసాగింది. ఈ విడతలో 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 93 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఓటింగ్ సాగింది. అత్యదికంగా బెంగాల్లో ఓటింగ్ నమోదయ్యింది. చెదురుముదురు ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అయితే, కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నవారు ఎట్లాగూ గెలిచే అవకాశం లేదని ఓటర్లు పోలింగ్‌కు రావడం లేదని, బిజెపి మద్దతు దారులు మాత్రం పెద్ద ఎత్తున ఓటింగ్‌లో పాల్గొంటున్నారని అమిత్ షా చెప్పారు. అదే నిజమైతే ప్రధాని, ఇతర నాయకులు కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శల దాడులకు దిగే అవకాశం వచ్చేదిది కాదు. మూడో దశ పోలింగ్‌కు ముందు బిజెపి అభ్యర్థులకు ప్రధాని మోడీ రాసిన బహిరంగ లేఖలో కాంగ్రెస్ తిరోగమన మిగతా 12లో..

**మొదటి రెండు దశలలో ఓటింగ్ శాతం 2019 ఎన్నికల నాటికన్నా దాదాపు 5శాతం తక్కువగా ఉండటం కలవరం కలిగిస్తోంది. ఓటర్లలో, ముఖ్యంగా అధికార పార్టీకి మద్దతుదారులతో నెలకొన్న నిర్లిప్తతే అందుకు కారణంగా పరిశీలకులు భావిస్తున్నారు. ఎండలు కూడా మండిపోవడంతో ప్రజలు ఇళ్లు వదిలి రావడం లేదు. మూడో విడత మంగళవారం ప్రారంబం అయ్యింది. ఉదయం నుంచే మందకొడిగానే సాగుతోంది. దీనిని బట్టి ప్రజలు పెద్దగా ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది. ఇంతటి ఎండల్లో ఎన్నికలు నిర్వహించే బదులు మరో ప్రత్యామ్నాయ తేదీలను ఇసి సూచించి ఉంటే బాగుండేది. ఎండల కారణంగా ప్రచారంలో నేతలు కూడా అపసోపాలు పడుతున్నారు.**

న్యూఢిల్లీ,మే7: పోలింగ్ ప్రారంభమైన కొద్దిసేపటికే ప్రధాని మోదీ అహ్మదాబాద్‌లో ఓటేశారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోని పోలింగ్ బూత్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆయన సతీమణి సోనాల్ షా, కుమారుడు, బీసీసీఐ కార్యదర్శి జైషా ఓటు హక్కు వినియోగించుకున్నారు. యూపీ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ క్రమంలో సీఎం మిగతా 12లో..

## తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టిన కేసీఆర్

### రైతుల జీవితాలు దుర్భరం చేశారు



ఖర్చులు తగ్గించుకుని ముందుకు వెళుతున్నాం

తెలంగాణ జాతిపిత అంటే కొండా లక్ష్మణ్, జయశంకర్‌లు

టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో రేవంత్ స్పష్టీకరణ

హైదరాబాద్,మే7: బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టేశారని, ఐదేళ్ల వరకు కెసిఆర్ రుణమాఫీ చేయకపోవడంతో రైతులపై రెండింతల భారం పడిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత రైతు రుణమాఫీ అని స్పష్టం చేశారు. రాజకీయ లబ్ది పొందేందుకే ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారని, దుబారా ఖర్చులు తగ్గిస్తామని, అవినీతికి పాల్పడం అని అన్నారు. మంగళవారం రేవంత్ ఓ టివి చానెల్ లైవ్ లో మాట్లాడారు. కెసిఆర్ ఏమన్నా ఆయన మాటలకు విలువ లేదని, తెలంగాణ జాతిపిత అంటే కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రొ.జయశంకర్ మాత్రమేనని, కెసిఆర్ పక్కా చౌకబారు రాజకీయ నాయకుడు అని, జాతిపిత అనే పదం కెసిఆర్‌కు సూట్ కాదు అని అన్నారు. కాంగ్రెస్ కు 14 సీట్లు వస్తే ఆ గొప్పతనం కెసిఆర్‌ది అనుకుంటే తమకు అభ్యంతరం లేదు అని, ప్రతిపక్ష నేతగా కెసిఆర్‌కు ఇవ్వాల్సిన గౌరవం ఇస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికలతో బిఆర్ఎస్ కుప్పకూలిపోతుందని, ఈ ఎన్నికల్లో జాతీయ పార్టీల మధ్య పోటీ ఉందని, పరోక్షంగా బిజెపిని గెలిపించడానికి బిఆర్ఎస్ ప్రయత్నిస్తోందన్నారు. తెలంగాణలో 14 ఎంపి సీట్లు మిగతా 2లో..

## పార్లమెంట్ ఎన్నికల్లోనూ కేసీఆర్‌కు బుద్ధిచెప్పాలి

అధికారం పోయినా కేసీఆర్‌లో మార్పురాలేదు

సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు

కడియం కావ్యకు మద్దతుగా రేవంత్ ప్రచారం

హనుమకొండ,మే7: రాష్ట్రంలో పదేళ్ల విధ్వంసం సృష్టించిన కేసీఆర్‌కు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారని, పార్లమెంట్ ఎన్నికల్లోనూ అదే తరహాలో మరోమారు బుద్ధి చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఓటమి తర్వాత అయినా మిగతా 2లో..

## ప్రజలు ఎన్నుకున్న సిఎం కేజ్రీవాల్

ఎప్పుడూ నేరాలుచేసే వ్యక్తికాదని వెల్లడి

కేజ్రీని ప్రజలు ఎన్నుకున్న సిఎం అన్న సుప్రీం

కేజ్రీవాల్ బెయిల్‌పై వాడీవేడీ వాదనలు

బెయిల్ ఇస్తే సిఎంగా బాధ్యతలు నిర్వహించరాదని సూచన

బెయిల్ ఇవ్వరాదంటూ ఈడీ వాదన

కవిత, కేజ్రీవాల్‌లకు దక్కని ఊరట

జ్యుడిషియల్ కస్టడీ పొడిగించిన కోర్టు

కవితకు 14 వరకు.. కేజ్రీవాల్‌కు 20 వరకు పొడిగింపు



న్యూఢిల్లీ,మే7: లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన ఢిల్లీ సీఎం కేజీవ్రాల్ మధ్యంతర బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేజీవ్రాల్ అలవాటుగా నేరాలు చేసే వ్యక్తి కాదు.. ఆయనకు బెయిల్ ఎందుకు ఇవ్వకూడదని ఈడీని ప్రశ్నించింది. ఎన్నికల సందర్భంగా ఆయన ప్రచారం చేయాల్సిన అవసరంఉందని అభిప్రాయపడింది. కేజీవ్రాల్ దాఖలు చేసిన మధ్యంతర బెయిల్ పిటిషన్ పై సుప్రీంలో విచారణ జరిగింది. ఈడీ తరపున న్యాయవాది తుషార్ మెహతా, కేజ్రవాల్ తరపున అభిషేక్ మను సింఘ్వి వాదనలు మిగతా 12లో..

# భారీవర్షం..

### రాష్ట్రంలో ఒక్కసారిగా చల్లబడ్డ వాతావరణం

ఈదురుగాలులు, వడగళ్లతో కూడిన భారీవర్షం

పలు జిల్లాల్లో భారీ వర్షాలతో ప్రజలకు ఉపశమనం

కరీంనగర్‌లో భారీ వర్షంతో రాహుల్ సభ రద్దు

హైదరాబాద్‌లో ఈదురుగాలులతో కూడిన వర్షం

యాదగిరి గుట్టలో ఈదురుగాలులతో భారీ వర్షం

వర్షానికి కొట్టుకుపోయిన చలువపందిళ్లు

ఐదుజిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి



హైదరాబాద్/కరీంనగర్/యాదగిరిగుట్ట,మే7: గత కొన్ని రోజులుగా ఎండ వేడిమితో అల్లాడుతున్న ప్రజలకు కాస్త ఉపశమనం లభించింది. తెలంగాణలోని పలు జిల్లాల్లో మంగళవారం మధ్యాహ్నం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఉమ్మడి కరీంనగర్, కుమురం భీమ్ ఆసిఫాబాద్, ములుగు జిల్లాలో పలు చోట్ల ఈదురు గాలులు, ఉరుములతో కూడిన వర్షం పడింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మానుకొండూర్, హుజూరాబాద్, పెద్దపల్లి, మల్యాల, పెగడపల్లి, వేములవాడలో, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వాజేడు, వెంకటాపురం, మంగపేట, ములుగు జిల్లాలోని ఏటూరునాగారం, తాడ్వాయి మండలాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. ఆకాశం మేఘావృతమై ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో వాతావరణం చల్లబడింది. గత కొన్ని రోజులుగా ఎండవేడిమితో అల్లాడుతున్న ప్రజలకు కాస్త ఉపశమనం లభించింది. కరీంనగర్ జిల్లాలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. పొద్దంతా భానుడి భగభగలతో జనం ఉక్కిరిబిక్కిరి అయ్యారు. మధ్యాహ్నం 3.30 గంటల నుంచి ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులకు పలు చోట్ల టెంట్లు కుప్పకూలి పోయాయి. సమయానికి టెంట్ల కింద ఎవరు లేక పోవడంతో పెను తప్పిన ప్రమాదం తప్పింది. దీంతో మిగతా 2లో..

## మహిళలు ఉచిత ప్రయాణం తప్ప మరోటిలేదు

కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులెవరో తెలియదు

ఇంత కలుషిత రాజకీయాలు గతంలో ఎప్పుడూ చూడలే

మల్కాజిగిరి భాజపా ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్



హైదరాబాద్,మే7: లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే కాంగ్రెస్, భారాస అభ్యర్థులు ప్రజలకు తెలియదని.. వాళ్లకు డిపాజిట్లు దక్కే అవకాశం లేదని మల్కాజిగిరి భాజపా ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన 'మీట్ ద ప్రెస్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఏ సర్వే సంస్థకూ అందని ఫలితాలు మల్కాజిగిరిలో వస్తాయని తెలిపారు. మైనారిటీలు కూడా భాజపాకు ఓటు వేస్తామని చెబుతున్నారన్నారు. తన ఇరవై ఏళ్ల రాజకీయ జీవితంలో ఇప్పుడున్న కలుషిత రాజకీయాలను చూడలేదని వ్యాఖ్యానించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్పితే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదు. కాళేశ్వరం అవినీతిపరులపై చర్యలు తీసుకోకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తోంది. ఈ ప్రభుత్వంలోనూ ఫోన్ ట్యాపింగ్ జరుగుతోంది. ఎన్నికల్లో ఓట్లు పడవని తెలిసి ఇప్పుడు రైతు భరోసా నిధులు విడుదల చేశారు. రాష్ట్రంలో కరెంట్ కోతలు ప్రారంభమయ్యాయి. హస్తం పార్టీకి ఓటు వేస్తే కేంద్రంలో ఒరిగేది ఏమీ లేదు. రేవంత్ రెడ్డి వీడియో, ఆడియోలు మిగతా 12లో..

## పట్టభద్ర ఎమ్మెల్సీగా రాకేశ్‌రెడ్డి నామినేషన్

**మంత్రి జగదీశ్‌రెడ్డి తదితరుల హాజరు**

నల్లగొండ,మే7: నల్లగొండ,ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు బీఆర్ఎస్ పార్టీ తరఫున ఏనుగుల రాకేశ్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. నల్లగొండ జిల్లా కలెక్టరేట్‌లో రిటర్నింగ్ ఆఫీసర్‌కు రాకేశ్ రెడ్డి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట, జనగామ ఎమ్మెల్యేలు జగదీశ్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మిగతా 2లో..



## కాంగ్రెస్ సర్కార్ కూలడం ఖాయం

**ఎంపి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు**

నిజామాబాద్,మే7: త్వరలోనే కాంగ్రెస్ సర్కార్ కూలిపోవడం ఖాయమని నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. జూన్ 4వ తేదీ మిగతా 2లో..



## ప్రమాదంలో పడ్డ ప్రజాస్వామ్యం

### కాంగ్రెస్‌కు ఓటేస్తేనే ప్రజలకు రక్షణ

రిజర్వేషన్ల రద్దు కుట్రను ఎస్సీ,ఎస్టీలు అడ్డుకోవాలి

కాంగ్రెస్‌కు ఓటేసి బిజెపి కుట్రలకు అడ్డుకట్ట వేయాలి

బిజెపి ముసుగేసుకున్న కేసీఆర్‌తో లాభంలేదు

మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క హెచ్చరిక



హైదరాబాద్,మే7: రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను తొలగించేందుకు భాజపా యత్నిస్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. రిజర్వేషన్లను తొలగించేందుకే 400 సీట్లు కోరుతున్నారన్నారు. రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పెద్దలు అమలు చేసుకుంటూ వచ్చారని వివరించారు. దాని ద్వారానే దళితులు, గిరిజనులకు అవకాశాలు వచ్చాయని తెలిపారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మిగతా 2లో..

## విజన్ ఉంటే చెప్పండి.. డివిజన్ తేకండి

ట్విట్టర్ వేదికగా ప్రధాని మోడీకి కేటీఆర్ చురకలు

హైదరాబాద్,మే7: ఈ దేశం కోసం ఏదైనా విజన్ ఉంటే చెప్పండి.. కానీ దయచేసి సమాజంలో డివిజన్ మాత్రం సృష్టించకండి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో యావత్ తెలంగాణ మిగతా 12లో..



# పార్లమెంట్ ఎన్నికల విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదు : జిల్లా ఎన్నికల అధికారి బి యం సంతోష్

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మే 07 : మంగళవారం స్థానిక ఎం ఏ ఎల్ డి కళాశాలలో పి.ఓ,ఏ.పి. ఓ,ఓ.పి.ఓ ల శిక్షణ తరగతులకు ఆయన హాజరై మాట్లాడుతూ,పోలింగ్ కేంద్రలలో ఎలాంటి పొరపాట్లు తావు లేకుండా సమర్థవంతంగా ఎన్నికల నిర్వహణ చేపట్టాలన్నారు. పోలింగ్ జరిగే ముందురోజు ఎన్నికల సామాగ్రిని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి సకాలంలో సేకరించుకొని పోలింగ్ సామగ్రిని తీసుకుని వెళ్లాలన్నారు.శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోని,పోలింగ్ రోజు ఉదయం 5:30 కు అన్ని రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ ప్రారంభించాలన్నారు. ఉదయం 7 :00 గం.లకు పోలింగ్ ప్రారంభించలన్నారు. సమయపాలనతో అన్ని పనులను సకాలంలో పూర్తి చేసుకుంటూ,ప్రతి రెండు గంటలకు అందజేయవలసిన నివేదికల వివరాలను అందజేయాలని తెలిపారు. ఈవీఎంల పనితీరులో ఏవైనా సమస్యలు తలెత్తినట్టయితే సెక్టోరియాల్ అధికారులను సంప్రదించి పరిష్కరించుకోవాలన్నారు. పోలింగ్ రోజు సాయత్రం 6:00 గంటల వరకు పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ప్రతి ఓటరుకు టోకెన్లు అందజేసి గేట్ మూసివేయాలన్నారు. టోకెన్లు జారీ చేసిన వారందరికీ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా చూడాలన్నారు.మాస్టర్ ట్రేనర్లు ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించి ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయినా తరువాత ఎన్నికల సమగ్రిని నాగర్ కర్నూల్ తరలించి భద్రపరచలన్నారు.ఎన్నికల విధులలో ఏలాంటి పొరపాట్లకు అస్కారం లేకుండా పనులను పూర్తి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ మాట్లాడుతూ పి.ఓ,ఏ.పి. ఓ , ఓ.పి.ఓ లు ఈ.వి.యం లపై,



ఎన్నికలకు సంబంధించిన 17 సి ఫారం,పి ఓ డైరీ,తదితర అంశాలపై క్షుణంగా అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నర్సింగ్ రావు,పి.ఓలు,ఏ.పి.ఓ లు,ఓ.పి.ఓ లు,ఎన్నికల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటును వినియోగించుకోవాలి : జిల్లా అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మే 07 : పార్లమెంట్ ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటును వినియోగించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం అలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి



సంబంధించి పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకునేందుకు వీలుగా జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ రిజిస్ట్రేషన్,ఓటర్ల రిజిస్ట్రేషన్ రిజిస్టర్లను తనిఖీ చేశారు.ఓటింగ్ సరళి వివరాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను పరిశీలించారు.ప్రతీ అంశాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తూ ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఓటరు హెల్ప్‌లైన్ కౌంటర్ వద్దనే ఓటరు జాబితాలోని క్రమసంఖ్య,పార్ట్ నంబర్‌ను చెక్‌చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉ ద్యోగులు ఇట్టి అవకాశాన్ని బుధవారం సద్వినియోగం చేసుకొని పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి,ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖాజీపూర్ గ్రామంలో బిఆర్ఎస్ నాయకుల ఇంటింట ప్రచారం

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే07: నారాయణపేట జిల్లా మద్దూర్ మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామంలో బి.ఆర్.యస్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బి ఆర్ యస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అబద్ధపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు,కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను



మోసం చేసిందన్నారు,మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఖాజీపూర్ లో బి ఆర్ యస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమములో కోస్గి మాజి మార్కెట్ కమిటీ చెర్మాన్ వీరారెడ్డి,ఖాజీపూర్ గ్రామ బి ఆర్ యస్ నాయకులు బి బాలు, ఉప సర్పంచ్ మమత సాయప్ప,క్రిష్ణ,భీమ్ రాజ్, సి.నర్సిములు,వెంకటయ్య, పి. కృష్ణయ్య,జె.వెంకటప్ప,మల్లప్ప,బి. ఆర్.యస్ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చొరవతో తడిసిన ధాన్యం కొనుగోలుకు అంగీకారం

మహబూబ్ నగర్ మే 7 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో సోమవారం అర్ధరాత్రి కురిసిన వర్షానికి వ్యవసాయ మార్కెట్ కి రైతులు తీసుకువచ్చిన ధాన్యం తడిసింది. దీంతో అధికారులు కొనుగోలుకు ముందుకు రావడం లేదని తెలిసిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ ను సందర్శించి రైతులతో మాట్లాడారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేయడం లేదని రైతులు వారికీ తెలిపారు. మాజీ మంత్రి అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చొరవ తీసుకున్నారు. తడిసిన ధాన్యం ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనుగోలు చేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో రైతులు ఆనందం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ మేము అధికారంలో ఉన్నప్పుడు కరెంటు ఇచ్చాం నకిలీ విత్తనాలు లేకుండా చేసాము పిండి సంచులు సకాలంలో అందించాం పండిన పంటకు గిట్టు బాటు ధర ఇచ్చి పంట పొలాల వద్ద వరి కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసామన్నారు.

కరెంటు కోతలు నీటి కొరతతో పంటలు ఎండిపోయి చేతికి వచ్చిన కొంచెం పంట ఐన అమ్ముకుందామని మార్కెట్ తీసుకువస్తే కొనుగోలు చేసే పరిస్థితి లేదన్నారు.

మార్కెట్ కి తీసుకు వచ్చిన వడ్లు తొమ్మిది రోజులైనా కొనుగోలు చేయడం లేదని వర్షానికి ధాన్యం తడిసిపోయి రైతుల బాధలు గుర్తించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వెంటనే వడ్లు కొనుగోలు చేయాలన్నారు. ఆరు గాలం చెమట, రక్తం చిందించి రైతులు పంట పండిస్తే కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ప్రభుత్వం ముందుకు వచ్చి రైతుల పంట కొనడంతో పాటు అదనంగా బోనస్ ఇవ్వాలన్నారు. రైతుల పంట కొనుగోలు చేసే వరకు రైతుల పక్షన మేము ఉంటామని హామీ ఇచ్చారు.

ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులని పట్టించుకోవడం లేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. రైతులకి కరెంటు సాగునీరు, గిట్టుబాటు ధర ఇచ్చామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.



# వైన్ షాప్ ల నుండి అక్రమంగా మద్యం తరలింపు

### ఆటోలు, జీవులలో, బెల్టు షాపులకు మద్యం సరఫరా...

### కనిపించని ఎన్నికల కోడ్ పట్టించుకోని ఎక్సైజ్, సివిల్ పోలీసులు...




దేవరకద్ర, మే 7 (ప్రజా జ్యోతి) అడ్డాకుల మండల కేంద్రంలోని వైన్ షాపుల నుండి బెల్టు షాపులకు మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా అక్రమ మద్యాన్ని అరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖ పోలీసులు ఎక్కడ కనిపించడం లేదు. ఎన్నికలు అయిపోయెంత వరకు గ్రామాలలో బెల్టు షాపులు నిర్వహించవద్దని అడ్డాకుల సివిల్ ఎస్సై శ్రీనివాస్ బెల్టు షాపుల యజమానులను హెచ్చరించినా ఫలితం కనిపించడం లేదు. అడ్డాకులలోని రెండు వైన్స్ ల నుండి ప్రతిరోజు బీరు, క్వార్టర్ల కాటన్ లను ఆటోలు, కార్లలో తరలిస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. వైన్ షాపులలో మేజర్లకు మద్యం అమ్మకూడదనే నిబంధనలు ఉన్నా షాపుల యజమానులు వాటిని తుంగలో తొక్కారు. ప్రతి వైన్ షాప్ ముందు ఎం.ఆర్. పి (ధరల పట్టిక) కచ్చితంగా ఉండాలి. రాత్రి 10 గంటల వరకు మద్యం దుకాణాలు తెరిచే ఉంచాలి. ఎలక్షన్ కోడ్ ముగిసే వరకు బెల్టు షాపులకు మద్యం సరఫరా చేయకూడదనే నిబంధనలు అమలు చేయడం లేదు. ప్రతిరోజు గ్రామాలలో బెల్టు షాపుల నిర్వహణపై తనిఖీ చేయాల్సిన ఎక్సైజ్ అధికారులు ఎక్కడ కూడా కనిపించడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. అడ్డాకుల మండలంలో అసలు ఎక్సైజ్ అధికారులు ఉన్నారో, లేరో, తెలియని పరిస్థితి నెలకొంది. అడ్డాకుల మండలంలోని ఒక్కొక్క గ్రామంలో 5 నుండి 6 వరకు బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు. రాత్రి సమయంలో బెల్టు షాపులలో రాత్రి 11 గంటల వరకు విచ్చలవిడిగా మద్యాన్ని అమ్ముతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు వైన్స్ షాపుల నుండి మద్యాన్ని పెద్ద మొత్తములో తరలించి వివిధ గ్రామాలలో నిల్వ చేస్తున్నారు. అక్రమ మద్యాన్ని అరికట్టడంలో ప్రతిక్షణం ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ ఉండాలని, నిబంధనలు అతిక్రమించిన వైన్ షాపులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

దేవరకద్ర, మే 7 (ప్రజా జ్యోతి) కాంగ్రెస్ పార్టీ మహబూబ్ నగర్ పార్లమెంటు అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ



నాయకులు కోరారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వర్నే గ్రామంలో ఎండలో పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు కాంగ్రెస్ నాయకులు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి ఒక్కరు చేతి గుర్తుకు ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే07: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి తాలూక యాదవ సంఘం నాయకుడు దిడ్డి వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో నందిపాడు గ్రామానికి చెందిన వందమంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే లోకసభ ఎన్నికలలో ఎన్నికలలో మహబూబ్నగర్ లోకసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన వంశీచందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు కొడంగల్ నియోజకవర్గం 5000 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశానని ఇంకా అభివృద్ధికి ఎన్ని నిధులైన కేటాయిస్తానని రాబోయే వంద సంవత్సరాలలో అవసరమయ్యే కార్యక్రమాలన్నీ ఈ ఐదు సంవత్సరాల్లో పూర్తి చేసుకుందామని అన్నారు.కార్యకర్తలు అందరూ గ్రామ గ్రామాన ప్రతి ఓటర్కు కలిసి నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం, మెడికల్ కాలేజ్, జూనియర్ కాలేజీలు, నర్సింగ్ కాలేజ్, వెటర్నరీ కాలేజ్,ఇంజనీరింగ్ కాలేజ్, ఇటీవల ప్రతి గ్రామానికి లక్షలాది రూపాయలతో రోడ్లను నిర్మించుకున్న విషయాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లి ప్రచారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో,కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎనుముల తిరుపతి రెడ్డి, మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు యాదగిరి పటేల్,బాలయ్య,భాస్కర్ జావీద్, కనకప్ప వెంకటయ్య హనుమంతు,తలారి అంజిలప్ప, రియల్ ఎస్టేట్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు



## కొత్తపల్లి మండలంలో బోనులో చిక్కిన చిరుత

### ఎరగా ఉంచిన మేకను తినడానికి వచ్చి బోనులో పడ్డ పులి

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే07: నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలంలో గత కొన్ని రోజులుగా దూడలను చంపుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న చిరుత పులి ఎట్టకేలకు అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేసిన బోనులో చిక్కుకుంది.కొత్తపల్లి మండలంలోని నందిగామ,దుప్పట్టిగట్టు,గోకుల్ నగర్,గొర్లో బావి పరిసర ప్రాంతాల్లో గత కొన్ని వారాలుగా సంచరిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోంది. దీంతో స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. దూడల జాడలు,పాదముద్రలను సేకరించిన అధికారులు చిరుతపులిగా గుర్తించారు. సోమవారం రాత్రి నందిగామ పరిసర ప్రాంతాల్లో చిరుతపులి కనిపించడంతో అటవీశాఖ అధికారి లక్ష్మణ్



ఆధ్వర్యంలో బోనును ఏర్పాటు చేశారు.చిరుత సంచరిస్తున్న ప్రదేశంలో చిరుతని బంధించుటకు బోను ఏర్పాటు చేయడం జరిగింది, దాని ఫలితంగా మంగళవారం రోజు చిరుతపులి బోనులో ఎరగా ఉంచిన మేకను తినడానికి వచ్చి బోనులో చిక్కడం జరిగినది.చిరుత పంజరంలో ఉన్న ప్రజలు ఎట్టకేలకు ఊపిరి పీల్చుకున్నారు. కాగా,బోనులో చిక్కుకున్న చిరుతను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తామని అటవీశాఖ అధికారులు తెలిపారు.ఇట్టి ఆపరేషన్ లో జిల్లా అటవీశాకాధికారి శ్రీ.వై.శ్రీనివాస్,అతవిక్షేత్రాధికారి శ్రీ.పి.వంశీ కృష్ణ గారు, సెక్షన్ అధికారి శ్రీ.లక్ష్మణ్,ఇతర అటవీ సిబ్బంది మరియు రెస్క్యూటీం పాల్గొనడం జరిగినది.

# మేము "సర్కార్ దవఖాన"కు వెళ్ళము బాబోయ్

### ప్రభుత్వ హాస్పిటల్ కు కాన్పు కోసం వస్తే కడుపు కోత

గద్వాల్( ప్రజా జ్యోతి)మే 07: జోగులాంబ గద్వాల జిల్లా మేము ప్రభుత్వ సర్కార్ దవఖానకు వెళ్లము బాబోయ్ వెళ్ళము.మమ్ములను అక్కడ చంపేస్తారు డాక్టర్లు. వివరాల్లోకి వెళ్తే జిల్లా కేంద్రంలో ప్రభుత్వాసుపత్రిలో కాన్పు కోసం వస్తే కడుపు కోత మిగిల్చారు.డాక్టర్ల నిర్లక్ష్యంతోనే తన బిడ్డ మృతిచెందాడని ఓ తండ్రి కన్నీరు మున్నీరుగా విలపించారు.సోమవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ ఘటన చోటు చేసుకుంది. బాధితుడు వీరేష్ తెలిపిన వివరాల ప్రకారం,గట్టు మండలం బోయలగూడెంకు చెందిన సుజాత కు పురిటి నొప్పులు రాగ మూడో కాన్పు కోసం గట్టు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో అడ్మిట్ చేశారు.అక్కడి వైద్యుల సూచనమేరకు గత వారంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆమెను చేర్పించారు.అక్కడున్నటువంటి వైద్యులు పరీక్షించి డెలివరీ కావడానికి ఇంకా సమయం ఉన్నది అని చెప్పడంతో అనంతరం తిరిగి గట్టు పిహెచ్ సి కి వెళ్లారు.సోమవారం సాయంత్రం పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణిని జిల్లా ఆసుపత్రిలో చేర్పించారు. డాక్టర్లు పరీక్షించి

స్కానింగ్ కోసం ఓ ప్రైవేట్ దయాగ్నోస్టిక్ సెంటర్ కి రెఫర్ చేశారు స్కానింగ్ అనంతరం కాన్పు కోసం థియేటర్ లో కి రాత్రి 8: గంటల సమయంలో తీసుకెళ్లగా కొద్ది సేపటికి బాబు మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.ఇదంతా జరగడానికి గల కారణం డాక్టర్లు యొక్క నిర్లక్ష్యం వల్లనే నా బిడ్డ మృతి చెందాడని వారి యొక్క తల్లిదండ్రులు కుటుంబీకులు ఆవేదన చెందుతూ కన్నీరు మున్నీరయ్యారు.ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని చనిపోయిన ఆ బిడ్డను చూసి అక్కడ ఉన్నటువంటి డాక్టర్లపై మండిపడ్డాడు.అంత మాత్రమే కాకుండా హాస్పిటల్ యొక్క సూపర్డెంట్ ఎక్కడ ఉన్నాడు క్షణాల్లోనే ఇక్కడికి రావాలని చెప్పేసి మాట్లాడడంతో సూపర్డెంట్ అక్కడకి చేరుకోవడం జరిగింది, ఎమ్మెల్యే మాట్లాడుతూ, సూపర్డెంట్ విషయంలో నువ్వు ఈ హాస్పిటల్ లో ఒక సూపర్డెంట్ గా ఉన్నావు.ఈ హాస్పిటల్ లో ఉ న్నటువంటి వైద్యులు ఏ విధమైనటువంటి రోగులకు వైద్యం చేస్తున్నారు. అనేది తెలుసుకోవలసినటువంటి బాధ్యత నీకు ఉంది ఇక్కడున్నటువంటి వైద్యులను పట్టించుకోకుండా మరి నీవే ఒక ప్రైవేట్ హాస్పటల్ పెట్టుకొని నువ్వు అక్కడ వైద్యం చేస్తూ ఉంటే మరి ఇక్కడ ఉ న్నటువంటి డాక్టర్లకు ఎవరు చెప్పాలి ఎవరు వైద్యం చేయాలా మీ ప్రైవేట్ హాస్పటల్లో వేలకు వేలకు పైసలు ప్రజలతో తీసుకొని వైద్యం చేస్తారు మరి ఇక్కడ జీతాలు ఇవ్వడం లేదా వేలకు వేలు జీతాలు తీసుకుంటూ రోగులకు మీరు ఎందుకు వైద్యం చేయడం లేదు మారుమూల గ్రామాల నుండి అనేకమైనటువంటి రోగులు ఈ హాస్పిటల్ కి వస్తే వారికి సరైనటువంటి వైద్యం చేయకుండగా చిన్న దానికి పెద్ద దానికి కర్నూలు కు పంపేయడం జరుగుతుంది. మరి మీరు ఎందుకు వైద్యులుగా ఉ న్నారు మీకు వైద్యం రాదా మరి వైద్యం రానప్పుడు ఎందుకు వైద్యం చేస్తున్నారు, మీ ప్రైవేట్ హాస్పటల్లో ఎందుకు మంచిగా చేస్తున్నారు ఇక్కడ ఎందుకు నిర్లక్ష్యంగా ఉంటున్నారు,అంటే ఇక్కడ ఏమి చేసినా ఎవరు పట్టించుకోరు ఎవరు చనిపోయిన మీకు సంబంధం లేదు అన్నట్టుగా మీరు ప్రవర్తిస్తున్నారు దీనంతటి గల కారణం ఎవరు మిమ్ములను ప్రశ్నించకపోవడం వల్లనే చాలామంది కూడా మీరు చేస్తున్నటువంటి నిర్లక్ష్యాన్ని బట్టి మీరు మాట్లాడుతున్న మాటలను బట్టి చాలా రోగులు మా దగ్గరకు వచ్చి చెప్పినప్పుడు అవన్నీ ఏం పట్టించుకోకుండగా ఏదో విధంగా సరిచేసి పంపించడం జరిగింది.ఇక్కడ జీతాలు ఎందుకు తీసుకుంటున్నారు వేలకు వేలు గవర్నమెంట్ జీతాలు ఇస్తున్నది రోగులకు మంచి వైద్యం చేయడానికి. గవర్నమెంట్ ఎన్నో కోట్లు పెట్టి హాస్పటల్ డెవలప్ చేస్తూ ఉంటే దాని విషయంలో మీ ఇష్టం వచ్చినట్టు వైద్యం చేస్తూ ప్రజలతో చెలగాటమాడుతున్నారు.ఒక సూపర్డెంట్ గా ఉండి నీవు ఇక్కడున్నటువంటి వైద్యులపై ఏమాత్రము చర్యలు తీసుకోవడం లేదు.ఇలా ఎంతమందిని చంపుకుంటా పోతారు ఇలా ఎంతమంది కి కడుపుకోత చేస్తారు. ఇక్కడున్నటువంటి నర్సులు గాని డాక్టర్లు గాని అసలు రోగుల విషయంలో ఏం మాత్రం శ్రద్ధ తీసుకోకుండా మిరు ఇష్టం వచ్చినట్టుగా రోగుల మీద ప్రవర్తిస్తున్నారు అవసరమైతే రోగుల మీద దాడి చేసినటువంటి దినాలు ఉన్నాయి,ఇటి విషయాలు తెలిసినప్పటికీ కూడా మేము చూసి చూడనట్టుగా వదిలేశాం,కానీ అలా వదిలేయడంతో మీరు చాలా రెచ్చిపోతున్నారు రోగులను కూడా చంపుకుంటూ పోతున్నారు ఇలాంటివి జరగడానికి గల కారణం నిర్లక్ష్యంతో వైద్యం చేసినప్పుడు ఈ విధంగా జరుగుతుంది.గవర్నమెంట్ హాస్పిటల్ లో రోగుల విషయంలో ఎందుకు శ్రద్ధగా వైద్యం చేయడం లేదు,అంటే ఇక్కడ జీతాలు ఇవ్వడం లేదా ఊరికనే




చేస్తున్నారా అని డాక్టర్లపై సూపర్డెంట్ పై మండి పడడం జరిగింది సక్రమంగా సమయానికి వచ్చి రోగులకు వైద్యం చేస్తే బాగుంటది లేదంటే రిజైన్ చేసి వెళ్ళండి.మిమ్ములను ఇదేవిధంగా వదిలేస్తే ఇంకా ఎంతమంది ప్రాణాలతో చెలగాటమాడుతారో అర్థమైంది ఇంకా మిమ్మల్ని వదిలే ప్రసక్తే లేదు అని చెప్పేసి మాట్లాడడం జరిగింది.దీని విషయంలో సూపర్డెంట్ పై డాక్టర్లపై మరి పై అధికారులు చర్యలు తీసుకుంటారా లేదా అనేది వేచి చూడవలసింది.

## నరేంద్ర మోడీ తోనే దేశ అభివృద్ధి

మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్ట్ మే 07(ప్రజాజ్యోతి ):
మహబూబాబాద్ భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది ఈ సమావేశం లో జిల్లా అధికార ప్రతినిధి దార ఇందు భారతి మాట్లాడుతూ దేశం సుభిక్షంగా ఉండాలంటే నరేంద్ర మోడీ పాలనతోనే సాధ్యమవుతుంది, పేద ప్రజల అభ్యున్నతి కొరకు యువత ఆశయ సాధన కొరకు మహిళా సాధికారతకు కృషి చేస్తున్నటువంటి నరేంద్ర మోడీ ని



మూడోసారి ప్రధానిగా గెలిపించుకోవాలని తెలంగాణ రాష్ట్రంలో మాయమాటలు చెప్పి అబద్ధపు హామీలతో అధికారం దక్కించుకున్నటువంటి కాంగ్రెస్ కి బుద్ధి చెప్పాలి. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు మంత్రివర్గంలో ఉండి మానుకోటకు ఎటువంటి అభివృద్ధి చేయని వ్యక్తి బలరాం నాయక్ , ప్రస్తుత బిఆర్ఎస్ ఎంపీ ఈ ఐదు సంవత్సరాలలో మానుకోటకు చేసిందేమీ లేదు అందుకే చదువుకున్న విద్యావంతుడు ప్రొఫెసర్ సీతారాం నాయక్ని మానుకోట నుండి గెలిపించుకొని గిరిజన ప్రాంతమైన మానుకోట అభివృద్ధికి కృషి చేయాల్సింది గా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మోసంగి మురళి యువమోర్చా పార్లమెంట్ కన్వీనర్ రాగుల రాజేష్ ఇనుగుర్తి మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి బీజేవైఎం యువ నాయకులు సురేష్ గూడూరు మండలాధ్యక్షులు మల్లేష్ సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు !

## జనగామ 28 వార్డులో ట్రాఫిక్ సమస్యలు

జనగామ మే07(ప్రజాజ్యోతి ):-
జనగామ జిల్లా కేంద్రంలో రోజు రోజుకు ట్రాఫిక్ ఇబ్బందు లు ఎదుర్కొంటున్నా ప్రజలు... జనగామ కి చుట్టూ పక్కన గ్రామలలో నుండి ప్రజలు వర్తకం మరియు ఇతరత్రా కారణంగా వస్తూపోతూ ఉంటారు... ఈ తరుణంలో 28వ



వార్డులో ఉప్పలమ్మ టెంపుల్ దాటాక పాదరక్షక వారితో పాటు వాహనా దారులకు ఇబ్బందులు గురిఅవుతున్నారు.. ఇక్కడ కాల్వ దగ్గరలో రైల్వే కాంపౌండ్ వాల్ గత సంవత్సరంలో కూలిన సంఘటన చోటుచేసుకున్నావిషయం మనకు తెలిసిందే... మెయిన్ రోడ్డు మీద కూలిపోయి రాకపోకలకు అంతరాయం కలుగుతున్న పట్టించుకున్న నాదుడే లేకుండా పోయింది... మున్సిపల్ సిబ్బంది చొరవ తీసుకొని వెంటనే సరిచేసి ఇబ్బందులు లేకుండ చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## తెలంగాణ రాష్ట్ర స్థాయి బీసీ సదస్సు

జనగామ మే 07 (ప్రజాజ్యోతి):-
,జనగామ : జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి సదస్సు హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన్ కేంద్రంలో జాతీయ బీసీ



సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశం కి జనగామ జిల్లా బీసీ యువజన సంఘం అధ్యక్షులు పండుగ హరీష్ ముదిరాజ్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని అలాగే బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి అందుకు రాజ్యాంగ సవరణ చేయాలి అని అన్నారు. త్వరలో జరిగే జనగణలో కుల గణన చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం .కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి బీసీల అభివృద్ధికి ప్రత్యేక స్కీమ్లను రూపొందించాలి బీసీల వాటాదనం బీసీలకు అందజేయాలి మేమెంతో మాకంత అనే నినాదం బీసీలు కొద్ది సంవత్సరాలుగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు మా డిమాండ్లను తెలిపాము.. ఈసారి మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించలేకపోతే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా బీసీ మండల్ నాయకులు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## కాబోయే ప్రధానమంత్రి నరేంద్ర మోదీనే

కేసముద్రం, మే 07(ప్రజా జ్యోతి):
కాబోయే ప్రధానమంత్రి నరేంద్ర మోదీనే నని మహబూబాబాద్ జిల్లా బిజెపి పార్టీ కోశాధికారి ఓలం శ్రీనివాస్ అన్నారు .మంగళవారం కేసముద్రం పట్టణంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఇంటింటి ప్రచారంలో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ చేపట్టిన అనేక ప్రజా సంక్షేమ పథకాలను వివరిస్తూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అయితేనే మన జీవితాలు మన దేశం బాగుపడుతాయని ,మన రాష్ట్రం బాగుపడుతుందని తద్వారా అద్భుతమైన ప్రణాళికతో మోదీ ప్రభుత్వం దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా తీర్చిదిద్దే విధంగా నిర్ణయాలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కోశాధికారి లెంకలపల్లి శ్రీనివాస్ ,బచ్చు లక్ష్మీనారాయణ ,సంతోష్ చంద్రకళ వెంకన్న సురేందర్, సతీష్,నవనీత్ ,అనిల్ ,సునీల్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులు తెచ్చిన వడ్లను వెంటనే కొనుగోలు చేయాలి

### కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి

సంగెం మే 7,(ప్రజాజ్యోతి)
వడ్ల కొనుగోలు కేంద్రలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. మండలంలోని గవిచర్ల, చింతలపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలలో మంగళవారం అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు పుస్తకాలు, రైతుల వారీగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడారు. రైతులు ఇండియన్ ధాన్యాన్ని తెచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ధాన్యాన్ని దళారులకు అమ్మవద్దని, రైతులు తెచ్చిన ప్రతి ధాన్యం గింజతో సహా కొంటామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేసి, రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులను ఆదేశించారు. మాలీలను, ప్రాంతాలను పెంచుకొని టార్పాలిన్లు, గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ధాన్యం తేమ 17 శాతం ఉండేలా చూడాలన్నారు. కాంటాలు అయిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని కోరారు. మిల్లర్ల నుండి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. వర్షం వచ్చే పరిస్థితులు ఉన్నందున అలర్టుగా ఉండాలని ఓపిఎమ్మెస్ ఎంట్రీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎం



సివిల్ సప్లై సంధ్యారాణి, ఏపియం కిషన్, సీసీలు రాజయ్య, ఏలియా కమిటీ సభ్యులు గవిచర్లలో రావుల అంబిక, ఎండి, రజియా,శారద, చింతలపల్లిలో మంజుల, లక్ష్మీ, కవిత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపు ఖాయంలి

### డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

జనగామ మే 07(ప్రజా జ్యోతి)
జనగామ రాష్ట్రంలో,కేంద్రంలో పది ఏళ్ల అధికారంలో వున్న బి ఆర్ ఎస్, బి జె పి పార్టీలు ప్రజావ్యతరేక విధానాలు అమలు చేస్తూ పెద్ద ఎత్తున ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని,గత డిసెంబర్ లో రాష్ట్రంలో బి ఆర్ ఎస్ అధికారం కోల్పోయిందని,ఈ




పార్లమెంట్ ఎన్నికల్లో బి జే పీ కి కూడా అదే గతి పడుతుందని డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో రోజు రోజుకి ఆదరణ పెరుగతోంది అని, రాష్ట్ర వ్యాప్తంగా బి ఆర్ ఎస్,బిజెపి చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెసులో చేరుతున్నారు అని, జనగామ జిల్లాలో ప్రతి రోజు వేలమంది చేరుతున్నారని,ఈ పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలోని 16 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో వున్న బిఆర్ఎస్ పార్టీ ఈ 10 ఏండ్ల పాలనలో రాష్ట్రాని దోచుకొని ,రాష్ట్రాన్ని అప్పుల హుబీలోకి నెట్టారని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో నీళ్లు అని ప్రాజెక్టులు, నిధులు అని పథకాలు, నియామకాలు అని పేపర్ లీకేజీలు, ఇల అన్నింటిలో అవినీతి చేశారు అని అన్నారు.
ఒక మాజీ సిఎం కేసీఆర్ బిడ్డ కవిత లిక్కర్ స్కామ్ చేసి తీహార్ జైల్లో వుంటే సిగ్గు, శరం లేక బస్ యాత్ర చేపట్టి రాష్ట్రములో ఎన్నికల ప్రచారం చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్ , హరీష్ రావు ఇద్దరు తోడు దొంగలు అని, చేసిన తప్పులు, స్కాంలు చాలవు అని ఇంకా అధికారం కోసం బోగస్ ప్రచారాలు చేస్తున్నారు అని అన్నారు. కేసీఆర్ కుటుంబ పాలన, కుటుంబ ప్రగతి కొరకు మాత్రమే పనిచేశాడు అని,ఇప్పటికే కవిత జైల్ కు పోతే వివిధ అవినీతి కేసుల్లో కేసీఆర్, కేటీఆర్ హరీష్ రావు , సంతోష్ రావు తదితరులు కూడా జైల్ కు వెళతారని అన్నారు.ఇక బీజేపీ పార్టీ వల్ల రాష్ట్రానికి నష్టం తప్ప ఎలాంటి ప్రయోజనం లేదు, అంబానీ ఆదానీ కి న్యాయం చేయడానికి మోడీ పని చేస్తున్నాడు అని విభజన చట్టం లోనీ ఏ ఒక్క హామీ కూడా ఇప్పటి వరకు నెరవేర్చలేదు అని అన్నారు. 2014 నుండి కేంద్రం లో బీజేపీ అధికారం లో ఉంది, వారు చేసిన పనులు నిత్యావసర వస్తువుల ధరలు 3 రేట్లు పెరిగాయి, గ్యాస్ ధర 400 నుండి 1200 చేశారు, పెట్రోల్ డిజిల్ ధరలు పెంచారు, ఏడాదికి 2లక్షల ఉద్యోగాలు అన్నాడు కానీ ఇవ్వలేదు, బడ్జెట్లో ఉత్తరాది రాష్ట్రాలతో సమాన వాటా ఇవ్వలేదు అని ఆరోపించారు. బీజేపీ మత విద్వేశాలను రెచ్చగొడుతున్న పార్టీ అని, బీజేపీ ఈ 10 ఏండ్లలో తెలంగాణ రాష్ట్రానికి ద్రోహం చేసింది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల పార్టీ అని , వారి అభివృద్ధి కి పాటు పడే పార్టీ అని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం లోకి రాగానే చెప్పిన 6 గ్యారంటీలలో మహిళలకు ఫ్రీ బస్, 200 యూనిట్ల వరకు విద్యుత్ ఫ్రీ, 500 రూపాలకే వంట గ్యాస్, ఆరోగ్య శ్రీ 5 లక్షల పరిమితిని 10 లక్షలకు పెంచారు.గృహ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.రైతు బంధు నిధులు విడుదల చేశారని, అలాగే ఆగస్ట్ 15 లోపు 2లక్షల రుణ మాఫీ కూడా చేస్తున్నాము అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని ,ఇక హరీష్ రావు రాజీనామా కు సిద్దంగా ఉండాలని కోరారు.జాతీయ కాంగ్రెస్ పార్టీ 5 న్యాయాలతో ప్రజల ముందుకు వస్తుంది అని, 13న జరిగే ఎంపీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు .ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కునీ తప్పనిసరిగా వినియోగించుకోవాలి అని జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కోరారు. ఈ సమావేశంలో టీపీసీసీ కార్యదర్శి జయప్రకాష్, టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ దేవయ్య గౌడ్, పీసీసీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు బడికే ఇందిరా కృష్ణ స్వామి, జిల్లా, మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## మేడిగడ్డ ప్రాజెక్టుపై విచారణ షురూ

### బ్యారేజ్ దెబ్బతిన్న పరిస్థితుల వివరాల సేకరణ

### రిటైర్డ్ జస్టిస్ పినాకి చంద్ర గోష్

భూపాలపల్లి బ్యూరో మే 7 (ప్రజా జ్యోతి)
మేడిగడ్డ ప్రాజెక్టుపై చేపట్టిన న్యాయ విచారణలో భాగంగా



జ్యుడిషియల్ కమిషన్ ఛైర్మన్ రిటైర్డ్ జస్టిస్ పినాకి చంద్ర గోష్, ఇరిగేషన్ కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్ తో కలిసి మంగళవారం మేడిగడ్డ బ్యారేజీని సందర్శించారు.

ఈ సందర్భంగా రిటైర్డ్ జస్టిస్ పినాకి చంద్ర గోష్ కి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా,జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. 20 నంబర్ పిల్లర్ మేజర్ గాను, 19, 21 పిల్లర్లు పాక్షికంగా కుంగిన పిల్లర్లును కమిషన్ కు సంబంధించిన అధికారులు, నిపుణుల బృందం మేడిగడ్డ బ్యారేజీ పరిశీలించారు. ఏడవ బ్లాక్ లో 20 పిల్లర్ దెబ్బతిన్న ప్రాంతాన్ని చూసి అధికారుల నుంచి వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా జ్యుడిషియల్ కమిషన్ ఛైర్మన్ రిటైర్డ్ జస్టిస్ పినాకి చంద్ర గోష్ మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజీ కుంగిన విషయం పై ప్రభుత్వం విచారణకు ఆదేశించిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో కమిషన్ పర్యటన చేయడం జరుగుతుందని, ఇరిగేషన్ శాఖ నిపుణులతో కలిసి మేడిగడ్డ బ్యారేజి పరిశీలించడం జరిగిందని తెలిపారు.పరిశీలనలో వెలుగులోకి వచ్చిన విషయాల పై ప్రభుత్వానికి నివేదిక అందజేయడం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఓ అండ్ ఎం జనరల్ అనిల్ కుమార్, ఓ అండ్ ఎం ఈఎన్సీ నాగేందర్ రావు, సిఈ సుధాకర్ రెడ్డి, క్వాలిటీ కంట్రోల్ సి ఈ వెంకట కృష్ణ, ఈ ఈ తిరుపతి రావు, ఎల్ అండ్ టి ప్రాజెక్టు మేనేజర్ రజనీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

### - ప్రజా పాలన అందిస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

### - ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి తుమ్మల

వాజేడు, ప్రజాజ్యోతి: మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, ప్రజా పాలన అందిస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, మీ ప్రాంత సమస్యలను పరిష్కరిస్తానని కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గెలుపు ఎలాగో కాంగ్రెస్ పార్టీదే కానీ మెజారిటీ అత్యధికంగా సాధించాలని ఆయన అన్నారు. పొదెం వీరయ్య, తెల్లం వెంకటరావు ఇద్దరు కూడా సమన్వయంతో పనిచేసి భద్రాచలం డివిజన్ లో అన్ని నియోజకవర్గాల కంటే అత్యధిక మెజారిటీ తీసుకురావాలని ఆయన కోరారు. భద్రాచలం నియోజకవర్గంలో ఉన్నటువంటి సమస్యల పరిష్కారం కోసం తమవంతు కృషి చేస్తానని, రైతుల సమస్యలను గుర్తించి అధికారులతో సమీక్షలు నిర్వహించి రైతులకు ఉపయోగపడే విధంగా చర్యలు చేపడతానని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా విద్య, వైద్య రంగాల్లో ఉన్న సమస్యలు తెలుసుకొని పరిష్కార దిశగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి ఒక్క పార్లమెంట్ సీటు కూడా రాదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మోడీ కుంట, పాలెం వాగు ప్రాజెక్టుల నిర్మాణానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించుకోవడమే కాక స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా నూటికి నూరు శాతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని తద్వారా స్థానికంగా అభివృద్ధి చేసుకోవడానికి దోహదపడుతుందని ఆయన అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ లో అత్యధిక మెజార్టీ తెచ్చే బాధ్యత మీది ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో అటవీశాఖ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య, భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, నియోజకవర్గ ఇన్చార్జి తోటకూర రవిశంకర్, నల్లపు దుర్గప్రసాద్, వెంకటాపురం జడ్పిటిసి పాయం రమణ, చర్ల జడ్పిటిసి ఇర్ప శాంత, వెంకటాపురం పిఏసిఎస్



అధ్యక్షుడు చిడెం మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ బాబు, వాజేడు సొసైటీ అధ్యక్షుడు యగ్గడి అంజయ్య, ఉపాధ్యక్షుడు వత్సవాయి జగన్నాథరాజు, వెంకటాపురం మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, వాజేడు మాజీ అధ్యక్షుడు దాట్ల సీతారామరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో వాజేడు మండలంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో వాజేడు మండలం బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి చెన్నం ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా రాంపురం గ్రామానికి చెందిన 15 మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు వారికీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ కండు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

సంగెం, మే 7,(ప్రజా జ్యోతి)
మండలంలోని వెంకటపురం గ్రామం చెందిన కొత్తకొండ బాలరాజు ఇటీవల



మృతి చెందారు. మృతి చెందిన విషయం తెలుసుకొని మండల రజక సంఘం అధ్యక్షులు బొడ్డు పెల్లి వెంకట్రాజ్యం ఆధ్వర్యంలో మంగళవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేసి ఓదార్చి ధైర్యం కల్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. పమర్శించిన వారిలో గౌరవ అధ్యక్షులు మునుకుంట్ల మోహన్, అధ్యక్షులు అలుగునూరి రమేష్, కోశాధికారి బొడ్డుపెల్లి రామన్న, గట్టికొప్పుల ఎల్లయ్య, యువరాజ్,శంకర్, రాజేంద్రప్రసాద్, అశోక్, రవి, కుమార్, పాణి, ప్రభాకర్, గ్రామ రజక సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రురాలికి ఆర్థిక సాయం

కేసముద్రం, మే07(ప్రజా జ్యోతి):
తమతో చదివిన బాల్య మిత్రురాలు కష్టాల్లో ఉందని తెలిసి అండగా నిలిచారు. పూర్వ విద్యార్థులు కేసముద్రం మండల కేంద్రంలోని జడ్పీఎస్ పాఠశాలలో 1990-91 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు తమ తోటి స్నేహితురాలికి ఆర్థిక సాయం చేశారు. తమ స్నేహితురాలు ఇప్పుడు సింగ్ జ్యోతి భర్త వెంకటేశ్వర్లు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు కొంత డబ్బు జమచేశారు. అలా పోగు చేసిన రూ.50,000 నగదును



ఖమ్మం జిల్లా కేంద్రంలోని స్నేహితురాలి ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం అందజేశారు. ఆమె భర్త వెంకటేశ్వర్లు పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాటికొండ కిషోర్, నల్ల కిరణ్ కుమార్, సంక పెల్లి శ్రీనివాస్ రెడ్డి, గంట బాలకృష్ణ రెడ్డి, మునికుంట్ల కన్నయ్య, పాసి కంటి శ్రీనివాస్, పాల్వాయి శ్రీనివాస్ రెడ్డి, కళావతి, ఉష, తులసి, జి.జ్యోతి, శోభ, ఎస్ జ్యోతి,నిహారిక తదితరులు పాల్గొన్నారు.

## స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు అవగాహన కార్యక్రమం

భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,మే 7.
మంగళవారం రోజున మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ కాలనీ రామాలయం వద్ద, మహిళా సంఘాల సభ్యులకు స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు అవగాహన




కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీ సీ.ఈ.వో విజయలక్ష్మి హాజరై ,మాట్లాడుతూ జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 100% ఓటింగ్ జరిగే విధంగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించి, ఓటరు ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ రాజేశ్వర్ , మెప్మా డి.ఎం.సి రాజేశ్వరి, సి .ఓ నిర్మల , ఆర్పిలు మరియు స్వయం సహాయక సంఘాల సభ్యులు ,కళాకారుల బృందం పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 70 లీటర్ల గ్లైసిల్ గడ్డి మందు పట్టివేత

కాళేశ్వరం మే07(ప్రజాజ్యోతి)
కాళేశ్వరం ఇంటర్ స్టేట్ చెక్ పోస్ట్ బార్డర్లో మంగళవారం రోజున ఉదయం సిఐ బి.రాజేశ్వరరావు కాళేశ్వరంఎస్సై భవానిసేన్ మరియు మహాదేవపూర్



అగ్రికల్చర్ ఆఫీసర్ అధికారుల ఆధ్వర్యంలో నమ్మదగిన సమాచారం మేరకు వెహికిల్ చెకింగ్ నిర్వహిస్తుండగా సిరంచ లోని పోచంపల్లికి చెందిన చల్ల మహేష్ అనే వ్యక్తి ఎలాంటి ప్రభుత్వం అనుమతి పత్రాలు, రసీదులు లేకుండా 70 లీటర్ల గ్లైసిల్ గడ్డి మందును కాళేశ్వరం మీదుగా మహాదేవ్ పూర్ చుట్టుపక్కల ప్రాంతాలకు తరలిస్తుండగా 70 లీటర్ల గ్లైసిల్ గడ్డి మందును స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసినట్టు సిఐ రాజేశ్వరరావు తెలిపారు.

## ప్రజలు స్వచ్ఛందంగా ఓటును వినియోగించుకోవాలి:ఎస్ఐ మహేందర్

మహాముత్తారం,మే 7. ప్రజాజ్యోతి
మండలంలోని బోర్లగూడెం గ్రామంలో మహాముత్తారం ఎస్ఐ మహేందర్ కుమార్ ఫారెస్ట్ మరియు రెవెన్యూ అధికారులతో కలిసి వన్య ప్రాణులను వేటడం నిర్మూలించడం అవగాహన సదస్సు ఉపాధి హామీ కూలీలతో నిర్వహించారు.గ్రామంలో ఎవరుకూడ విద్యుత్ తీగలు అమర్చి జంతువుల్ని వేటాడటం వంటి చట్ట వ్యతిరేక కార్యకలపాలకు పాల్పడకుడదని హెచ్చరించారు.పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్త పడాలని సూచించారు.



## చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలి: గ్రామ శాఖ అధ్యక్షులు చిలకల వెంకన్న

తుంగతుర్తి మే 7 (ప్రజా జ్యోతి)
భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని గొట్టిపర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిలకల వెంకన్న అన్నారు.మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో



స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బిజెపి దేశ రాజ్యాంగాన్ని మార్చి బలహీన వర్గాల రిజర్వేషన్లు రద్దు చేయాలని చూస్తుందని అందుకే కాంగ్రెస్ గెలిచి రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే రిజర్వేషన్లు కొనసాగుతాయని పేర్కొన్నారు.కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే దేశం అభివృద్ధి దిశలో పయనిస్తుందన్నారు. పదేళ్లలో రాష్ట్రాన్ని బిఆర్ఎస్ పార్టీ అప్పులపాలు చేయడంతో పాటు, నిరుద్యోగం పెరిగేలా చేసిందన్నారు. అందుకే ఆ పార్టీని ప్రజలు ఇంటికి పంపారని ఎద్దేవా చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, మాజీ సర్పంచులు చందా వెంకన్న, కోతి రాములు, కోతి యాకయ్య అందె పరశురాం, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

**బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య**

తుంగతుర్తి మే 7 (ప్రజా జ్యోతి)
అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు



కోరుతూ మండల పరిధిలోని బండ రామారం, సూర్య తండా, మంచతండ, దేవునిగుట్ట తండ, రామన్నగూడెం తండ గ్రామాల్లో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఉద్దెర మాటలు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు.రైతులకు బోనస్ ఇస్తానని ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మొఖం చాటేసిందన్నారు. మహిళలకు ఇస్తామన్న రూ.2500 ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్,జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్,తునికి సాయిలు, దొంగరి శ్రీనివాస్,పూర్ణ నాయక్,యాకూ నాయక్, కడారిదాసు,గోపగాని శ్రీనివాస్,గోపగాని వెంకన్న, గుడిపాటి వీరయ్య, మాల్యాల రాములు, పులుసు ఉప్పలయ్య,కొల్లూరి లింగయ్య,గడ్డం సూరయ్య,బుక్యా రవి, బిక్షం నాయక్,సోమన్న,తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామలను భారీ మెజారిటీ తో గెలిపించండి

**పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ రాష్ట్ర నాయకులు**

భువనగిరి,రూరల్ మే 7 (ప్రజాజ్యోతి)
భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి స్వగ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొని గ్రామంలోని,ఉపాధి హామీ కార్మికుల,దగ్గరకు వెళ్లి రానున్న లోక్ సభ ఎన్నికల్లో భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల,కిరణ్ కుమార్ రెడ్డి చేయి,గుర్తుకి ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్



ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ మతతత్వ పార్టీ ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీ ల రిజర్వేషన్ తొలగిస్తామని బాహటంగా చెబుతుందని, అటువంటి మత రాజకీయాలకు పాల్పడే బీజేపీ పార్టీ ని బొందపెట్టి చామలను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆదినారాయణ, మండల ఉపాధ్యక్షులు చుక్క స్వామి,మోహన్ రెడ్డి, నాయకులు సత్యనారాయణ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు కరుణాకర్,సీనియర్ నాయకులు బొక్క శ్రీనివాస్ రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వాసగోని. సాయి,గౌడ్,గ్రామ యూత్ అధ్యక్షుడు జమాల్ యూత్ కాంగ్రెస్ నాయకులు నరేష్ గౌడ్, బాలకృష్ణ యాదవ్ సురేష్ రెడ్డి,అనిల్ గౌడ్ ఉదయ్, శివమణి గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకుందాం..

- ఎమ్మెల్యే బాలు నాయక్..
- కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించండి...
- నల్గొండ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి..
- దేవరకొండ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ రోడ్ షో





దేవరకొండ మే 6( ప్రజా జ్యోతి )
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రచార హోరును జోరుగా పెంచింది దేవరకొండ పట్టణంలోనిర్వహించిన రోడ్ షో మరియు కార్నర్ మీటింగ్లో ముఖ్య అతిథులుగా బాలు నాయక్ కాంగ్రెస్ పార్టీ నల్గొండ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి పాల్గొన్నారు.. భారీగా తరలివచ్చిన కార్యకర్తలు ప్రజాప్రతినిధులతో డిండి రోడ్డు నుండి మీనాక్షి హోటల్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించరు.. అనంతరం ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ దేశాన్ని కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెట్టే బిజెపి పార్టీకి ఓటు వేస్తే మనల్ని మనం మోసం చేసినట్టే అని వారు వివరించారు.. గత పది సంవత్సరాలుగా పాలించిన బీ ఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని అవినీతిలో కురుకుపోయిన పార్టీకి ప్రజలు ఓటు వేయద్దని ప్రజలను కోరారు.. ఈసందర్భంగా ఎంపీ అభ్యర్థి రఘు వీర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్యాన్ని కూని చేసి పదేళ్ల మోడీ పాలనలో దేశాన్ని కుల మతాల మధ్య చిచ్చు పెట్టి అజ్ఞానం వైపు నడిపించిన బీజేపీ పార్టీని దేశంలో ఓడించాల్సిన అవసరం దేశ ప్రజలకు ఉందని అన్నారు. రాష్ట్రంలో నియంత పోకడ కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎలా ఓడించారో దేశంలో కార్పొరేట్ వ్యవస్థకు కొమ్ముకాస్తున్న బిజెపి పార్టీ నీ ఓడించాలని కోరారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ బిజెపికి బీ టీం గా మారిందని...బీ ఆర్ ఎస్ పార్టీకి ఓట్లు వేయడం వల్ల వృథా అయ్యే ఓటు తప్పితే ఫలితం లేదని పేద వర్గాలు అభివృద్ధిలో ముందుకు పోవాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి కాబట్టి ప్రతి ఒక్కరు నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు అలాగే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలంటే కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అందుకు ప్రతి ఒక్కరు కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో ఇచ్చిన ఆరు గ్యారంటీలో ఐదు గ్యారెంటీలు అమలు అయ్యాయని అలాగే ఇచ్చిన హామీలో రుణ మాఫీ కూడా ఆగస్టు 15 లోపల చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంది అని అందుకు ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే పేదల సంక్షేమం సాధ్యం

**ఎమ్మెల్యే మందుల సామెల్**

తుంగతుర్తి మే 7 ( ప్రజా జ్యోతి)
కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదల సంక్షేమం సాధ్యమవుతుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో ఆనాటి ఉద్యమ నాయకుడు నేటి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ వెన్నంటి ఉండి వార్డ్ మెంబర్ ఎన్నికై ఉప సర్పంచ్ గా పనిచేసిన మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన భాష బోయిన వెంకన్న తో పాటు వార్డు సభ్యులు పుల్లూరు అవిలమ్మ వీరస్వామి, తప్పట్ల మల్లమ్మ సుధాకర్, యాదవ సంఘం నాయకులు సగ్గం వెంకన్న, కటిక రెడ్డి మల్లయ్య, సగ్గం మల్లయ్య మరి కొంతమంది బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి గ్రామ శాఖ అధ్యక్షులు సగ్గం నరసయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వం లో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించారన్నారు. డబుల్‌బెడ్రూం ఇళ్లు, మూడెకరాల భూపంపిణీ, రుణమాఫీ, యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అమలు చేయకుండా తుంగలో తొక్కడంతోపాటు దళిత బంధు పేరుతో యావత్ దళిత జాతిని మోసం చేశారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తూచ తప్పకుండా అమలు చేయడం జరుగుతుందని ఆయన పే ర్కొన్నారు. రాష్ట్రంలో ఏర్పడిన కాం గ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో కేంద్రంలో ఇందిర మ్మ రాజ్యం తెస్తామని అ న్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాజకీయాలకతీతంగా



ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇళ్లు ఇస్తామని ఆగస్టు 15 తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారన్నారు.కేంద్రంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగ ఉనికికే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ప్రజలు ఆ లోచించాలని ఆయన సూచించారు. ఈ ప్రాంత వాసి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన సూచించారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించుకుంటే రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అవుతారని, తెలంగాణ ఇచ్చిన సోనియ మ్మ రుణం తీర్చుకుందామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా నాయకులు రేతినేని శ్రీనివాసరావు, గ్రామం మాజీ సర్పంచ్ అప్పగాని పద్మ సత్యనారాయణ గౌడ్, గ్రామ ఉపాధ్యక్షులు మూరగుండ్ల వీరయ్య, సింగిల్ విండో డైరెక్టర్ పులిగుజ్జ యాకయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్,దాయం సంజీవరెడ్డి, దాయం ఝూన్సీ రాజిరెడ్డి, జెట్టి సోమయ్య, కొండ వెంకన్న,మాదరబోయిన రవి, సంతోష్ , గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 27వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం.

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 07(ప్రజాజ్యోతి):
నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ 3వ రోజు వెంకటేశ్వర కాలనీ లో స్థానిక 27 వ వార్డు కౌన్సిలర్ చిరివేళ లక్ష్మి కాంతమ్మ వెంకటేశ్వర్లు



ఆధ్వర్యంలో వార్డు లో ఇంటి ఇంటి ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్స్ పార్టీ ప్రకటించిన పంచ న్యాయ పథకాలను ప్రజలకు వివరించి,తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న ఆరు గ్యారంటీ లను ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కెక్కిరేని శ్రీనివాస్ గౌడ్,షేఖ్ సైదులు,వంకాయలపాటి శంకర్,జెరిపోతుల నగేష్ గౌడ్,రహీమ్,బూర సతీష్,శబరి,నర్సింగ్ మహేష్,రాజు,సాయి,మని,విష్ణు,మల్లి,గణేష్,ఉదయ్,ఫణి,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## 182వ పోలింగ్ బూతులు కాంగ్రెస్ ప్రచారం.

**ఓటర్లను కలుసుకుంటున్న ఎంఏ ఎజాజ్.**

ఆలేరు, మే 7, (ప్రజాజ్యోతి):
భువనగిరి పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామలి కిరణ్ కుమార్ రెడ్డి గుర్తు హస్తంకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో



గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం ఏ అజాజ్ మంగళవారం పట్టణంలోని 182వ పోలింగ్ బూత్ పరిధిలోని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు ఆలేరు మండలంలో, పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకై నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు తాళ్లపల్లి మహేష్, గడ్డం విజయలక్ష్మి, కాసుల భాస్కర్, చాగంటి లావణ్య కృష్ణ, ముక్క వికాస్, చింతల చింటూ తదితరులు ఉన్నారు.

## చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

తుంగతుర్తి మే 7 (ప్రజా జ్యోతి)
త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా మండల పరిధిలోని కాశితండా గ్రామంలో మంగళవారం ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు కొండగడుపుల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలకు ఓటు వేస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తారని, 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలకు అభివృద్ధి చేసింది, ఒరిగింది ఏమిలేదని గుర్తు చేశారు. కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానిగా చేయాలని ఏకైక లక్ష్యంతో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుతోనే రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం అని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలకు పిలుపునిచ్చారు.మీ యొక్క అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.



## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల గెలుపు కై కౌన్సిలర్ ప్రచారం.

ఆలేరు, మే 7, (ప్రజాజ్యోతి):
కాంగ్రెస్ పార్టీ తరపున భువనగిరి పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ ఆలేరు మున్సిపల్ వార్డు కౌన్సిలర్ చింతలపని సునీత శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఆలేరు పట్టణంలోని ఒకటో వార్డు 190 వ బూత్ లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు వార్డులోని ఇంటింటికి ప్రచారం నిర్వహించిన సునీత శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసిందని అన్నారు. ప్రతి పేద కుటుంబానికి లబ్ధి చేకూర్చే విధంగా కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావాలంటే ఎంపీగా కిరణ్ కుమార్ రెడ్డి ని



గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం ఏ ఎజాజ్, నాయకులు ద్వారపు శంకర్, ఎండి సలీం బాబా, పూర్ణచందర్, పాషా, గొర్ల చింటూ, దోనకొండ శివ, నీల మధు తదితరులు పాల్గొన్నారు.

## 19వ వార్డులో కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం.

సూర్యాపేట ప్రతినిధి మే 07(ప్రజాజ్యోతి):
సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ స్థానిక 19 వ వార్డులో మంగళవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలుపరుస్తున్న ఆరు గ్యారంటీ లపై ప్రజలకు ఇంటింటికి ప్రచారం చేస్తూ అవగాహన కల్పించారు.పార్లమెంటు ఎన్నికలు ముగిసిన తర్వాత మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు 2500 ఇస్తామని



ఇప్పటివరకు 200 యూనిట్లకు ఉచిత కరెంటు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని,ప్రతి మహిళకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని రానున్న రోజుల్లో మరెన్నో ప్రజలకు ఉపయోగపడే విధంగా ఎన్నో పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభిస్తుందని అన్నారు.కుందూరు రఘువీర్ రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.కె గౌస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ గ్రామంలో ఉపాధి హామీ
## కూలీలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మజ్జిగ పంపిణీ



**కోటగిరి, మే 7, ప్రజా జ్యోతి.** కోటగిరి మండలంలోని రాంపూర్ గ్రామంలో చెరువులో ఉపాధి హామీ పని కూలి సిబ్బందికి గ్రామానికి చెందిన న కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడాలి సురేష్ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఉపాదా మీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు పార్లమెంటరీ ఎన్నికలలో జైరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షట్కార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు సెట్ షట్కార్ గెలవడంతో అదేవిధంగా రాబోయే రోజుల్లో సర్పంచులు ఎంపీటీసీలు జడ్పీటీసీలు మన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటే గ్రామ అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తాటికొండ సురేష్ గౌడ్, దుబాస్ కృష్ణ, గోపి సంజు, దుబాస్ కాశీరాం, కస్ప గంగారం, గ్రామంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## నిరుపేదలందరికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు అందజేస్తాం

– బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి



**రుద్రూర్, మే 7 (ప్రజా జ్యోతి):** నిరుపేదలందరికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు నిర్మించి అందజేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తప్పకుండా అమలు చేస్తామని బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి హామీ ఇచ్చారు. పార్లమెంటు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం రుద్రూర్ మండల కేంద్రంలో జహిరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షేట్కార్ కు మద్దతుగా ఆయన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రచారంలో నిర్వహించారు. గ్రామంలో గల చెరువు కట్ట వద్ద పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. మ్యానిఫెస్టోలోని అంశాలను వారికి వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. అదేవిధంగా చెరువు కట్ట వద్ద ఉపాధిహామీ పనులు నిర్వహిస్తున్న కూలీలకు త్రాగు నీరు, టెంట్లు తదితర సరైన సదుపాయాలు లేవని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. వెంటనే పీడి సాయా గౌడ్ కు చరవాణిలో మాట్లాడి ఉపాధిహామీ కూలీలకు సరైనా సదుపాయాలు కల్పించాలని ఆయన ఆదేశించారు. ఈ ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షేట్కార్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం ఉపాధిహామీ కూలీలకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇందూరి చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, కూనీపూర్ రాజా రెడ్డి, నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెక్రెటరీ పట్ల సురేష్, కుర్మాజీ సాయిలు, అడప సాయిలు, కర్కే అశోక్, తీగుళ్ల రాజా వరప్రసాద్, మాశెట్టి శ్రీనివాస్, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు కాంగ్రెస్ పార్టీ జోరుగా ప్రచారం



**రుద్రూర్, మే 7 (ప్రజా జ్యోతి) :** పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షేట్కార్ కు మద్దతుగా మంగళవారం రుద్రూర్ మండలంలోని అక్బర్ నగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి గడప గడపకు జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చేతి గుర్తుకే ఓటు వేసి మా పార్టీ అభ్యర్థిని గెలిపించాలని అభ్యర్థించారు. అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వానికి బలపర్చాలని, అందుకుగాను ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారం కార్యక్రమంలో మాజీ సర్పంచ్ టి.గంగామణి రాజ వర ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఎన్. నగేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంబాబు, ఉపాధ్యక్షులు కంచపల్లి సాయిలు, కాంతారావు, కార్తీక్, సూరి గోపీ, బురిగేడీ బుజ్జీ, పి.రాజు , మహేష్, టీవీ లక్ష్మణ్, మైనారిటీ సోదరులు, పార్టీ కార్యకర్తలు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే ఓటు హక్కును
## 18 ఏళ్ల నిండిన ప్రతి పౌరుడు వినియోగించుకోవాలి

– జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 7** దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే ఓటు హక్కును 18 ఏళ్ల నిండిన ప్రతి పౌరుడు వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద స్వీప్ ఆధ్వర్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేయడానికి 5-కె పరుగును ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి 5 కె రన్ కొత్త బస్టాండ్ మీదుగా ఇందిరాగాంధీ స్టేడియం వరకు కొనసాగింది. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు వజ్రాయుధం వంటిదని తప్పనిసరిగా ఓటు హక్కు కలిగిన ప్రతి వ్యక్తి ఓటు వేయాలని తెలిపారు. నేను ఖచ్చితంగా ఓటు వేస్తానని సంకల్పంతో ప్రతి పౌరుడు పోలింగ్ కేంద్రానికి వెళ్లి తన ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈనెల 13న పార్లమెంట్ ఎన్నికలు ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతాయని చెప్పారు. ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు వేయడానికి ఎన్నికల సంఘం పోలింగ్ కేంద్రంలో మౌలిక సదుపాయాలు కల్పించిందని వెల్లడించారు. జాతి, కులం, మతాలకతీతంగా పౌరుడు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కును వినియోగించుకొని ప్రతి పౌరుడు కీలక పాత్ర పోషించాలని సూచించారు. పోలింగ్ రోజున వృద్ధులు, దివ్యాంగులను ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి తీసుకొచ్చి, తిరిగి పంపించేందుకు రవాణా సదుపాయం కల్పిస్తున్నామని వెల్లడించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ 5 కె పరుగులో స్వీప్ నోడల్ అధికారి వెంకటేశం, జిల్లా అధికారులు నాగరాజు, వెంకట్ రెడ్డి, సాయిలు, ఆర్కే విద్యా సంస్థల సీఈవో జైపాల్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు రాజేందర్ రావు, శ్రీకాంత్, ఏన్ సి సి వాలంటీర్లు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి సురేష్
## శెట్కర్ విజయాన్ని ఏ శక్తి ఆపలేదు



**ఎల్లారెడ్డి మే 7 (ప్రజా జ్యోతి)** జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ శెట్కర్ విజయాన్ని ఏ శక్తి ఆపలేరని ఎన్ఎస్ యు ఐ మండల అధ్యక్షులు నాగం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు పోసానిపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షట్కర్ గెలుపు కోసం ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో అబద్దాలతో మోసపూరిత మాటలతో మోసం చేసిన బిజెపి టిఆర్ఎస్ పార్టీలను పార్లమెంట్ ఎన్నికల్లో తగ్గిన బుద్ధి చెప్పడానికి ప్రజల సిద్ధమవుతున్నారని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారెంటీలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేసి చూపించాడని రైతులకు, మహిళలకు, యువకులకు, శ్రామికులకు సమగ్ర న్యాయం జరుగుతుందని దేశ ప్రధానిగా రాహుల్ గాంధీ ప్రజలు దీవిస్తున్నారని అన్నారు. మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో చేతు గుర్తుకు ఓటు వేసి సురేష్ షెట్కర్ ను పార్లమెంటుకు పంపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ అధ్యక్షులు కంచం సిద్దు, వార్డు అధ్యక్షులు దుప్పల శంకర్,ఈశ్వర్ గౌడ్ ,అంజయ్య, రమేష్ ,శంకరయ్య, లింగం, గోవింద్ నాయక్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ శ్రీ గోరోబా కాక పుణ్యతీతి కార్యక్రమం



**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి మే 7** జుక్కల్ నియోజకవర్గం లోని సంతు శ్రీ గొరోబా కాక పుణ్యతీతి కార్యక్రమం మాడపోచయ మహారాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కామారెడ్డి జిల్లా పిట్లం మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో పిట్లం గౌరారం చిల్లర్గి తదితర గ్రామాలలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గొరోబ కాక స్వామివారి పూజా కార్యక్రమాలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం స్వామివారి ప్రవచనాలు కీర్తన పోచయ్య మారాజు హనుమాన్ మందిరం వద్ద నిర్వహించిన సంతు శ్రీ గోరోబ కాక పుణ్యతి ఆయన జీవిత చరిత్ర మరియు పండరీపూర్ విఠలేశ్వర స్వామి ప్రవచనాలు భజన కార్యక్రమం నిర్వహిస్తూ తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భజన మండలి వివిధ గ్రామాల నుండి వచ్చినటువంటి మహారాజులు మరియు గోరకుంబర్ సభ్యులు మాజీ సర్పంచ్ అనసూయ శంకర్, అంజయ్య మహారాజ్, పెద్ద వీరయ్య, చిన్న వీరయ్య, శంకర్, రాజు, చిన్న సిద్దయ్య, పెద్ద సిద్దయ్య, రమేష్, హనుమాన్లు, గంగాధర్, విట్టల్ బస్ లింగం, మైపాల్, రవీందర్, సాయిబాబా, మల్లేష్, రాజేష్, శ్రీనివాస్, బన్నీ మణిరత్నం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండి అభివృద్ధి చేసుకుందాం




**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి మే 7** జుక్కల్ నియోజకవర్గంలోని మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి పార్లమెంట్ ఎన్నికల్లో గ్రామస్తులు ఓట్లు వేయాలని గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులకు ఉపాధి హామీ కూలీలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని, సంక్షేమ పథకాలను గ్రామస్తులందరికీ అందించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఉపాధి కూలీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని ఆనాడు ప్రారంభించింది కాంగ్రెస్ ప్రభుత్వం అని, ప్రస్తుత ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకాన్ని నిర్లక్ష్యం చేయడం ఉపాధి కూలీలకు శ్రమకు తగ్గ ఫలితం అందించడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వస్తే ఉపాధి కూలీలను ఆదరించి తీరుతామన్నారు. బిచ్కుంద మండల పెద్ద తక్కడ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శేట్కార్ కి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా బిచ్కుంద మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రవి పటేల్, హన్మంతు రావ్ దేశాయ్, గ్రామ అధ్యక్షులు ఉమాకాంత్, మార్గపు సాయిలు, వట్ వట్ నాగ్ నాథ్, శివ లింగ్ నాగ్ నాథ్, సాయ గౌడ్, సందీప్, సాయిలు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### గాలి అనిల్ కుమార్ గెలుపు కోసం
## ఇంటింటా ప్రచారం: జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే



**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి మే 7** జుక్కల్ నియోజకవర్గం లోని మూడు రాష్ట్రాలకు పూర్తిగా సరిహద్దు లో గల మద్నూర్ మండలంలోని సలాబత్పూర్ ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం నాడు జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంతు షిండే ప్రత్యేక పూజలు నిర్వహించారు. జహీరాబాద్ పార్లమెంటు స్థానం నుండి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గాలి అనిల్ కుమార్ గెలుపు కోసం సలాబత్పూర్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లకు విన్నవిస్తూ కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మళ్ళీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటు వేయాలని, మళ్లీ వస్తున్న కాంగ్రెస్ నాయకుల మాటలకు నమ్మకుండా తమ ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కేసీఆర్ ఆయంలో జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి గాలి అనిల్ కుమార్ కు గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే ఇంటింటా ప్రచార కార్యక్రమంలో పలువురు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### జుక్కల్ శాసనసభ్యుడు తోట లక్ష్మీకాంతరావు ఆదేశాల మేరకు
## మహమ్మద్‌నగర్ మండలంలో కాంగ్రెస్ యూత్
## అధ్యక్షుడు మల్లయ్య ఆకాష్ సురేష్ శెట్కార్ గెలిపించాలని ప్రచారం



**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి మే 7** జుక్కల్ నియోజకవర్గంలోని జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సురేష్ కుమార్ షెట్కార్ భారీ మెజార్టీ తొ గెలిపించాలని జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు ఆదేశాల మేరకు మంగళవారం మహమ్మద్ నగర్ మండలంలో కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు మల్లయ్య ఆకాష్ మరియు జుక్కల్ దళిత వికాస సమితి ఇంచార్జ్ పోలిపల్లి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో దళిత రిజర్వేషన్ హక్కులను గురించి వివరించి చేతి గుర్తుకు ఓటు వేసి మన జహిరాబాద్ ఎంపీ గెలుపు కోసం దళితుల మద్దతు తెలిపి బీజేపీ ని ఒడగొట్టి మన కాంగ్రెస్ ని గెలిపించుకోవాలని మరియు అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగం ను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది జహిరాబాద్ ఎంపీ ని గెలిపించి మన జాతి తరపున బహుమతి ఇద్దాం అని,రాజ్యాంగం హక్కుల గురించి మరియు ఓటు హక్కు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గం దళిత వికాస సమితి ఇంచార్జ్ శ్రీ పోలిపల్లి అజయ్ కుమార్, ఎల్లారెడ్డి నియోజకవర్గం దళిత వికాస అభివృద్ధి సమితి ఇంచార్జ్ బోరంచ సాయిలు, కామారెడ్డి నియోజకవర్గం దళిత వికాస అభివృద్ధి సమితి ఇంచార్జ్ కర్రోల శ్యామ్, మరియు మొహమ్మద్ నగర్ మండల అంబెద్కర్ యువజన సంఘం సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

### ఇంటింటికి
## జోరుగా బీజేపీ ప్రచారం



**రుద్రూర్, మే 7 (ప్రజా జ్యోతి) :** పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం రుద్రూర్ మండల కేంద్రంలోని జేయన్సీ కాలనీలో బీజేపి పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి జహిరాబాద్ పార్లమెంట్ బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ కు మద్దత్తుగా ఇంటింటికి తిరుగుతూ జోరుగా ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి జహిరాబాద్ పార్లమెంట్ బీజేపీ పార్టీ ఎంపీ అభ్యర్థి బీబీపాటిల్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు ప్రశాంత్ గౌడ్, కుమ్మరి గణేష్, శంకర్ పటేల్, శంకర్, కటికే రామ్ రాజ్, పార్వతి మురళి, దీపక్, బీజేపి పార్టీ కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

### షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ
### చెందిన సర్పంచ్ నాయకుడు కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 7.** మంగళవారం కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలం రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, మరియు 20 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ఏఐసీసీ కార్యదర్శి విష్ణునాథ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ అభ్యర్థి సురేష్ శెట్కార్ ని భారీ మెజారిటీతో గెలిపిస్తామని చెప్పారు.

### 20 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

– రోజు రోజుకు ఖాళీ అవుతున్న బీఆర్ఎస్ పార్టీ



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 7.** మంగళవారం కామారెడ్డి పట్టణానికి చెందిన దేవునిపల్లి బీజేపీ పార్టీకి చెందిన 20 మంది యువకులు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులకు షబ్బీర్ అలీ గారు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ అభ్యర్థి సురేష్ శెట్కార్ ని భారీ మెజారిటీతో గెలిపిస్తామని చెప్పారు.

### శివాయిపల్లిలో
## కాంగ్రెస్ పార్టీ జోరుగా ప్రచారం

– ఉపాధి హామీ పనుల వద్ద కూడా ఆగని ప్రచారం



**రాజంపేట ప్రజాజ్యోతి మే 07:-** జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లోని రాజంపేట మండలంలోని శివాయిపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ జోరుగా ప్రచారం చేస్తున్నారు.గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ పని వద్దకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వెళ్లి వారితో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను వివరిస్తూ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్ శెట్కార్ ని గెలిపించుకోవాలని, కాంగ్రెస్ పార్టీ గుర్తు చెయ్యి గుర్తుకు ఓటు వేసి బంపర్ మెజారిటీ గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు నిట్టూరి ఆనందరావు, గ్రామ యూత్ అధ్యక్షులు నాలుక స్వామి, సీనియర్ నాయకులు జిల్లెల్ల శ్రీనివాస్ రెడ్డి, రామారావు, రాజిరెడ్డి, ప్రభాకర్ రావు, మొగులయ్య, నారాయణ, నరేష్, బన్నీ, నవీన్, సంతోష్, రాములు, బక్కి ప్రశాంత్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కంకణాల రమేష్, బక్కి నవీన్, పుట్టుకల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం బలపరుస్తూ పట్టణంలో గడపగడపకు కమలం పువ్వు మద్దతుగా ప్రచారం

జహీరాబాద్, మే 07( ప్రజా జ్యోతి న్యూస్ ) పార్లమెంట్ అభ్యర్థి బీబీ పాటిల్ కి మద్దతుగా జహీరాబాద్ పట్టణం శాంతినగర్ లో గడపగడపకు ప్రచారం నిర్వహించడం జరిగింది. దేశం



కోసం మోడీ జహీరాబాద్ కోసం బీబీ పాటిల్ జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి కి ఈవీయంలో సీరియల్ నంబర్ 2 కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రతి ఒక్క ఓటర్ మహాశయుని వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మఠం విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి సంతోష్ పాలెంకర్, జిల్లా నాయకు రాలు అరుణా కౌలాస్, మహిళా మోర్చా అధ్యక్షురాలు కే శోభారాణి, అర్చన శారదా, అప్పం శ్రవణ్ కుమార్, అనిల్ గోడికే, రుషబ్, శంకర్ సాగర్, గొల్ల మల్లేష్, సోషల్ మీడియా సంతోష్ ,రాచూరి సతీష్, కృష్ణ చారి ,చేన్న బసవ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా బి.ఆర్.ఎస్ పార్టీ ప్రచారం...

- కాంగ్రెస్ పార్టీ నమ్మొద్దు
- గ్యారంటీ ల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్

మనోహరాబాద్,మే7( ప్రజా జ్యోతి ) మండల పరిధిలో జోరుగా బి ఆర్ ఎస్ పార్టీ ప్రచారం చేపట్టింది. మెదక్ పార్లమెంటు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి



వెంకట్ రామ్ రెడ్డి అన్న కొడుకు సుజిత్ రెడ్డి మాజీ ఎఫ్ టి సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి కుమారుడు విజయ వర్ధన్ రెడ్డి లు మంగళవారం, వెంకట్రాం రెడ్డికి మద్దతుగా బైక్ ర్యాలీ తీస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ మాటలు నమ్మి ఓటు వేస్తే ప్రజలు మోసపోతారనిఅన్నారు. గ్యారంటీలో అమలు చేయకుండా రైతులకు రుణమాఫీ చేయకుండా ప్రజలను రైతులను మోసం చేస్తున్నది కాంగ్రెస్ పార్టీ అని వారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పురం రవి, బాలేష్, గంట సత్తి, పురం గిరిధర్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బిసి బిడ్డ నీలం మధును గెలిపించండి

### మండల అధ్యక్షులు శ్రీనివాసరావు
### ఉపాధి హామీ కూలీల వద్ద ప్రచారం

కొడిపల్లి ప్రజాజ్యోతి మే 7 : మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కు ఓటేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని మండలం పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు కోరారు. మంగళవారం నాడు తునికి అంతారం సలబత్ పూర్ గ్రామంలో జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ రెడ్డి తో



కలిసి ఉపాధి హామీలో పనిచేస్తున్న గ్రామస్తులకు దగ్గరికి వెళ్లి ప్రచారం నిర్వహించారు రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలు అదేవిధంగా కేంద్రంలో అధికారంలోకి వస్తే పాంచ్ న్యాయ పచ్చీస్ గ్యారెంటీ కార్డును ఉపాధిలో పనిచేస్తున్న వారికి చూపిస్తూ కనీస వేతనంగా రోజువారీగా 400 రూపాయలు మీకు చేయడం జరుగుతుందన్నారు . ఈజిఎస్ పథకం తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని వారికి క్లుప్తంగా వివరించారు. ప్రజల నుంచి మంచి స్పందన ఉంది కచ్చితంగా చేతి గుర్తు ఓటు వేసి నీలం మదును గెలిపిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు సువాసిని రెడ్డి నర్సింహారెడ్డి శివాంజనేయులు దుర్గ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి విష్ణు రెడ్డి మహేందర్ నాయక్ ప్రవీణ్ గౌడ్ పర్వతాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక మాతా అభిషేకం



కొల్చారం ప్రజాజ్యోతి : రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలతో అందరు చల్లగా ఉండాలని పుల్లా రెడ్డి కళాశాల డాక్టర్ సురేష్ ( వైస్ ప్రిన్సిపాల్ ) కోరుకున్నారు . అమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాలని స్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 19 వ మంగళవారం చే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో డాక్టర్ సురేష్ అభిషేక,అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరికల మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈకార్యక్రమంలో , రామకృష్ణ గౌడ్, రామాగౌడ్ , నరేష్ గౌడ్ , సుధాకర్ గౌడ్ సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బిసి బిడ్డ నీలం మధును గెలిపించండి

### మండల అధ్యక్షులు మల్లేష్ గౌడ్
### ఉపాధి హామీ కూలీల వద్ద ప్రచారం

కొల్చారం ప్రజాజ్యోతి : మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కు ఓటేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని మండలం పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ కోరారు. మంగళవారం నాడు చిన్నఘన్ పూర్ గ్రామంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందపురం సావిత్రి రెడ్డి తో కలిసి ఉపాధి హామీలో పనిచేస్తున్న గ్రామస్తులకు దగ్గరికి వెళ్లి ప్రచారం నిర్వహించారు.హామీలు ఏదైతే రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలు అదేవిధంగా కేంద్రంలో అధికారంలోకి వస్తే పాంచ్ న్యాయ పచ్చీస్ గ్యారెంటీ కార్డును ఉపాధిలో పనిచేస్తున్న వారికి చూపిస్తూ కనీస వేతనంగా రోజువారీగా 400 రూపాయలు మీకు చేయడం జరుగుతుందన్నారు . ఈజిఎస్ పథకం తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని వారికి క్లుప్తంగా వివరించారు. ప్రజల నుంచి మంచి స్పందన ఉంది కచ్చితంగా చేతి గుర్తు ఓటు వేసి నీలం మదును గెలిపిస్తామని హామీ ఇచ్చారు.అదేవిధంగా రంగంపేట గ్రామపంచాయతీ పరిధిలో గల సదాశివ్ నగరంలో కూడా ఉపాధి హామీల పని చేస్తున్న నగరం గ్రామ ప్రజలను కలిసి వారికి కూడా నీలం మధు ఓటేసి కాంగ్రెస్ పార్టీ గెలిపించాలని కోరారు . ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్, ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్, మండల కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ మధుసూదన్ రెడ్డి, చిన్న గణపురం గ్రామ పిఎసిఎస్ చైర్మన్ నాగన్న, గ్రామ కాంగ్రెస్



పార్టీ అధ్యక్షులు గజబోయిన అశోక్,ప్రభాకర్ రెడ్డి రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షుడు గొండ కృష్ణ, బీసీ సెల్ మండల కార్యదర్శి వెంకట గౌడ్, వంజరి రాజు, నాగం రమేష్, సత్యనారాయణ, అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జహీరాబాద్ లో ఉప్పొంగిన ఉత్సహం

**ఉప్పెనలా కదిలిన జన సందోహం**
**క్యాన్సర్ కన్నా ప్రమాదం కాంగ్రెస్ పార్టీ**
**కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశం సర్వనాశనం**
**బిజెపి ప్రభుత్వం లోనే ముస్లిం సమాజానికి మేలు**
**బిబి పాటిల్ ను గెలిపిద్దాం**
**జహీరాబాద్ ర్యాలీలో ఎమ్మెల్యే రాజాసింగ్**

జహీరాబాద్, మే 07( ప్రజా జ్యోతి న్యూస్ ) దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రావాలని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి





కావాలని పాకిస్తాన్ వారు కోరుకుంటున్నారు అని ఎమ్మెల్యే రాజా సింగ్ అన్నారు. ఎవరు వచ్చినా పర్వాలేదు కానీ మోదీ మాత్రం రావద్దని పాకిస్తాన్ వాళ్ళు కోరు కుంటున్నారు. అలాగే కాంగ్రెస్ వాళ్లు కూడా కోరుకుంటున్నారు అంటే కాంగ్రెస్ కు పాకిస్తాన్ కు మధ్య ఉన్న సంబంధం ఏంటో అందరు గమనించ గలరు అని ఆయన పేర్కొన్నారు. జహీరాబాద్ లో బిజెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ భారీ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ కి ఎమ్మెల్యే రాజా సింగ్, ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్, బిజెపి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ ర్యాలీతో జనం ఉత్సాహం ఉప్పొంగింది. తండోప తండలుగా ఉప్పెనలా జనం కదలి వచ్చారు. ఈ సందర్భంగా రాజా సింగ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ క్యాన్సర్ కన్నా ప్రమాదకరమైన పార్టీ అని, ప్రధానమంత్రి మోదీ 15 సంవత్సరాల క్రితమే ఈ కాంగ్రెస్ క్యాన్సర్ కు చికిత్స కనిపెట్టారు అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మోదిని గద్దె దింపాలని రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలని కలలు కంటుంది అని ఆ కలలు కలలు గానే మిగిలిపోతాయని ఎద్దేవా చేశారు. ప్రజలంతా ఇప్పుడు జాగృతం అయ్యారు.జో రామ్ కోలాయ హే హం ఉన్కో లయంగి అంటున్నారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే దేశం సర్వ నాశనం అవుతుంది. ఎవరైనా స్వచ్ఛ మైన దేశభక్తుడైన ముస్లిం ఉంటే వారు ఖచ్చితంగా మోడీ కే ఓటు వేస్తారు అని ధీమా వ్యక్తం చేశారు. నిజంగా ముస్లిం సమాజానికి ఏమైనా మేలు జరిగిందంటే అది కేవలం బిజెపి ప్రభుత్వంలోనే అని, నాలుగు శాతం ముస్లింలకు ఇస్తున్నటువంటి అక్రమ రిజర్వేషన్లను కూడా బీసీలకు ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామని అమిత్ షా హామీ ఇవ్వడం జరిగింది అని చెప్పారు.
ఒకవేళ మీరు నుదుటన తిలకం ధరించి బయట తిరగాలంటే మోడీని ఓటు వేయాలని, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## జహీరాబాద్ బీ అర్ ఎస్ ఎమ్మెల్యే కి సవాల్ విసిరిన బీజేపీ మహిళా మోర్చ అసెంబ్లీ కన్వీనర్ జ్యోతి పండాల్

జహీరాబాద్, మే 07( ప్రజా జ్యోతి న్యూస్ ) ఎంపీ ఎలక్షన్స్ ప్రచారంలో భాగంగా సౌమ్యుడైనా జహీరాబాద్ బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే బీజేపీ ప్రభుత్వం గురుంచి మరియు మోడీ గురుంచి విమర్శించి ఒక మీడియా గ్రూప్ లో పత్రికా ప్రకటన విడుదల చేశారు. బీజేపీ ప్రభుత్వం గానీ మోడీ గానీ రామ్ మందిర్ నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు అని. నేను ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా ఎమ్మెల్యే అయ్యాను అని జహీరాబాద్ నడిబొడ్డున ఒప్పు కుంటారా అని జ్యోతి పండాల్ సవాల్ విసిరారు.



అసెంబ్లీ ఎలక్షన్స్ కొన్ని రోజుల ముందు మీరు ఎమ్మెల్యే అవ్వడానికి మీ బీ ఆర్ ఎస్ లీడర్స్ ఫాం హౌస్లలో ఎప్పుడు ఎవరితో ఏం మాట్లాడారో అంత తనకు తెలుసు అని జ్యోతి పండాల్ వ్యాఖ్యానించారు. మీరు ఒక నియోజకవర్గానికి ఎమ్మెల్యే అవ్వడానికి కొన్ని కోట్లు ఖర్చుపెట్టి ఉ0టారు అలాంటిది 500 సంవత్సరాల నుండి ఉన్న సమస్యని సామరస్యంగా పరిష్కరించి రామ మందిరాన్ని కట్టిస్తే బీజేపీ కట్టలేదు మోడీ కట్టలేదు అని అంటారా. అందరు అనుకుంటున్నట్టు మోడీ హయంలో ఒక్క రామ మందిరమే కాకుండా మన భారత దేశంలోనే అతి పెద్ద మొహమ్మద్ బిన్ అబ్దుల్లా అనే మస్జిదు మైనారిటీల కోసం అదే అయోధ్యలో నిర్మాణం జరగటం చాలా సంతోషించాల్సిన విషయం. మోదీ ఈ సమస్యని సామరస్యంగా పరిష్కరించడం వల్ల అయోధ్యలో రామ మందిరం ఏ కాకుండా మన దేశంలోనే అతి పెద్ద అయోధ్య మస్జిద్ నిర్మాణం మోడీ హయంలో జరగడం చాలా సంతోష కరమైన విషయం. ఆ మస్జిద్ కి కేటాయించిన స్థలం లోనే మస్జిద్ తో పాటు కమ్యూనిటీ కిచెన్, లైబ్రెరీ, హాస్పిటల్ మరియు రీసెర్చ్ సెంటర్ కూడా ఉండటం చాలా చాలా హర్షణీయం. 500 సంవత్సరాల నుండి ఏ పార్టీ గానీ ఏ లీడర్ కూడా తీర్చని సమస్యని తీర్చి హిందూ ముస్ల%శీ%లను రెండు మతాల వారిని కూడా సంతోష పరిచిన ఘనత మోడీ కే చెందుతుంది. ఎవరు పడితే వారి వల్ల ఇది సాధ్యం కాదు సాక్షాత్తు దైవానుగ్రహం ఉన్న వారికి మాత్రమే ఇది సాధ్యమవుతుంది అని జ్యోతి పండాల్ అన్నారు. మోదీ 11 రోజులు నిష్ఠగా ఉపవాస దీక్ష తో ప్రాణప్రతిష్ఠ చేసి రామ మందిరం గురుంచి కష్టపడితే మోడీ గురుంచి విమర్శిస్తున్నారు అంటే మీకు మీ పార్టీ వాళ్ళకి ఎంత సంస్కారం ఉందో తెలుస్తుంది అని జ్యోతి పండాల్ మండి పడ్డారు. మీ కేసీఆర్ లాగా ఫాం హౌస్ లో కూర్చొని రాజకీయాలు చేసే వ్యక్తి కాదు మోడీ. రామ మందిర నిర్మాణమ%శీ%టే నాలుగు కట్టే పుల్లలు రెండు రేకులు అని అనుకున్నావా అని జ్యోతి పండాల్ వ్యాఖ్యానించారు. ఐతే మీరు మీ బీ ఆర్ ఎస్ ప్రభుత్వం మరియు బీ ఆర్ ఎస్ నీ ఏలిన కల్వకుంట్ల కుటుంభానికి చెందిన ఆ నలుగురే కట్టించి వుంటారు మరి ఎందుకంటే మా మోడీ ఎం చేసిన కూడా మీరే చేసినట్లు ప్రచారం చేసుకుంటారు కదా. 33 శాతం మహిళల రిజర్వేషన్ మా గవర్నమెంట్ చేస్తే మీ అక్క ఢిల్లీల పోయి ధర్నా చేయడం వల్ల వచ్చింది అని అంటారు. రేషన్ బియ్యం మా గవర్నమెంట్ ఇస్తే మేమే ఇస్తున్నాము అని, రైల్వే స్టేషన్ కి నిధులు వస్తే మేము చెప్తేనే మోడీ ఇచ్చారు అని ఇలా వేరే గవర్నమెంట్ వాలు ఇల్లు అలికి పెడితే మీరు పండగ చేసుకో వడము మీకు అలవాటే కదా అని జ్యోతి పండాల్ ఎద్దేవ చేశారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన డిఆర్డిఏ పిడి జయదేవ్

### గ్రామాలలో ఉపాధి హామీ కూలీలను పెంచాలి
### ఉపాధి పనులపై నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై చర్యలు తప్పవు
### జిల్లాడిఆర్డిఏ పిడి జయదేవ్

రాయపోల్ మే 6 ప్రజా జ్యోతి: ఉపాధి హామీ కూలీలను పెంచే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామీణ అభివృద్ధి శాఖ జిల్లా అధికారి (డిఆర్డిఏ పిడి) జయదేవ్ ఆర్యన్ అన్నారు. సోమవారం రాయపోలు మండలం వడ్డేపల్లి గ్రామంలో జరుగుతున్నటువంటి ఉపాధి హామీ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ వేడిమి ఎక్కువ ఉన్నందున ఉపాధి హామీ కార్మికులకు నీటి సదుపాయం, ప్రథమ చికిత్సకు సంబంధించిన కిట్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రాయపోలు మండలంలో ప్రస్తుతం 2500 మంది పని చేస్తున్నారని ఇంకా కూలీల సంఖ్య పెంచే విధంగా కూలీలకు అవగాహన కల్పించాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో బాలయ్య ఏపీ ఓ రాములు, టీ ఏ అనిల్ ,క్షేత్ర సహాయకులు బండ్ల స్వామి, పంచాయతీ కార్యదర్శి రాధా తదితరులున్నారు.



## ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధం

### పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి : సిద్దిపేట ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారు సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని,




ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవడానికి జిల్లా యంత్రాంగం తో కలిసి అన్ని ఏర్పాట్లు చేయడంజరుగుతుందన్నారు, ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధమని తెలిపారు.ప్రతి ఒక్కరూ దాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక

చిన్నకోడూర్, మే 7 (ప్రజాజ్యోతి): టిపిసిసివర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో రామునిపట్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఉప సర్పంచ్ బొల్లం



కుమార్, వార్డు మెంబర్ బైతి శంకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వర్కోలు భూపతి, వర్కోలు చంద్రం ,ఎండి హుస్సేన్, కొయ్యడ రమేష్ ,కాంగ్రెస్ పార్టీలో చేరారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ కార్యదర్శి ఎస్సీ సెల్ మిట్టపల్లి కనకరాజ్ మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించడం ఖాయం అన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు వాసరి మల్లేశం, పంతం వేణు, పాల్గొన్నారు.

# పరామర్శ..

సిద్దిపేట(మిరుదొడ్డి) ప్రజాజ్యోతి: డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ వివిధ ప్రాంతాల నుండి దళిత సంఘాల నేతలు,ఉపాధ్యాయులు ఉద్యోగులు ,జర్నలిస్టు తదితర శంకర్ ను పరామర్శించారు.వారి తండ్రి రాజయ్య



చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్నారు.మంగళవారం యంఆర్పిఎస్ నాయకులు మైస రాములు,కొడకండ్ల కృష్ణ,జాతీయ మాలమహానాడు మెదక్ జిల్లా అధ్యక్షుడు కస్తూరి సంజీవ్,టిఎన్ జిఓ నేత జెల్లా సుధాకర్,సినియర్ దళిత నే సాగర్,డిబిఎఫ్ నేతలు దుబాషి సంజీవ్,దయాసాగర్,భామ్సెఫ్ నాయకులు డాక్టర్ కుమార్,సింగ్ జీ, బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రచారకులు తోకల సంజివ్ ,ఉప్పర మల్లేష్,నాగరాజు,తాజా మాజి సర్పంచులు కుమార్,కంచెం యాదగిరి,ఉపాధ్యాయ సంఘం నేత ఆస లక్ష్మణ్,అర.మల్లెషం,అహ్మద్,చంద్రశేఖర్, జర్నలిస్టులు వేముల బాల్ రాజు,భాస్కర్,ఓయు విద్యార్థి సంఘం నేత దివాకర్,డిఎస్పి పార్టీ నేత చందు పరామర్శించారు.

## మోడీ ప్రధాని అయితేనే దేశం మరింత అభివృద్ధి చెందుతుంది

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి

సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి : భవిష్యత్తు బాగుండాలంటే బిజెపిని గెలిపించాలని సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి అన్నారు.మంగళవారం సిద్దిపేట పట్టణంలోని 34వ వార్డుకు చెందిన పలువురు యువకులు పార్టీ కార్యాలయంలో బిజెపిలో చేరారు.చేరిన వారికి మోహన్ రెడ్డి



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మళ్లీ నరేంద్ర మోడీ ప్రధాని అయితేనే దేశం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.పదేళ్ల మోడీ పాలనలో ఎటువంటి వివక్ష లేకుండా అందరికీ సమన్యాయం జరిగిందన్నారు.మెదక్ లో బిజెపి అభ్యర్థి రఘునందన్ రావును మంచి మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చాక నీటి మీది రాతలుగా మిగిలిపోయాయని విమర్శించారు.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతులను పట్టించుకోవడం లేదన్నారు.సిద్దిపేట అభివృద్ధి కేంద్రం ఇచ్చిన నిధులతోనే జరిగిందే తప్ప మాజీ మంత్రి హరీష్ రావు చేసింది ఏమీ లేదని ఎండగట్టారు.బిజెపిని ఓడించడానికి కాంగ్రెస్ బిఆర్ఎస్ లు ఒక్కటయ్యాయని ఆరోపించారు. కాంగ్రెస్,బిఆర్ఎస్ అసత్య ప్రచారాలు,ఎన్ని నాటకాలు ఆడినా మెదక్ లో బిజెపి గెలుపును ఎవరు ఆపలేరన్నారు.ప్రచారంలో ఎటు పోయినా బిజెపికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని మోహన్ రెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి విభీషణ్ రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ ఉపేందర్ రావు పట్టణ అధ్యక్షుడు కోడూరి నరేష్,గోనె మార్కండేయులు,వెంకట్ గౌడ్,సునీల్,ఉమాపతి,సాయి,బుచ్చిరాజు,నరహరి,రాగారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి 5వేల ఆర్థిక సహాయం

–ఆపద సమయంలో ఆదుకోవాలి
–బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు ఆర్ సి గౌడ్

తాండూరు మే 7 ప్రజా జ్యోతి :– తాండూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన నీలి లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకొన్న తాండూర్ మండల బీఆర్ఎస్ పార్టీ బీ సీ సెల్ అధ్యక్షుడు ఆర్ సి గౌడ్ మృతురాలి



కుటుంబానికి ఆర్థిక సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు. మృతురాలు లక్ష్మమ్మ అంత్యక్రియల కోసం తనవంతు సహాయంగా రూ 5 వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపత్కాల సమయంలో ఆ కుటుంబానికి భరోసాగా నిలిచెందుకు పెద్దమనుసుతో ఆర్థిక సహాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దుఃఖంలో మునిగిన కుటుంబానికి సహాయం అందించెందుకు మరింతమంది ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో కో ఆప్షన్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ శంశోధిన్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ హసేన్ పటేల్, మాజి ఉప సర్పంచ్ కాశీనాథ్, ఆర్ సి గౌడ్ యువసేన సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రచారంలో టాప్ గేర్ తో స్పీడ్ పెంచిన కారు...

– కాసాని జ్ఞానేశ్వర్ కు పెరుగుతున్న జనాఆదరణ

పరిగి, మే 07: (ప్రజా జ్యోతి) పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి జోష్ తో ప్రచారంలో టాప్ గేర్ లో ప్రత్యర్థులను వెనుక నెట్టేసి కారు స్పీడ్ పెంచింది. పార్లమెంట్



ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు మద్దతుగా మంగళవారం పరిగి మున్సిపాల్ కేంద్రంలో 5వ వార్డ్ లో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు మీర్ తాహేర్ అలీ, టి. వెంకటేష్, జి. అశోక్, టౌన్ ప్రెసిడెంట్ సంతోష్, 5వ వార్డ్ ఇంచార్జ్ జాక శ్రీశైలం, డి. వెంకటేష్, గౌస్, యువ నాయకులు బలాల, యూసఫ్, గోపాల్, కుమార్, శంకర్, మనీ, సిహెచ్. నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# కారు గుర్తుకే ఓటు వేసి ముదిరాజ్ బిడ్డాను గెలిపించుకుందాం

మే 7 (ప్రజా జ్యోతి) మోమిన్ పెట్ మండలు దుర్గం చెరువు గ్రామంలో ఇంటింటి ప్రచారం బిఆర్ఎస్ పార్టీ మండల్ ప్రెసిడెంట్ డబ్బుని వెంకట్ . దుర్గం చెరువుగ్రామ మాజీసర్పంచ్ పట్లోళ్ల హరిశంకర్. కొండకల్లం మల్లయ్య. సిహెచ్ కృష్ణ. సాయంత్రం. గడ్డ వెంకట్. బి కిష్టయ్య. ఆర్ శ్రీనివాస్. ఎల్ మోహన్. ఫయాజ్. మోజు. రవీందర్ పటేల్. తిరుపతి రెడ్డి. లక్ష్మయ్య. టి అంజి. టి






కృష్ణ. అనంతయ్య. కే ఆనందం. జి నర్సింలు. ఎం నరేందర్. ఎన్ భీమయ్య. ఈ విజయ్. టి ఎల్లయ్య. మాజీఉప సర్పంచ్ కిష్టయ్య. ఎల్ రాజు. ఈ పాండే గౌడ్. టి జనార్ధన్. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ మద్దతుగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నిర్వహించారు. కారు గుర్తుకే ఓటు వేసి ముదిరాజ్ బిడ్డాను గెలిపించుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు బిఆర్ఎస్ ఓటు వేస్తామని చెప్పడం జరిగింది కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేనందున కాంగ్రెస్ పార్టీ హామీలకు మాత్రమే పనిచేస్తుంది అని గ్రామస్తులు చెప్పడం జరిగింది టిఆర్ఎస్ ప్రభుత్వం వస్తే మాకు వచ్చే సౌకర్యాలు వస్తాయని మేము ఆ పార్టీకి ఓటు వేస్తామని చెప్పడం జరిగిందిపార్టీ నాయకులు, స్థానికులు తదితరుల పాల్గొన్నారు.

# కాంగ్రెస్ విజయాన్ని ఎవరు ఆపలేరు

–పేదల సంక్షేమాన్ని కోరేది కాంగ్రెస్ ప్రభుత్వం
–13న జరిగే ఎన్నికలలో 100 శాతం ఓటు హక్కును వినియోగించుకోవాలి
–కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దుర్గం చెరువు కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ రమేష్ పటేల్

మే 7( ప్రజా జ్యోతి) సీనియర్ నాయకుడు సత్యనారాయణ గౌడ్. సీనియర్ . సీనియర్ నాయకుడు బంటు వెంకటేశం. సీనియర్ నాయకు డుశ్రీనివాస్ గౌడ. %ూ%.నర్సింలు ఎర్రగు మల్లయ్య. సొసైటీ నెంబర్ పల్లె ఆనందం శ్రీనివాస్ వాడు మెంబర్. ఎస్సీ సెల్ అధ్యక్షుడు దుర్గం





చెరువు ఎల్ కృష్ణ దుర్గం చెరువు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజాకాంగ్రెస్ విజయాన్ని ఎవరు కూడా ఆపలేరని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బంటు మల్లప్ప దీమా వ్యక్తం చేశారు. బిజెపి, బీఆర్ఎస్ ఎన్ని ఎత్తుగడలు వేసిన కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి విజయం సాధించడం ఖాయమని చెప్పారు. ఈనెల 13న జరిగే లోక్ సభ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని చెప్పారు. దేశవ్యాప్తంగా పేద ప్రజలు ఇందిరమ్మ పాలన కావాలంటున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇంటింటికి తిరిగి నమూనా ఓటింగ్ యంత్రాన్ని చూపిస్తూ ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలో ప్రజలకు వివరించారు. చేవెళ్ళ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా హస్తం గుర్తుకు ఓటు వేసి మద్దతుగా నిలవాలంటూ ప్రచారకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బంటు మల్లప్ప మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనునిత్యం ప్రతి పేద వాడికి ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలను అందించడంతోపాటు రైతులకు ఏక కాలం రూ 2లక్షల రుణమాఫీ, ఇల్లు లేని పేదవాడికి రూ 5 లక్షల సహాయంతో ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాలు అందించడం కోసం ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. దేవుండ్ల పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నా బిజెపికి తగిన గుణపాఠం తప్పదన్నారు. కేంద్రంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిజెపి ఏ ఒక్క రోజు కూడ పేదల కోసం ఆలోచించని బిజెపి నాయకులు ఇప్పుడు ఓట్ల కోసం వస్తున్నారని విమర్శించారు. మరోసారి ప్రజలను మోసం చేసే దిశగా బిజెపి ఎత్తుగడలు చేస్తుందని విమర్శించారు . బిజెపి నాయకులు ఎన్ని మాయమాటలు చెప్పిన కాంగ్రెస్ వెంటే జనాలు ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. 10 ఏండ్లు కేంద్రం అధికారంలో ఉన్న బిజెపి ఇంకో ఐదేండ్లిస్తే దేశాన్ని మారుస్తామంటూ గొప్పలు చెప్తున్నారన్నారు. పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే విధంగా సిద్ధంగా ఉన్నారన్నారని గుర్తు చేశారు . ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# మేమంతా కాంగ్రెస్ వెంటే ఉంటాం

–ఇంటింటి ప్రచారంలో సక్సెస్
సీనియర్ నాయకుడు బంటు మల్లప్ప వెల్లడి

తాండూర్ మే 7 ప్రజా జ్యోతి : మేమంతా కాంగ్రెస్ వెంటే ఉంటామంటూ తాండూర్ పట్టణం సాయిపూరు 9 వార్డుకు చెందిన ప్రజలు చెప్తున్నారు. మంగళవారం రోజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బంటు మల్లప్ప ఆధ్వర్యంలో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన చరిత్ర ఉందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ సంక్షేమ పథకాలు అర్హత గల ప్రతి ఇంటికి చేరే విధంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు. అలాగే కేంద్రంలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి పేదవాడు ఆనందంగా ఉంటాడని గుర్తు చేశారు. గతంలోని ఇందిరమ్మ పాలనను మరువలేని ప్రజలు నేటికీ ఇంద్రమ్మ పాలనను కోరుకుంటున్నారని చెప్పారు. ఎంతోమంది పేదలు సంతోషంగా ఉన్నారంటే ఆనాటి ఇందిరమ్మ పాలనే నేటికీ నిదర్శనం అన్నారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని గెలిపించేందుకు హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో తొమ్మిదో వార్డుకు చెందిన ఎస్సీ బాలు,బెజ్జు చెన్నయ్య, కురువ శీను, వడ్డే ఆనంద్, బంటు శేఖర్,




బంటు వెంకట్, బంటు హన్మంతు, తూర్పు అమృతప్ప, ఎస్సీ నరేష్, పిచ్చకుంట్ల బాలయ్య,బి.గిరి, వడ్డే శేఖర్, వడ్డే బుగ్గప్ప, దాసరి నర్సిములు తదితరులు ఉన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు

–ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను పరిశీలించిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్

తాండూర్, మే7 ప్రజా జ్యోతి : ఈనెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికలు సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఎన్నికల



రిటర్నింగ్ అధికారి శశాంక్, వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం రోజు తాండూరు పట్టణంలోని ప్రభుత్వ నెంబర్ వన్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పార్లమెంటరీ ఎన్నికల ఏర్పాట్లు, ఫెలిసిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్, ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి లతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి శశాంక్ పరిశీలించారు. ప్రభుత్వ నంబర్ వన్ ఉన్నత పాఠశాలలో గల పోలింగ్ కేంద్రాలను, ఫెసిలిటేషన్ కేంద్రంలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వివరాలను రిటర్నింగ్ అధికారి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టామన్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఎన్నికల విధుల్లో ఉండే అన్ని శాఖల అధికారులు కూడా తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటు ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అందరు కూడా ఓటు హక్కును వినియోగించుకునేందుకు గాను ఫోన్ ద్వారా సమాచారమిచ్చి ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా చొరవ చూపాలని అధికారులకు సూచించారు. అనంతరం సెయింట్ మార్క్స్ ఇంటర్నేషనల్ స్కూల్ లోని స్ట్రాంగ్ రూమును సందర్శించి ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ నిర్వహణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. చేవెళ్ల పార్లమెంటరీ రిటర్నింగ్ అధికారి పర్యటనలో తాండూర్ నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావు, తహసిల్దారులు తారా సింగ్, కిషన్ నాయక్, మునిరుద్దీన్, వెంకటేశం లతో పాటు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే నిరుపేదలకు న్యాయం

జోరుగా కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

మొయినాబాద్ మే 7 ( ప్రజా జ్యోతి) మొయినాబాద్ మండల పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో మంగళవారం ఉదయం కాంగ్రెస్ ప్రచారం జోరుగా సాగింది. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు న్యాలటి రాజేష్ మాట్లాడుతూ... లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని. అందుకు ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని ఎంపీ రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో పేదలకు పక్కా ఇండ్లు.భూమి పంపిణీ. రాజీవ్ ఆరోగ్యశ్రీ. రేషన్ కార్డ్. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాలతో పేద ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. అనంతరం బిజెపి నుండి బాల్ రాజ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామ అధ్యక్షుడు మరియు సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు సత్యనారాయణ గౌడ్. ఎల్గని సురేష్ గౌడ్. గ్రామ అధ్యక్షుడు రాజేష్. మాజీ ఉపసర్పంచ్ చేవెళ్ల రవి.శ్రీశైలం యాదవ్. చేవెళ్ల అనిల్. ఎలాగని మల్లేష్. పద్మారావు. శ్రీకాంత్. న్యాలాటి రవి శం. సాకలి మల్లేష్. కుమ్మరి అమృత. బత్తుల అరుణ. తదితరులు పాల్గొన్నారు.



# ఊపందుకున్న హస్తం ప్రచారం

అగ్గనూరు గ్రామంలో ఉపాధి కూమీ కూలీలతో మమేకమైన మాజీ సర్పంచ్ బీమప్ప
చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా

యాలాల్ మే 7 ప్రజా జ్యోతి చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి కి మద్దతుగా యాలాల



మండలం అగ్గనూరు గ్రామంలో మాజీ సర్పంచ్ బీమప్ప ఆధ్వర్యంలో ప్రచారం ఊపందుకుంది. మంగళవారం ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ కూలీలతో మమేకమై మాడల్ ఈవిఎం లను ఏ విధంగా ఉపయోగించాలో, కాంగ్రెస్ అభ్యర్థిని ఏ విధంగా గెలిపించాలో దిశా నిర్దేశం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల్లో ఏవిధంగా కాంగ్రెస్ విజయ బావుటా ఎగరవేసిందో అదే తరహాలో పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ వ్యాప్తంగా క్లీన్ స్విప్ట్ చేయబోతున్నామన్నారు. చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం కాయమన్నారు. ఆ దిశగా ప్రచారాన్ని ముందుకు తీసుకు వెళ్ళడమే కాకుండా ప్రజలను అనునిత్యం చైతన్య పరుస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు నరేందర్, నాయకులు మాజీ విద్యా కమిటీ చైర్మన్ ఉప్పరి వెంకటయ్య శేఖర్ నాగరాజ్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో కాసాని విజయం ఖాయం

- బలహీన వర్గాల గొంతుక కాసాని జ్ఞానేశ్వర్ ను పార్లమెంటుకు పంపుద్దాం
- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శేరి రాజు

చేవెళ్ల మే 07(ప్రజా జ్యోతి): చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో కాసాని విజయం ఖాయమని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శేరి రాజు అన్నారు. మంగళ వారం కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజా జ్యోతి ప్రతినిధితో వారు మాట్లాడుతూ... చేవెళ్లలో కాసాని విజయం ఖాయమన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు రెండు ఒకటే అన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన



హామీలతో గద్దెనెక్కి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తుంగలో తొక్కిందన్నారు. సాధ్యం కానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో గడపగడపకి సంక్షేమ పథకాలు అందాయన్నారు. కెసిఆర్ పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ అంటే సంక్షేమమని కాంగ్రెస్ అంటే కష్టాలు అని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి పార్టీలను ఓడించాలన్నారు. బిజెపి పార్టీ దేవుని పేరుతో రాజకీయాలు చేస్తూ ఓట్లు అడుగుతున్నారని అన్నారు. 10 ఏళ్ల పాలనలో మోడీ తెలంగాణకు ఏమి చేశారో చెప్పాలన్నారు. బిజెపికి ఓట్లు వేయడం దండగ అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను అత్యధికంగా గెలిపించాలన్నారు. కాసాని జ్ఞానేశ్వర్ ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్పర్సన్ గా జిల్లా అభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేశారు. ఢిల్లీ పార్లమెంట్లో చేవెళ్ల నుంచి బలహీన వర్గాల గొంతుకగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజును గెలిపించి పార్లమెంట్ కు పంపాలని కార్యకర్తలకు సూచించారు. చేవెళ్లలో కాసాని జ్ఞానేశ్వర్ కు భారీ మెజార్టీ అందించాలన్నారు ప్రజలను కోరారు.

# ఉత్తమ ఫలితాల సాధనతోనే ఉత్తమ లక్ష్యాలు

– ఎంపీపీ నర్మదా
- బిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు వనపర్తి భద్రినాద్ గుప్తా
- 100 శాతం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం

ఇబ్రహీంపట్నం, మే 07 (ప్రజాజ్యోతి): బోడకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి



విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణతతో పాటు ఉత్తమ ఫలితాలతో మండలంలో అగ్ర స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా మంగళవారం ఎంపీపీ నర్మదా, బిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు వనపర్తి భద్రినాద్ గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా చదవడం వల్లే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని ఉత్తమ ఫలితాల సాధనలో పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు తీసుకొచ్చారని మరింత ఉన్నత చదువులు చదివి గ్రామానికీ మంచి వన్నె తేవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ వార్డు సభ్యులు రమేష్, మెత్య, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు శ్రీను, రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# రంజిత్ రెడ్డిని ఆశీర్వదించండి

- ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి

చేవెళ్ల మే 07(ప్రజా జ్యోతి): చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి ప్రజలు ఓట్లు వేసి ఆశీర్వదించాలని ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి ప్రజలను కోరారు.



మంగళవారం ఆయన ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ... రంజిత్ రెడ్డిని ఆశీర్వదించాలన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమ అభివృద్ధి సాధ్యమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేసి కాంగ్రెస్ ప్రజాపాలనను అందిస్తుందన్నారు. రంజిత్ రెడ్డిని గెలిపిస్తే చేవెళ్ల ప్రాంత అభివృద్ధి కొరకు కృషి చేస్తారని అన్నారు. ప్రజలకు ఏ ఆపద వచ్చినా నేను ఉన్నానని ధైర్యం ఇచ్చే నాయకుడు రంజిత్ రెడ్డి అని అన్నారు. సొంత నిధులతో పార్లమెంట్ పరిధిలో వివిధ గ్రామాలలో ఆరోగ్య రథం ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని అన్నారు. ఎన్నో వేలమంది విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేశారని గుర్తు చేశారు. చేవెళ్ల ప్రాంతంలో ఎవరికి ఏ సమస్య ఉన్న ప్రజలకు రంజిత్ రెడ్డి ఉన్నాడనే భరోసా కల్పించారు. చెవెళ్లలో పార్లమెంట్ ఎన్నికల్లో రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. రంజిత్ రెడ్డి గెలుపు చేవెళ్ల అభివృద్ధికి మలుపు అని అన్నారు. ప్రతి ఒక్కరు రంజిత్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

## వేసవిలో రూమ్ టు రీడ్ ద్వారా ప్రతి రోజూ ఒక కొత్త కథ

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- 040-4520-9722 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ప్రతి రోజూ ఒక కొత్త కథ వినవచ్చు
- పిల్లలకు ఉల్లాస సమయం అందించేందుకు రూమ్ టు రీడ్ సంస్థ ఏర్పాటు చేసిన ఆడియో కథల సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- రూమ్ టు రీడ్ ఉల్లాస సమయం పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -07:** వేసవి కాలంలో పిల్లలు ఉల్లాసంగా గడిపేందుకు రూమ్ టు రీడ్ సంస్థ ప్రతి రోజు ఒక కొత్త కథ ఆడియో రూపంలో అందిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని క్యాంప్ కార్యాలయంలోని తన చాంబర్ లో రూమ్ టు రీడ్ ఉల్లాస సమయం పోస్టర్ ను ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, వేసవి కాలంలో పిల్లలకు లెర్నింగ్ గ్యాప్ రాకుండా ఉండటం కోసం రూమ్ టు రీడ్ సంస్థ ఐ.వి.ఆర్.ఎస్. ను వినియోగించుకొని ఒక టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేసి, ఇందులో పిల్లలకు ప్రతిరోజు ఉల్లాసవంతమైన కొత్త, కొత్త కథలు ఆడియో రూపంలో ఏర్పాటు చేయడం సంతోషకర మని కలెక్టర్ తెలిపారు. చిన్నపిల్లలు వేసవి సెలవులలో పాఠశాలకు దూరం కాకుండా, చదువుకు దూరం కాకుండా ఇది ఎంతో దోహదపడుతుందని, మంచి నీతి కథలు, చిన్న పిల్లల కథలు ప్రతి రోజు వినడం వల్ల వారి వ్యక్తిత్వ వికాసానికి సైతం చాలా ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. రూమ్ 2 రీడ్ ద్వారా పిల్లలు కొత్త, కొత్త కథలను వినాలని అనుకుంటే టోల్ ఫ్రీ నెంబర్ 040-4520-9722 కు ఫోన్ చేయాలని, ప్రతి రోజూ ఒక కొత్త కథ పిల్లలకు టోల్ ఫ్రీ ద్వారా తెలియజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, రీడ్ 2 రూమ్ సంస్థ రాష్ట్ర హెడ్ నరసింహాచారి,పాఠశాల అకడమిక్ అధికారి పీఎం షేక్, రీడ్ 2 రూమ్ సంస్థ రాష్ట్ర ప్రతినిధులు తేజస్వి, మధు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్



**హుజురాబాద్ / ప్రజా జ్యోతి :** గ్రామీణ ప్రాంతాలలో జరుగుతున్న ఉపాధి హామీ కూలీల పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కూలీ ధరలు పెంచేలా చర్యలు తీసుకుంటారని హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ మండలం చెల్పూర్, కందుగుల గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు చేస్తున్న మహిళల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలందరూ సుఖసంతోషాలతో ఉండాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, పది సంవత్సరాల బిజెపి పాలనలో ఉపాధి కూలీల పట్ల ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించు కోలేదన్నారు. రామరాజ్యం కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందుతాయని ప్రణవ్ గారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు పోలంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నేరెళ్ల మహేందర్ గౌడ్, నాయకులు సమ్మెట సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ రిజర్వ్ ఈవిఎం యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ పూర్తి

- పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్






**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -07:** ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో లోక్ సభ ఎన్నికల పోలింగ్ కోసం రిజర్వ్ ఈవిఎం యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని పెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా, అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ రిజర్వ్ ఈవిఎం యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన ఈవీఎం యంత్రాలలో కొన్ని యంత్రాలు మరమ్మత్తులకు గురి కావడంతో రిజర్వ్ యంత్రాలను తీసుకొని పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించడం జరిగిందని తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ లో 125 శాతం బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు అందుబాటులో ఉండాలని, రిజర్వ్ ఈవీఎం యంత్రాలు నుంచి కొంతమేర మరమ్మత్తుకు గురైన యంత్రాలు భర్తీ చేయడంతో ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ప్రస్తుతం 121 శాతం మాత్రమే ఈవీఎం యంత్రాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ లో ఉన్న గ్యాప్ భర్తీ చేసేందుకు ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టామని, 10 బ్యాలెట్ యూనిట్లు 12 కంట్రోల్ యూనిట్లు, 5 వివిప్యాట్లు ర్యాండమైజేషన్ ద్వారా ధర్మపురి రిజర్వ్ పూల్ కు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, ఈ.డి.ఎం. కవిత, కలెక్టరేట్ సిబ్బంది కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## కాల్వ శ్రీరాంపూర్ మండలంలో రాళ్లవాన

- కోట్లల్లో వరి పంట నష్టం



**కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మే 7:** కాల్వ శ్రీరాంపూర్ మండలంలో మంగళవారం రోజున తీవ్ర గాలి రాళ్లవానకు వరి రైతులు తీవ్రంగా నష్టపోయారు కోసిన వారి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం వద్ద కుప్పలు పోయావా అవి తడిసి ముద్ద అయ్యాయి కొయ్యని వారి పంటలు నేలమట్టమయ్యాయి పెట్టుబడులు పెట్టి పంట చేతికందే దశలో తీవ్ర గాలి రాళ్ల వానతో తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వం పంట నష్టపరిహారం సర్వే జరిపించి నష్టపరిహారం అందించాలని రైతుల కోరుతున్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

- శ్రీపాద ట్రస్టు చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు



**మంథని రూరల్, మే (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని దుద్దిళ్ల కుటుంబం నిత్యం ప్రజల పక్షాన ఉండి పనిచేస్తుందని శ్రీపాద ట్రస్టు చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం మంథని మండలం పుట్టపాక, చల్లపల్లి, నగరంపల్లి, మహాభూబ్ పల్లి, సిద్ధపల్లి గ్రామాల్లో పెద్దపల్లి ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా ఉపాధి హామీ పని స్థలాలు, గ్రామాల్లో గడప గడపకు తిరిగి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా శ్రీపాద ట్రస్టు చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కూలీలకు రోజు కూలీని రూ.400కు పెంచుతామన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ అమలు చేయడం జరుగుతుందన్నారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా సోనియాగాంధీ 5 న్యాయమైన గ్యారంటీలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి పంటకు మద్దతు ధర పెంచడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రతి పేద మహిళకు ఏటా లక్ష రూపాయలు, రాజీవ్ ఆరోగ్య భీమా రూ.10లక్షలు, యువతకు 30లక్షల ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. శ్రీధర్ బాబు సహకారంతో మంథని నియోజకవర్గానికి అత్యధిక నిధులు తీసుకువచ్చి మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజా సేవ చేయాలని తపనతో ప్రజల ముందుకు వచ్చిన ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను గెలిపిస్తే ఈ ప్రాంతానికి అనేక సేవలు అందిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి వంశీకృష్ణను బారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎంపిపి కొండ శంకర్, ఐఎన్టియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి పేరవేన లింగయ్య, మంథని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, యూత్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, మంథని మున్సిపల్ చైర్పర్సన్ పెండ్రు రమ-సురేష్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, వైస్ ఎంపిపి కొమ్మిడి స్వరూప్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఊదరి శంకర్, మాజీ సర్పంచులు అయిలి శ్రీనివాస్, రాం రాజశేఖర్, పోరెడ్డి తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఆకుల కిరణ్, మంథని శ్రీనివాస్, జనగామ సడువలి, బుద్దార్థి బుచ్చయ్య, కన్నూరి రవి, సుదర్శన్, సవాయి గణేష్, చాట్లపల్లి సంతోష్, ఎడ్ల శ్రావణ్, నరిగె సురేష్, శ్రీను, రేపాక శ్రీకాంత్, సతీష్, రమేష్, భారీ సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## మాదిగల ఓట్లు అడిగే అర్హత కాంగెసుకు లేదు

- వివేక్ కుటుంబ పాలనకు ఆఖరి రోజులు
- మాదిగల మద్దతు బీజేపీ అభ్యర్థి గోమాసేకే
- దళితమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె




**పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మే07 :** ఒకే కుటుంబానికి మూడు పదవులు ఇచ్చి, మాదిగలకు తీవ్ర అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీకి మాదిగల ఓట్లు అడిగే అర్హత లేదని భారతీయ జనతా పార్టీ దళితమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం అన్నారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సదానందం మాట్లాడుతూ, రాష్ట్రంలోని 17 ఎంపి స్థానాల్లో బిజెపి మూడు, బిఆర్ఎస్ రెండు ఇవ్వగా కాంగ్రెస్ ఒక్కరికి కూడా టికెట్ కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది మాదిగ బిడ్డలను అవమానించడమేనని పేర్కొన్నారు. కొంతమంది దళిత నాయకులు కాంగ్రెస్ పార్టీతో లాలూచిపడి మాదిగజాతికి తీరని ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. జాతీయ స్థాయిలో మందక్రిష్ణ మాదిగ బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం చేస్తున్నారని, వారి బాటలోనే మాదిగ సోదరులు నడవాల్సిన అవసరం ఉందని సదానందం పిలుపునిచ్చారు. రాబోయే రెండు రోజుల్లో రెండువేల మంది మాదిగ ప్రతినిధులతో సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపిన ఆయన 30యేళ్ళుగా పెద్దపల్లిని ఏలుతున్న వివేక్ వెంకటస్వామి వారసత్వ రాజకీయాలకు ఇవే ఆఖరి రోజులని దుయ్యబట్టారు. బిజెపి అభ్యర్థి గోమాసే శ్రీనివాసుకు మాదిగలు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని, భారీ మెజారిటీతో శ్రీనివాసును గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు వడకాపురం ఆనంద్, బండ కరుణాకర్, కుక్క వంశీ, మల్యాల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

- స్వతంత్ర అభ్యర్థి జనగామ నరేష్



**మంథని, మే (ప్రజా జ్యోతి) :** ఒక్క అవకాశం ఇస్తే పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని స్వతంత్ర అభ్యర్థి జనగామ నరేష్ అన్నారు. మంగళవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగంలో విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లకు రిజర్వేషన్లను పొందుపరచడం జరిగిందన్నారు. ఎస్సీ రిజర్వ్ అయిన పెద్ద పల్లి పార్లమెంటరీ పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాల్లో మూడు ఎస్సీ రిజర్వు కాగా మూడింటిలో రెండు కాకా కుటుంబాని చెందినవారే ఉన్నారని, పెద్దపెల్లి పార్లమెంట్ సీటు కూడా కాక వెంకటస్వామి మనవడు గడ్డం వంశీకి కేటాయించడంపై ఆయన మండిపడ్డారు. కాక కుటుంబం 50 సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వేషన్ను, పెద్దపల్లి పార్లమెంటరీ సీటును రాజకీయంగా అనుభవి స్తున్నారని ఆరోపించారు. ఓటర్లు ఈ విషయాన్ని గుర్తించి రాబోయే ఎంపీ ఎన్నికల్లో వెంకట స్వామి కుటుంబం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీని ఓడించాలని పిలుపునిచ్చారు. రాజకీయంగా ఈ ప్రాంతం నుండి ఎదిగి ఈ ప్రాంతంలో ఉన్న నిరుద్యోగులకు గాని యువకులకు గాని ఎలాంటి ఉపాధి అవకాశాలు చూపెట్టలేదని రాజకీయంగా ఇక్కడ ఉండి వేరే ప్రాంతాలలో ఫ్యాక్టరీలను నెలకొల్పి ఇక్కడ యువతకు మొండిచేయి చూపించారని విమర్శించారు. బెంచ్ గుర్తుకు ఓటు వేసి స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో తనను గెలిపించాలని నరేష్ కోరారు. ఈ సమావేశంలో మ్యాక అంజయ్య, సంకెనపల్లి దేవదాస్, బోయిని కనకయ్య, ఈశ్వర్లు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసి తీరుతాం

గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించండి

ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు





**సుల్తానాబాద్ మే 7( ప్రజా జ్యోతి)** బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నంలో బిజెపి ఉందన్నారు ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సుల్తానాబాద్ మండల కేంద్రంలోని పూసల రోడ్డు కార్నర్ మీటింగ్ బహిరంగ సభను సోమవారం సాయంత్రం పెద్దపల్లి ఎమ్మెల్యే చిం తకుంట విజయరమణారావు ఆధ్వర్యంలో నిర్వ హించిన సభలో తెలిపారు. ఈ సమావేశానికి ము ఖ్య అతిథిగా హాజరైన మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నిరుద్యోగులకు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి పది సంవత్సరాల్లో 20కోట్ల ఉద్యోగాలు ఇవ్వవలిసి ఉండగా, కేవలం ఆరు లక్షల ఉద్యోగాలు మా త్రమే ఇచ్చినట్లు పార్లమెం ట్లో మోదీ అంగీకరించారని శ్రీధర్ బాబు అన్నారు. . రిజర్వేషన్లను తొలగించే ఆలోచనలు బిజెపికి ఉందని మంత్రి శ్రీధర్ బాబు ఆరోపించారు. పెద్దపల్లిలో నిరుద్యోగులైన 200 మందికి శిక్షణ ఇచ్చి వివిధ ప్రయి వేట్ సంస్థల్లో ఉద్యోగాలు ఇచ్చేందుకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రత్యేక కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీల పథకాలలో ఐదు పథకాలను అమలు చేశామన్నారు. ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం చేస్తున్నారని మంత్రి అన్నారు. రైతులకు రైతు బంధు ఆపేది లేదని, అవ సరమైతే అదనంగా ఇస్తామని అన్నారు. రైతులకు రుణమాఫీ ఆగస్టు 15లోగా మాఫీ చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. పెద్దపల్లిజిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుక రాజనర్స్ మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పెద్ద పల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంక టస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, సుల్తానా బాద్ జెడ్పిటిసి మీనుపాల స్వరూప ప్రకాష్ రావు, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ప ర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ చైర్మన్ బిరుదు సమత కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నేతలు అంతటి అన్నయ్యగౌడ్ చిలక సతీష్ అబ్బాయి గౌడు ధన నాయక్ దామోదర్ రావు తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పలువురు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుంది

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మే 7:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టడమే లక్ష్యంగా పనిచేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు అన్నారు. మంగళవారం మండలంలోని సుద్దాల, రేగడిమద్దికుంట, రాముని పల్లి గ్రామాలల్లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఉపాధి హామీ కూలీలను కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టినప్పటి నుండి ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్విరామ కృషి చేస్తున్నారన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని గత పాలకులు అభివృద్ధిని మరిచి తమ సొంత ప్రయోజనాల కోసం పనిచేశారని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి మంత్రుల తో పాటు ఎమ్మెల్యేల మందిరం కృషి చేస్తున్నామని అన్నారు. రాబోవు రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేసి రాష్ట్రాన్ని అద్దం తునకల మార్చేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , ఉపాధి హామీ కూలీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### తారకరామ్ నగర్‌లో గడపగడపకు కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం



**జగిత్యాల రూరల్, మే 7, (ప్రజాజ్యోతి):** తారక రామ్ నగర్ 47, 48 వార్డులలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకు లోక్ సభ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఎంపీగా జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. జీవన్ రెడ్డి ఎంపీగా గెలిస్తే నిజామాబాద్ పార్లమెంట్ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ సీను, కొండ వేణుగోపాల్, జిల్లా రవీందర్, బాబా గౌడ్, సారయ్య, బొంతల శీను, షేక్ దస్తగిరి, సిరాజ్, శ్రీనివాస్, ఇమ్రాన్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

కొత్తగూడెం క్రైమ్, మే 07, ప్రజాజ్యోతి : రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళి ప్రకారం అంతరాష్ట్ర, అంతర్ జిల్లా చెక్పోస్టులను మంగళవారం జిల్లా ఎస్పీ డా.రోహిత్ రాజు ఐపిఎస్ తనిఖీలు చేశారు.అక్రమంగా నగదు మద్యం మరియు మాదకద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ప్రశాంత వాతావరణంలో



ఎన్నికలను నిర్వహించేందుకు జిల్లాలో అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 12 అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులను,04 అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేసారు.ఈ చెక్ పోస్టుల ద్వారా మరియు జిల్లా పోలీసులు చేపట్టిన వివిధ తనిఖీలలో జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 1,19,50,531/-ల రూపాయల నగదును, రూ.16,37,324/- ల విలువ గల 2502 లీటర్ల మద్యాన్ని, రూ.2,06,85,300/-విలువ గల 828 కేజిల గంజాయిని,11,22,000/- రూపాయల విలువ చేసే బంగారు, వెండి వస్తువులను స్వాదీనం చేసుకోవడం జరిగిందని వివరించారు.ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి మొత్తం రూ.3,53,95,155/- (మూడు కోట్ల యాభై మూడు లక్షల తొంబై ఐదువేలు) లను స్వాదీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ రోజు పెనగడప, దమ్మపేట మండలం మందలపల్లి, అల్లిపల్లి,అశ్వారావుపేటలో ఏర్పాటు చేసిన అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులను సందర్శించి అక్కడ విధులలో ఉన్న అధికారులు,సిబ్బందికి తగు సూచనలు చేశారు.అనంతరం అశ్వరావుపేట నందు గల అగ్రికల్చర్ యూనివర్సిటీ నందు ఏర్పాటుచేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూము వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,అశ్వారావుపేట సీఐ జితేందర్ రెడ్డి,ఎస్సైలు శ్రీనివాస్,శివరామకృష్ణ, దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రామసహాయం రఘురాం రెడ్డిని గెలిపించాలని వెంగన్నపేటలో ప్రచారం, బ్యాలెట్ నమూనా పంపిణీ..

తల్లాడ, మే 7 (ప్రజా జ్యోతి న్యూస్): ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు తల్లాడ మండలంలోని వెంగన్నపేట గ్రామంలో పోస్టర్లు, నమూనా బ్యాలెట్ చూపిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్నిడి కోటేశ్వరరావు నాయకత్వంలో ఎక్కిరాల నాగేశ్వరరావు, గుర్రాల శ్రీను, సీనియర్ నాయకులు ఎక్కిరాల పెద్ద శ్రీనివాసరావు, సోంబత్తిని శ్రీను కరపత్రాలు, బ్యాలెట్ నమూనా



ఆవిష్కరించి, ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తుందని తెలిపారు. ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ నగదు జమ చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరిచేందుకు ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వేము మాణిక్యం, ఎక్కిరాల ప్రకాశం, బూరుగుమ్మల తిరుపతిరావు, వేము వెంకన్న, ఎక్కిరాల రవి, ఎక్కిరాల రవికుమార్,వేము వెంకటేశ్వర్లు, గుర్రాల సుశీల తదితరులు పాల్గొన్నారు.

## సత్య నాగ స్వచ్ఛంద సేవ సొసైటీ ఆధ్వర్యంలో ఓఆర్ఎస్, మజ్జిగ, మంచినీరు,అరటి పండ్లు పంపిణీ

కల్లూరు మే 07(ప్రజా జ్యోతి) : మండల కేంద్రము అంబేద్కర్ సెంటర్,మదిర రోడ్ లో ఉన్న సత్య మొబైల్ దుకాణం వద్ద ఉన్న బస్ షెల్టర్ లో మంగళవారం సత్యనాగ స్వచ్ఛంద సేవా సొసైటీ డైరెక్టర్ హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిలర్ ఆఫ్ పీపుల్ తెలంగాణ వైస్ చైర్ పర్సన్ కావేటి రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో మంచినీరు మజ్జిగ ఓఆర్ఎస్ ద్రావణం అరటి పండ్లు పంపిణీ కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమనకు



మండల ప్రభుత్వ వైద్య నిపుణులు డాక్టర్ నవ్య కాంత్ చేతుల మీదుగా ప్రారంభం చేయడం జరిగినది.ఈ కార్యక్రమం ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈ రోజుల్లో తల్లిదండ్రులను వదిలేసి అనాధాశ్రమంలో చేర్పించి వారి ఆలనా పాలనా చూడకుండా ఉంటున్న రోజుల్లో తల్లిదండ్రుల మీద ప్రేమతో ఒక సొసైటీ ఏర్పాటు చేయటం గర్వకారణం అదే ఉత్సాహంతో సేవా కార్యక్రమాలు చేయడం సంతోషం గా ఉందని అన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కావేటిరాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ మా అమ్మ నాన్న పేరు మీద జ్ఞాపకార్థంగా సత్యా నాగ స్వచ్ఛంద సేవా సొసైటీ ఏర్పాటు చేయుటకు నా మిత్రుడు ఎన్జీవో శ్రీనివాస్ మరియొక మిత్రుడు రంజిత్ సహాయ సహకారాలు నాకు చాలా అవసరం పడ్డాయి వారు నా కోరికను అర్థం చేసుకొని వారి వంతు సహాయంతో ఈ సంస్థ ఏర్పాటు చేయటం జరిగినది.ఈ సంస్థ ద్వారా కొంతమందికి చేయూత నివ్వడం వారికి అన్ని విధాలుగా నీతిగా నిజాయితీగా న్యాయంగా చేయాలని కోరికతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మీ వంతు సహాయంగా మా సంస్థ ద్వారా కొంతమందికి ఆర్థిక సహాయం చేసి వాళ్ళని ఆదుకోవాలని కోరిక ఉన్నది కావున ఎవరైనా దాతలు ఉంటే నా సంస్థ ద్వారా లేనివారికి నిరుపేదలకు అండగా నిలవాలని నా కోరిక అని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కావేటి దేవి హర్ష,నెల్లూరి ధనలక్ష్మి,నెల్లూరి వరలక్ష్మి,నెల్లూరి ప్రశాంత్ కుమార్,ఎన్జీవో శ్రీనివాస్,అక్షిత మీడియా సీఈఓ రంజిత్,ఈవో కృష్ణారావు,కాటమనేని వెంకటేశ్వరరావు,దాసరి డేవిడ్ రాజ్,ప్రభాకర్,నరేష్,కోట పుల్లయ్య,గుండపనేని రామారావు,రామదుగు రామకృష్ణ,అప్పి రెడ్డి,శంకర్, యాసా శ్రీకాంత్,వుడల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు షాక్..!

-మున్సిపల్ వైస్ చైర్మన్, ఇరువురు కౌన్సిలర్లు
-మాజీ ప్రజాప్రతినిధులు, నేతలు కాంగ్రెస్ లో చేరిక
-పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి

ఇల్లందు, మే 7, ప్రజాజ్యోతి: పార్లమెంట్ ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ కు మరో షాక్ తగిలిందనే చెప్పొచ్చు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే తరహాలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు పెరుగుతూనే ఉన్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో సైతం మున్సిపల్ చైర్మన్ తో పాటుగా ముగ్గురు కౌన్సిలర్లు ప్రస్తుత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఇలా ఒక్కొక్కరు గత అధికార, ప్రస్తుత ప్రతిపక్ష పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇక మంగళవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో, ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో తాజా ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషాతో పాటు కౌన్సిలర్లు సయ్యద్ అజామ్, గిన్నారపు రజితలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.



అంతేకాకుండా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పులిగళ్ళ మాధవరావు, మాజీ కౌన్సిలర్ పర్రె స్వర్ణలత, డిసిసిబి డైరెక్టర్ జనగం కోటేశ్వరరావుతో పాటు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల శ్యామ్, పెండ్యాల హరికృష్ణ, పర్రె శ్రీనివాస్, బొల్లం సదేశ్ కుమార్, మరి కొంతమంది నేతలు చేరారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం కృషి చేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సూచించారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో మిగిలిన బిఆర్ఎస్ క్యాడర్ సైతం అంతర్మథనంలో పడినట్లు సమాచారం. కానీ ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు పూర్తి స్థాయిలో ప్రచారం చేస్తున్న దాఖలాలు కనిపించడం లేదు. ఒకవేళ మహబూబాబాద్ పార్లమెంట్ లో అధికార పార్టీ అభ్యర్థినే గెలిపించే ఆనవాయితీ ఉండడంతో ఎలాగూ కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందనే ఆలోచనలో



పడి ప్రచారానికి అంతలా ఆసక్తి చూపడం లేదా అనేది అర్థం కాని పరిస్థితి. అయినప్పటికీ మహబూబాబాద్ పార్లమెంటులో తామంటే తాము గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్న కానీ ఎవరికీ ఓటు వేసి గెలిపించాలో ఓటర్లు ఓ నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తుంది. దీనికి తోడు గత అధికార బిఆర్ఎస్ పార్టీ నుంచి ప్రస్తుత అధికార పార్టీలోకి చేరికలు మరింత బలాన్ని ఇస్తుందని పలువురు చర్చించుకుంటున్నారు. రానున్న రోజుల్లో ఇంకా మరి కొంతమంది పార్టీ మారేందుకు సిద్ధమైనట్లు తెలుస్తుంది.

## స్పెషల్ ఆఫీసర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఐటిడిఎ పీ ఓ

భద్రాచలం, మే 07, ప్రజా జ్యోతి. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు విద్యార్థిని, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా మైనర్ రిపేర్లు 15 మే నాటికి 90 శాతం పనులు పూర్తి అయ్యేలా సంబంధిత స్పెషలాఫీసర్లు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం నాడు ఐటిడిఏ కాన్ఫరెన్స్ హాలులో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని స్పెషలాఫీసర్లతో వీడియో కాన్ఫరెన్స్ మరియు అందుబాటులో ఉన్న స్పెషలాఫీసర్లతో పాఠశాలలో మౌలిక వసతులు ఎంతవరకు పూర్తి అయినది ఇంకా చేయవలసినది ఎంత ఉన్నది అనే అంశాల పై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలలో విద్యార్థినీ విద్యార్థులు అందరూ బెడ్లపైన పడుకోవాలని ,పాఠశాల గదిలో గాలి ,వెలుతురు తప్పనిసరిగా వచ్చేలా ఏర్పాట్లు చేయాలని ప్రతి పాఠశాల వసతిగృహం సర్వ సుందరంగా తీర్చిదిద్దాలని , కొన్ని పాఠశాలల్లో డార్మెటరీ తరగతి గదులకు ఆల్ఫాబెట్ల ప్రకారము నంబర్లు వేయించడం జరిగిందని, విద్యార్థులు పడుకునే రూములలో నాలుగు బెడ్లకు కలిపి ఒక ఫ్యాన్ తప్పనిసరిగా ఉండే విధంగా డిజైన్ చేయడం జరిగినందున ఈనెల 20వ తేదీ నాటికి ఫ్యాన్లు ట్యూబ్లైట్లు అమర్చాలని,అదేవిధంగా టాయిలెట్లు, బాత్రూంలు, మైనర్ రిపేర్లు చేయించి శుభ్రంగా ఉండేలా చూడాలని,విద్యార్థులకు మంచినీరు అందించడానికి బోర్లు గాని, మంచినీటి పంపులు కానీ, రిపేర్లు ఉంటే త్వరితగతిన చేయించాలని, పిల్లలు భోజనాలు చేసిన తర్వాత ప్లేట్లు కడుక్కోవడానికి ట్యాంకును ఏర్పాటు చేసి ట్యాంక్ చుట్టూ మురికి నీరు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా మరియు నీరు నిల్వ లేకుండా డ్రైనేజీలోకి వెళ్లే విధంగా ఏర్పాట్లు చేయాలని, అలాగే పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు సమకూర్చిన డబుల్ కాట్ మంచాలు కట్ చేయించి ప్రతి విద్యార్థి



మంచాల మీదే పడుకునేలా ఏర్పాట్లు చేయాలని, స్పెషల్ ఆఫీసర్లకు ఆదేశించారు. డబుల్ కాట్ మంచాలు ఎక్కువ ఉన్న పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు సరిపడా ఉంచి మిగతా వాటిని వేరే పాఠశాలలకు తరలించాలని, అలాగే పాఠశాల తరగతి గదులలోని గోడలు మరియు పైన ప్యాచ్ వర్క్ పనులు త్వరగా చేయించాలని,ప్రహరీ గోడ, పాఠశాల తరగతి గదులలో తప్పనిసరిగా వైట్ వాష్ చేయించాలని, ప్రతి తరగతి గదిలో తప్పనిసరిగా ట్యూబ్ లైట్లు, ఫ్యాన్లు అమర్చాలని అన్నారు. పాఠశాల ఆవరణ చుట్టు సైడ్ కాలువలు ఏమైనా ఉంటే రిపేర్లు చేయించాలని, మురికి నీరు ఆగకుండా బయటికి పోయే ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. ప్రస్తుతం వేసవిలో పాఠశాలలకు సెలవులు ఉన్నందున, పాఠశాలలు అపరిశుభ్రంగా ఉంచకుండా ప్రతిరోజు శుభ్రం చేయించాలని,ప్రస్తుతం కరెంటు సంబంధించిన స్విచ్ బోర్డులు మంచిగా ఉన్నచోట అవే వాడకానికి ఉంచాలని, పాడైపోయినచోట లైట్లకు, ఫ్యాన్లకు వేరువేరుగా ఎంసిబీ స్విచ్ బోర్డులు అమర్చాలని అన్నారు. టాయిలెట్లలో సీట్ పాడైపోతే కొత్త సీట్లు వేయించాలని, బాలికల పాఠశాలల్లో బట్టలు ఉతకడానికి తప్పనిసరిగా ధోబి గాట్ లాంటి ప్లాట్ఫామ్ వేయించాలని, ప్రతి పాఠశాలలో వసతి గృహాలలో సివిల్ వర్క్స్ ప్యాచ్ వర్క్ స్పెషల్ ఆఫీసర్లు దగ్గర ఉండి చేయించాలని, అలాగే డ్యూయల్ డెస్కులు పాడైపోతే ప్లైవుడ్ వేయించి రిపేర్ చేయించాలని, విద్యార్థులు బస చేసే గదు లలో మాత్రం పిల్లల తప్ప వేరే ఎవరు ఉండకూడదని, లైబ్రరీ సైన్స్ ల్యాబ్ మెడికల్ కు సంబంధించిన గది వేరుగా ఉండాలని అన్నారు. పాఠశాల, వసతి గృహాలలో పనికొచ్చే వస్తువులు ఉంచి పనికిరాని వాటిని డిస్పోజల్ చేయాలని అలాగే మరమ్మతులు చేయించే ముందు చేసిన తర్వాత తప్పనిసరిగా ఫోటోలు తీయించాలని ఆయన అన్నారు. సంబంధిత స్పెషల్ ఆఫీసర్లు ఈ పనులన్నీ దగ్గర ఉండి చేయించాలని అన్నారు. ప్రస్తుతం పాఠశాలల్లో వసతి గృహాలలో చేస్తున్న పనులు సంతృప్తికరంగా జరుగుతున్నాయని,ఈనెల 18 నాడు తప్పనిసరిగా స్పెషల్ ఆఫీసర్ లందరికీ పాఠశాలలలో మౌలిక వసతుల కల్పన పనుల కార్యాచరణ పరిశీలించడానికి రివ్యూ తీసుకోవడం జరుగుతుందని సంబంధిత స్పెషలాఫీసర్లు తప్పని సరిగా మీ పరిధిలోని పాఠశాలల్లో అన్ని పనులు పూర్తయ్యేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ఇంగ్లీష్ భాషను ధారాళంగా మాట్లాడడానికి అలాగే ఇంగ్లీషులోవిద్య బోధన బలోపేతం చేయడానికి సంబంధిత సబ్జెక్టు టీచర్లు తెలుగు హిందీ మినహాయించి మిగతా సబ్జెక్ట్ టీచర్లకు ఐటీసీ వారి సహకారంతో ఆశ్రమ పాఠశాల వసతి గృహాల లో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు ఐదు రోజుల ప్రత్యేక టెస్ట్ నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, అంతకుముందు 20 మంది ఒక టీచర్లకు చొప్పున వేరే కళాశాలల లెక్చరర్లతో ప్రత్యేక శిక్షణ ఇవ్వడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరుగుతుందని తప్పకుండా టీచర్లందరూ ఈ యొక్క శిక్షణను సద్వినియోగం చేసుకొని ఇంగ్లీషు భాషలో పరిజ్ఞానం పొంది గిరిజన విద్యార్థిని విద్యార్థులందరికీ చక్కటి ఇంగ్లీష్ విద్యా బోధన చేసే విధంగా కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ ఏడి అగ్రికల్చర్ భాస్కరన్ ఎఫ్ డి సి అశోక్ ఏసీఎంఓ రమణయ్య డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్ ఏ టి డి ఓ నరసింహారావు ఏపీవో పవర్ మునీర్ పాషా జెడిఎం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి కల నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

6 గ్యారంటీల అమలుపై చిత్త శుద్ధితో పనిచేస్తున్నాం
కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురామ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి...
కాంగ్రెస్ సీనియర్ నాయకులు జూపల్లి రమేష్

అశ్వారావుపేట, మే07, ప్రజాజ్యోతి : యావత్ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేదవాడి కల నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని, అందుకు అనుగుణంగా 6 గ్యారెంటీల అమలపై చిత్తశుద్ధితో పనిచేస్తుందని



ఇప్పటికే 5 గ్యారెంటీలను అమలు చేసి చరిత్ర సృష్టించిందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జూపల్లి రమేష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురామ్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ ఆయన మండలంలో విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా మండల పరిధిలోని పేరాయిగూడెం పంచాయతీలో ఉపాధిపనులు నిర్వహిస్తున్న ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి వారికి మజ్జిగ, నిమ్మరసం అందించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించి వారిలో భరోసా కల్పించిందన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి ,సంక్షేమం వైపుగా వెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ తరపున పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రఘురామ్ రెడ్డిని రాబోయే 13వ తేదీ జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చిన్నంశెట్టి సత్యనారాయణ, జూపల్లి ప్రమోద్, ఎంపీటీసీ మిండా హరిబాబు,నండ్రు రమేష్, కానూరు మోహన్ రావు, మేక అమర్నాథ్, తగరం ముత్తయ్య, స్టాలిన్, నాగరాజు, కాంతారావు, దివాకర్ పలువురు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి 25 కుటుంబాలు చేరిక....

సత్తుపల్లి,మార్చి7 (ప్రజాజ్యోతి) ఆర్. సి మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో టిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి 25 కుటుంబాలు రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో బుధవారం నాడు కాంగ్రెస్ తీర్థం చేపట్టినారు. ఈ సందర్భంగా మట్టా దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ అందరం



ఐక్యంగా ఉండి రానున్న పార్లమెంటరీ ఎలక్షన్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయుచున్న రఘురామిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలుపు బహుమతిగా ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తక్కువ రోజుల్లోనే సంక్షేమ పథకాలు ప్రజలు చేరేలా చర్యలు తీసుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని కొనియాడారు. అన్నివేళలా అందరికి అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు తీర్చడానికి మా కుటుంబం మొత్తం సిద్ధంగా ఉన్నది అన్నారు. టిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరుతున్నారంటే కేవలం అభివృద్ధిని చూసి చేరుతున్నారని ముందు ముందు కూడా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవకై రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, కమల్ భాష, గాదె చెన్నారావు, గోపాలరావు, గఫార్, కంటే నాగలక్ష్మి ,సలీమా ఖాతూన్ తదితరులు ఉన్నారు.

## క్రికెట్ విజేతలకు బహుమతులు

ఏన్కూర్ – మే 7 ప్రజా జ్యోతి ఏన్కూరు మండలం తిమ్మారావుపేట గ్రామంలో గత ఐదు రోజులుగా జరుగుతున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు మంగళవారం సాయంత్రంతో ముగిశాయి. ప్రథమ బహుమతిని చీమలపాడు గెలుచుకోగా, రెండవ బహుమతిని ఎర్రబోడు తండా గెలుచుకుంది. ప్రథమ బహుమతి క్రింద 20 వేల రూపాయలను దాత బానోత్ వీరు నాయక్ చేతుల మీదుగా అందజేశారు. ద్వితీయ బహుమతి క్రింద 10 వేల రూపాయలను దాతలు భూక్య జగ్యా, భూక్య రవి లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డి.ఆర్.కె బి వినోద్ కుమార్, భూక్య హరిదాస్, భూక్య నరసింహారావు, బాదావత్ నరసింహారావు, భూక్య చంటి, బానోత్ నరసింహారావు, మాలోత్ చిరంజీవి, కేలోత్ జగ్యా, బాదావత్ లక్ష్మ, భూక్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెసులో చేరిన ఉమాశంకర్

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి.

కారేపల్లి,మే7,ప్రజాజ్యోతి: సింగరేణి మండలం తొడితలగూడెం ఎంపీటీసీ, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పెద్ద బోయిన ఉమాశంకర్ మంగళవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ఖమ్మంలోని కాంప్ కార్యాలయంలో ఉమాశంకర్ కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సింగరేణి మండలంలో బి ఆర్ ఎస్ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన ఉమా శంకర్, ఇటీవల ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి




మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఖమ్మం అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఉమా శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజాదరణ పెరిగిందని, అందుకే తన వంతుగా అభివృద్ధి, సంక్షేమంలో పాలు పంచుకోవడానికి పార్టీలో చేరానన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టాక 6 గ్యారంటీలు పక్కాగా అమలు చేస్తోందని, ఇకముందు కూడా కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఆశా భావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పులిగండ్ల మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## బాజూమల్లాయిగూడెంలో విద్యుత్ వైరు తగిలి గేదేలు మృతి.

కారేపల్లి, మే 7, ప్రజా జ్యోతి : సింగరేణి మండలంలో రెండు రోజుల నుంచి వీచుస్తున్న ఈదురు గాలులకు విద్యుత్ వైర్లు తెగి పడ్డాయి. తెగిన నేలపై పడిన విద్యుత్ వైర్లను తాకి రెండు పాడి గెదెలు మృతి చెందిన ఘటన మంగళవారం బాజుమల్లాయిగూడెం పరిధిలో చోటుచేసుకుంది. బాజుమల్లాయిగూడెం సమీపంలో సోమవారం వీచిన ఈదురు గాలులకు కరెంట్ వైర్లు తెగి పడ్డాయి. పుసులూరి రాంబాబు, కొంక రాము లకు చెందిన పాడిగేదెలు ఆ ప్రాంతానికి మేతకు వెళ్ళిన క్రమంలో నేలపై పడిన విద్యుత్ వైర్లు తాకి విద్యుద్ఘాతంతో అక్కడికక్కడే మృతి చెందాయి. మృతి చెందిన పాడిగేదేల రైతులను విద్యుత్ అధికారులు ఆదుకోవాలని చీమలపాడు మాజీ సర్పంచ్ మలోత్ కిషోర్ డిమాండ్ చేశారు.



## ప్రధాని మోడీ పాలనే దేశానికి శ్రీరామ రక్ష

చిన్నకోడూర్ ,మే 7 (ప్రజా జ్యోతి): ప్రధాన మోడీ పాలనే దేశానికి శ్రీరామరక్ష అని మెదక్ బిజెపి ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. ఇబ్రహీంనగర్ మాజీ ఎంపిటిసి ఎద్దుల శ్రీనివాస్, కృష్ణ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు రాకేష్, దేవి రెడ్డి బాలయ్య,



సాగర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తపల్లి వేణుగోపాల్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులు బిజెపి ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు సలేంద్రి సంపత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## బొంకూర్ లో ఇంటింటి ప్రచారం

-కాసానీ జ్ఞానేశ్వర్ గెలుపు కోసం బీసీలు ఏకమవ్వాలి

తాండూర్ మే 7 ప్రజా జ్యోతి: వికారాబాద్ జిల్లా తాండూరు మండలం బొంకూరు గ్రామంలో చేపట్టిన ఇంటింటి ప్రచారంలో భాగంగా బి ఆర్



ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిజ్వార్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ యువ నాయకుడు బోయిని శ్రీనివాస్ సూచించారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు కలిసి ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందజేస్తూ బీసీ వర్గానికి చెందిన కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలన్నారు.

ఈనెల 13న జరిగే లోక్ సభ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా నిలవాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో గొల్ల విజయ్, బూర్గుపల్లి మొగులప్ప, బోయిని నర్సిములు, నీరటి మల్లప్ప, పిట్ల బాలప్ప, అశోక్, రాములు, యాదప్ప తదితరులు ఉన్నారు.

## వినూత్న ప్రచారంలో దూసుకుపోతున్న బిఆర్ఎస్

**గ్రామ గ్రామాన మైకులతో ప్రచార హెూరు**

**నూత్న ప్రచారాన్ని ప్రారంభించిన మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి**

యాలాల్ మే 7 ప్రజా జ్యోతి

యాలాల మండల పరిధిలోని అన్ని గ్రామాలలో బీఆర్ఎస్ ప్రచారం ఊపందుకుంది. మంగళవారం మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి గ్రామ గ్రామాన మైక్ ల ద్వారా చేసే వినూత్న ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హయాంలో తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండే



వారన్నారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత ప్రజలకు కష్టాలు ప్రారంభమయ్యాయన్నారు. రైతుల ఉసురు తీస్తున్న కాంగ్రెస్ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ విజయాన్ని ఎవరు ఆపలేరన్నారు. బిజెపి రామ మందిరాన్ని తామే నిర్మించామంటూ అబద్ధపు ప్రచారం చేస్తుందన్నారు. దేశ ప్రజలందరూ తమకు తోచిన సహాయం చేస్తే రామ మందిరం ఏర్పడిందన్నారు. ఆ ఘనతను బిజెపి తామే చేశామంటూ అబద్ధపు మాటలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో... పిఎసిఎస్ వైస్ చైర్మన్ వడ్డే రాములు, పార్టీ సీరియల్ నాయకులు కృష్ణ, శేఖర్ రెడ్డి, రఘు, లాలూ ముదిరాజ్, చిట్టి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## విజన్ ఉంటే చెప్పండి.. డివిజన్ తేకండి

**మొదటిపేజీ తరువాయి..**

ప్రజల పక్షాన ట్విట్టర్ వేదికగా కొన్ని ప్రశ్నలు సంధించారు కేటీఆర్. ప్రధానిగా తెలంగాణ ప్రధాన హామీలను ఎందుకు మరిచారో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. దయచేసి పవిత్రమైన ఈ నేలపై విషం చిమ్మకుండా, దశాబ్దాకాలంలో ఏం చేశారో చెప్పి ఓట్లు అడగాలని సూచించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగంపై ప్రజల సాక్షిగా ప్రమాణం చేసి.. అదే రాజ్యాంగాన్ని అందరి కళ్లముందే కాలరాయకండి అని సూచించారు. రెచ్చగొట్టే రాజకీయాలకు.. ఇక్కడ ఓట్లు పడవు.. ఎందుకంటే.. ఇది తెలంగాణ గడ్డ.. ప్రజా చైతన్యానికి అడ్డా అని కేటీఆర్ పేర్కొన్నారు.



# బిజెపితోనే దేశాభివృద్ధి

### మరోసారి బిజెపి అధికారంలోకి రావడం ఖాయం
### పార్టీ కార్యకర్తలు బిజెపి గెలుపు కోసం కృషి చేయాలి
### కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తాం
### ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశం

యాలాల్ మే 7 ప్రజా జ్యోతి

బిజెపి కేంద్రంలో అధికారం చేపట్టి అభివృద్ధి ఫలాలను ప్రజలందరికీ మరోసారి అందించబోతుందని ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశం అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సంఘం కుర్దు గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో మమేకమై పార్టీ ప్రచారాన్ని నిర్వహించి కేంద్రం అందించే పథకాలను వారికి వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... చేవెళ్ల నియోజకవర్గ వ్యాప్తంగా బిజెపి తన హవాను కొనసాగిస్తుందన్నారు. కేంద్రంలో బిజెపి ఉండాలని ప్రతి ఒక్క భారతీయుడు కోరుకుంటున్నారన్నారు. 550 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత రామ మందిరాన్ని నిర్మించి భారతీయులకు కానుకగా ఇచ్చిన గౌరవం ప్రధానమంత్రి నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు. కేంద్రం అందించే సంక్షేమ పథకాలను గతంలో రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందకుండా చేశాయన్నారు. నేటి ప్రభుత్వం కూడా సంక్షేమ పథకాలను ప్రజలకు దూరం చేస్తున్నాయన్నారు. అలాంటి ప్రభుత్వాలకు బుద్ధి చెప్పి మరోసారి బిజెపి సత్తా రాష్ట్రవ్యాప్తంగా తెలిసే విధంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వికసించే కమలాన్ని ఎవరు కూడా ఆపలేరన్నారు. చేవెళ్ల గడ్డ బిజెపి అడ్డ అని ప్రతి ఒక్కరూ అంటుండడం సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. ఈ



కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ బూత్ కమిటీ అధ్యక్షులు నరేందర్ సీనియర్ నాయకులు నల్ల మసప్ప నల్ల ఆశప్ప కార్యకర్తలు మహేందర్ రమేష్ మోహన్ నరేష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్‌కు మండుటెండల భయం



**మొదటిపేజీ తరువాయి..**

రాజకీయాలను ఎండగట్టాలని పిలుపిచ్చారు. తమ వైఫల్యాలు కాంగ్రెస్‌కు ఎక్కడ ప్రాణం పోస్తాయో అని ప్రధాని మోడీ ఆందోళన చెందుతున్నట్లుగా ఉంది. అలాగే ఇదే విషయంలో కాంగ్రెస్ కూడా ధీమాగా ఉంది. మోడీ అపసవ్య విధానాలు తమను గెలిపిస్తాయని భావిస్తున్నారు. మరో పక్క, 75 ఏళ్లలో ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో ఎన్నికల ప్రచారం కోసం రాజకీయ పక్షాలు ఖర్చు చేస్తున్నాయి. మితిమీరిన ఎన్నికల వ్యయం మన ప్రజాస్వామ్యం ఉనికి సవాల్‌గా మార్చే విధంగా కనిపిస్తున్నది. 2019 ఎన్నికలలో రూ. 60,000 కోట్లు ఖర్చు చేస్తే, ఈ పర్యాయం అందుకు రెట్టింపుకన్నా ఎక్కువగా రూ. 1.35 లక్షల కోట్లు ఖర్చు చేసే అవకాశం ఉందని సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ పేర్కొంది. 35 ఏళ్లుగా ఎన్నికల వ్యయాన్ని మదింపు చేస్తున్న ఆయన ఈమొత్తాన్ని రాజకీయ పార్టీలు, సంస్థలు, అభ్యర్థులు, ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌తో సహా ఎన్నికలకు సంబంధించిన అన్ని ఖర్చులను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా కలిగి ఉంటుందని తెలిపారు. అయితే, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి వరుసగా మూడోసారి అధికారంలోకి రావడం కోసం ప్రచారం కోసం చేస్తున్న వ్యయంలో అందరికన్నా చాలా అత్యధికంగా చేయడం కనిపిస్తున్నది. అసోసియేషన్ ఫర్ డెమొక్రాటిక్ రిఫార్మ్ (ఎడిఆర్) ఇటీవల జరిపిన పరిశీలన భారత దేశంలో రాజకీయ నిధులలో 'గణనీయమైన పారదర్శకత లోపాన్ని' వెల్లడిస్తుంది. 2004-05 నుండి 2022 -23 వరకు, దేశంలోని ఆరు ప్రధాన రాజకీయ పార్టీలకు సుమారు 60 శాతం విరాళాలు, మొత్తం రూ. 19,083 కోట్లు, ఎలక్టోరల్ బాండ్ల నిధులతో సహా తెలియని మూలాల నుండి వచ్చినట్లు వెల్లడైంది. అంటే మన ఎన్నికల వ్యవస్థపై పెరుగుతున్న నల్లధనం, ఆర్థిక నేరస్థుల ప్రభావం ఆందోళన కలిగిస్తున్నది. గతంలో ఏనాడూ లేని విధంగా ఈ ఎన్నికలలో దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఒక విధంగా 'అక్రమ సంపాదనాపరులు'ను నిలబెట్టేందుకు పోటీపడ్డాయి.ఇదే సమయంలో బిజెపి 400 స్థానాలు గెలవాలని ఎందుకు కోరుకొంటున్నదనే ప్రశ్న ఆ పార్టీని ఆత్మరక్షణలో పడవేస్తుంది. పలువురు బిజెపి మంత్రులు, ఎంపిలు తమకు 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చివేస్తామని ప్రకటనలు చేస్తే బిజెపి కేంద్ర నాయకులు ఎవ్వరూ ఖండించలేదు. కానీ ఇప్పుడు 400 సీట్లు వస్తే రాజ్యాంగం మార్పు పేరుతో ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి రిజర్వేషన్లను రద్దు చేస్తారని ప్రతిపక్షాలు ప్రచారం ప్రారంభిస్తే బిజెపి కంగారు పడుతున్నది. స్వయంగా ఆర్‌ఎస్‌ఎస్ అధినేత డా. మోహన్ భగవత్ రంగంలోకి దిగి తామెప్పుడూ రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని స్పష్టం చేయాల్సి వచ్చింది. పరోక్షంగా రాజ్యాంగం మార్పు అంశం ప్రతిపక్షాలకు బలమైన ఆయుధం సమకూర్చినట్లు అయింది. వాస్తవాలు ఏవైనా ఎన్నికల సమయంలో విధానాల గురించిన చర్చలు జరగడం లేదు. ఎన్నికల ప్రణాళికలు గాలిలో కలిసిపోతున్నాయి. దేశప్రజలు నేడు ఎదుర్కొంటున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, రైతాంగ సంక్షోభం, పెరుగుతున్న ఆర్థిక వ్యత్యాసాలు వంటి సమస్యలగురించి కనీసం ప్రస్తావించే సాహసం పదేళ్ళపాటు అధికారంలో ఉన్న ప్రభుత్వం చేయలేకపోతున్నది. పరస్పరం ప్రజలలో ఉద్రిక్తలు రెచ్చగొట్టే ప్రయత్నాల ద్వారా పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారు. బిజెపి వందకు పైగా సీట్లలో పార్టీ పట్ల అంకిత భావం కలిగిన నేతలను తొలగించి, అనుమానాస్పద మార్గాల ద్వారా సంపన్నులైన వారిని అభ్యర్థులుగా నిలబెట్టింది. మోడీ మంత్రివర్గంలో అందరి కన్నా నిజాయితీపరులుగా పేరున్న జనరల్ వికె సింగ్, అశ్విని చౌబే వంటి వారికి ఈసారి సీట్లు ఇవ్వకుండా, వారి స్థానంలో వ్యాపారులకు సీట్లు ఇవ్వడం వారిద్దరూ అవినీతి మార్గాల ద్వారా డబ్బు సంపాదించకపోవడమే కారణం. బిజెపి అభ్యర్థులలో నాల్గవ వంతు మంది ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత పార్టీలోకి వచ్చి చేరినవారే కావడం గమనించవచ్చు. వారిలో అత్యధికులు ఆర్థికపరమైన ఆరోపణలను అంతకు ముందు వరకు బిజెపి నేతల నుండి ఎదుర్కొంటున్నవారే. అందుకనే బిజెపికి 'వాషింగ్ మెషిన్' అనే పేరును ప్రతిపక్షాలు ఇచ్చాయి.

## ప్రజలు ఎన్నుకున్న సిఎం కేజ్రీవాల్



**మొదటిపేజీ తరువాయి..**

వినిపించారు. విచారణ సందర్భంగా జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ బెంచ్ కీలక వ్యాఖ్యలు చేసింది. లోక్‌సభ ఎన్నికలు ఐదేళ్లకు ఒకసారి వస్తాయని అభిప్రాయపడింది. నేరారోపణలు ఉన్న రాజకీయ నాయకుల పట్ల భిన్నంగా వ్యవహరించడం తమకు ఇష్టం లేదని తెలిపింది. అయితే బెయిల్ మంజూరు చేస్తే సీఎంగా కేజ్రీవాల్ అధికారిక బాధ్యతలు నిర్వర్తించ వద్దని సూచించింది. అయితే సుప్రీం అభిప్రాయాన్ని ఈడీ వ్యతిరేకించింది. సీఎం అని ప్రత్యేకంగా బెయిల్ ఇవ్వడం సరికాదు. నేరారోపణలు ఎదుర్కొంటున్న ఎంపీలు ఎమ్మెల్యేలందరికీ బెయిల్ ఇస్తారా? - సీఎం అయినంత మాత్రాన మినహాయింపు ఉండదు. రాజకీయ నాయకులకు మినహాయింపు ఇస్తున్నామా? ఎన్నికల ప్రచారం మరింత ముఖ్యమా. 6 నెలల క్రితం విచారణకు పిలిస్తే కేజ్రీవాల్ సొంత కారణాలతో విచారణకు రాలేదు. అతను సహకరించి ఉంటే, అరెస్టు చేయాల్సిన అవసరం వచ్చేది కాదు.ఇప్పుడు ఎన్నికల ప్రచారం చేయాలనుకుంటున్నాను అని వాదిస్తున్నారు. ముఖ్యమంత్రి సమన్లకు గైర్హాజరయ్యారు, ఇది తప్పుడు సందేశాన్ని పంపుతుంది. సీఎం సంతకం లేకపోయినా పరిపాలన ఆగలేదు అని ఈడీ వాదించింది. సీఎం సంతకం లేదని ఎల్జీ ఫైల్స్ ఆపుతున్నారని కేజ్రీవాల్ తరపు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదించారు. కేజ్రీవాల్ కి షరతులతో కూడిన బెయిల్ ఇవ్వొచ్చు.. గతంలో చంద్రబాబుకు షరతులతో కూడిన బెయిల్ ఇచ్చారు అని కోర్టుకు చెప్పారు. ఇరు వర్గాల వాదనలు విన్న సుప్రీం మధ్యాహ్నం 2.30 గంటలకు తీర్పు ఇవ్వనుంది. ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత, అరవింద్ కేజ్రీవాల్‌లకు రౌస్ అవెన్యూ కోర్టు జ్యుడిషియల్ కస్టడీ పొడగించింది. కవితకు ఈ నెల 14 వరకు, కేజ్రీవాల్‌కు 20 వరకు కస్టడీ పొడగించింది.

ఢిల్లీ లిక్కర్ కేసుకు సంబంధించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీపై మంగళవారం విచారణ జరిగింది. లిక్కర్ పాలసీ ఈడీ, సీబీఐ కేసుల్లో కవిత జ్యుడీషియల్ కస్టడీ ముగియడంతో కవితను కోర్టులో దర్యాప్తు సంస్థలు హాజరుపరిచాయి. ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత జ్యుడీషియల్ కస్టడీ ముగిసింది. కవితను కోర్టు ముందు అధికారులు హాజరు పరిచారు. ఢిల్లీ లిక్కర్ ఈడి కేసులో కవితకు మే 14 వరకు జ్యుడీషియల్ కస్టడీ పొడగించింది. వారం రోజుల్లో కవితపై చార్జ్ షీట్‌ను దాఖలు చేస్తామని కోర్టుకు ఈడీ అధికారులు వెల్లడించారు. కవిత జ్యుడీషియల్ కస్టడీ అంశంపై జడ్జి కావేరి బవేజా విచారణ జరుపుతున్నారు.ఈ కేసు దర్యాప్తు పురోగతిని కోర్టుకు వివరించి కవిత జ్యుడీషియల్ కస్టడీని పొడిగించాలని కోర్టుకు ఈడీ, సీబీఐ అధికారులు కోరారు. లిక్కర్ పాలసీ కేసులో కవిత జ్యుడీషియల్ కస్టడీని పొడిగించాలని సీబీఐ, ఈడీ అధికారులు కోరారు. జైలులో కవితకు 10 పుస్తకాలు అనుమతించాలని కోర్టును కవిత న్యాయవాది నితీష్ రానా కోరారు. కోర్టులో కవితను 15 నిముషాల పాటు కలిసేందుకు కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలని కోర్టును కవిత న్యాయవాది కోరారు.కోర్టు లాకప్‌లో కవితకు తన భర్త తెచ్చిన ఆహారం తినేందుకు అనుమతించాలని కోర్టును నితీష్ రానా కోరారు. జైలులో కవితకు ఇచ్చే ఇంటి భోజనం 10-15 మంది పోలీసులు చెక్ చేసిన తర్వాత పాడు చేసిన ఆహారాన్ని అందిస్తున్నారని.. అలా కాకుండా డాక్టర్ జైలు అధికారి చెక్ చేసి కవితకు అందించాలని కోర్టును కవిత న్యాయవాది కోరారు. కవిత ఇంటి భోజనం వద్దన్న తర్వాత మళ్లీ ఎందుకు అడుగుతున్నారని జడ్జి ప్రశ్నించారు. కవితకు ఇంటి భోజనం అందించే అంశంపై జైలు సూపరింటెండెంట్‌ను వివరణ కోరతామని జడ్జి అన్నారు. ఇకపోతే ఇదే కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు మరోసారి చుక్కెదురైంది. ఈ కేసులో కేజ్రీవాల్‌కు కస్టడీని మరోసారి పొడగించింది కోర్టు. మంగళవారంతో కేజ్రీవాల్ జ్యూడీషియల్ కస్టడీ ముగిసింది. దీంతో అధికారులు ఆయన్ను తీహార్ జైలు నుంచి రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. విచారించిన ధర్మాసనం.. కేజ్రీవాల్‌కు మే 20వ తేదీ వరకు కస్టడీని పొడగించింది. దీంతో కేజ్రీవాల్ మరో 14 రోజులు జైల్లోనే ఉండాల్సి ఉంటుంది. లిక్కర్ స్కామ్ కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు మార్చి 21న అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి పలు దఫాలుగా కోర్టుకు ఆయనకు జ్యూడీషియల్ కస్టడీని పొడగిస్తూ వస్తోంది కోర్టు. తాజాగా కస్టడీ ముగియగా.. ధర్మాసనం మరోసారి కేజ్రీవాల్‌కు కస్టడీని పొడగించింది. ఇదిలాఉంటే.. తనను ఈడీ అరెస్ట్ చేయడంపై సీఎం అరవింద్ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. మధ్యంతర బెయిల్ పిటిషన్ ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశారు కేజ్రీవాల్. దీనిపై విచారించిన సుప్రీం ధర్మాసనం.. కేజ్రీవాల్‌కి కీలక సూచనలు చేసింది. లోక్‌సభ ఎన్నికల వేళ ఓ పార్టీ అధినేతగా ఆయన ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని ధర్మాసనం అభిప్రాయపడింది. బెయిల్ మంజూరు చేస్తే ముఖ్యమంత్రిగా అధికారిక బాధ్యతలు నిర్వర్తించొద్దని సూచించింది. బెయిల్‌పై విడుదలయ్యాక ఫైళ్లపై సంతకాలు కూడా చేయొద్దని సూచించింది. అయితే లిక్కర్ స్కాం కేసుపై ఇంకా వాదనలు జరుగుతున్నాయి.

## ఘనంగా తోటి మిత్రుడు సీనియర్ జర్నలిస్ట్ దుర్గారావు జన్మదిన వేడుకలు

కుత్బుల్లాపూర్ మే 7 (ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో తెలంగాణ న్యూస్ చానల్, వాస్తవ తెలంగాణ దినపత్రిక జర్నలిస్టు గా విధులు నిర్వహిస్తున్న కేబుల్ టీవీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్, టి డబ్ల్యూ జే ఎఫ్ డిస్టిక్ నెంబర్ దుర్గారావు జన్మదిన వేడుకలు పాత్రికేయుల



ఆధ్వర్యంలో షాపూర్ నగర్ లోనీ శుభం హెూటల్లో మంగళవారం రోజున ఘనంగా నిర్వహించారు. సహ పాత్రికేయులతో కలిసి దుర్గారావు జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎక్కడా రాజీ పడకుండా వార్తల సేకరణలో నిర్విరామంగా కృషి చేస్తున్న మిత్రుడు ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో తన కుటుంబ సభ్యులతో నిండు నూరేళ్ళు సంతోషంగా జీవించాలని అన్నారు. కాలక్రమేణా విధి నిర్వహణలో మరింత రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేబుల్ టీవీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పర్వేజ్, జనరల్ సెక్రెటరీ వెంకటేష్ , ఆర్గనైజేషన్ సెక్రటరీ రమేష్ , సీనియర్ పత్రికేయుడు బాలరాజు,ఆనంద్ కుమార్, దీపక్, కేబుల్ టీవీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మూడోదశ పోలింగ్‌లో ఓటేసిన ప్రముఖులు

**మొదటిపేజీ తరువాయి..**

భూపసేంద్రపటేల్ అందరితో పాటు లైన్లో నిల్చోగా.. గత ఏడాది బ్రెయిన్ స్ట్రోక్‌కు గురైన ఆయన కుమారుడు అనుజ్ పటేల్ వీల్‌ఛెయిర్‌లో వచ్చి ఓటేశారు. అలాగే ఆదానీ దంపతులు కూడా క్యూలో వచ్చి ఓటేశారు. మహమ్మద్‌పురా ప్రైమరీ స్కూల్‌లో ఉన్న పోలింగ్ బూత్‌లో ఆయన ఓటేశారు. ఇవాళ దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాల్లో 93 సీట్లకు మూడవ దశ లోక్‌సభ పోలింగ్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఓటేసిన తర్వాత అదానీ మీడియాతో మాట్లాడారు. తన ఫ్యామిలీతో కలిసి ఓటింగ్‌లో పాల్గొన్నట్లు చెప్పారు. ఓటేయడం గర్వంగా ఉందన్నారు. ప్రతి పౌరుడు ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటింగ్‌లో పాల్గొనాలని ఆయన కోరారు. భారత్ ప్రగతి దిశగా ముందుకు వెళ్తోందని, మరింత ముందుకు వెళ్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎలక్షన్ రోజుకు ఉన్న ప్రాముఖ్యత గురించి



మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో జరిగే అతిపెద్ద పండుగ ఇదే అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక ఓటు శక్తివంతమైందని ఆయన తన ట్వీట్‌లో తెలిపారు. భారత భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ఓటును వేయాలని ఆయన కోరారు. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, భాజపా విదిశ అభ్యర్థి శివరాజ్ సింగ్ చౌహాన్ కుటుంబం ఓటింగ్‌లో పాల్గొంది. సినిమా ఇండస్ట్రీకి చెందిన రితేశ్ దేశ్‌ముఖ్, ఆయన భార్య జెనీలియా, ఆయన సోదరుడు, కాంగ్రెస్ ఎమ్మెల్యే ధీరజ్ దేశ్‌ముఖ్..లాతూర్‌లో ఓటేశారు. కేంద్రమంత్రులు మన్‌సుఖ్ మాండవీయ, ప్రహ్లాద్ జోషి, జ్యోతిరాదిత్య సింధియా, జామ్‌నగర్ భాజపా ఎమ్మెల్యే రివాబా జడేజా, ఎన్‌సీపీ-ఎస్‌సీపీ బారామతి అభ్యర్థి సుప్రియా సూలే, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ కుటుంబం, ఎన్‌సీపీ-ఎస్‌సీపీ చీఫ్ శరద్ పవార్, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడియూరప్ప కుటుంబం, కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బెంగాల్లో చెదురుముదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా సాగింది.

## మహిళలు ఉచిత ప్రయాణం తప్ప మరోటిలేదు

**మొదటిపేజీ తరువాయి..**

మార్ఫింగ్ చేసి కేసీఆర్‌ను మించిపోయారు. నాలుగు నెలల్లోనే ఆయన అబద్ధాలకోరని అర్థమైంది. బీసీ కమిషన్‌కు చట్టబద్ధత కల్పించింది ప్రధాని మోదీ. భాజపా రిజర్వేషన్లు తొలగిస్తుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇండియా కూటమిలో ఎవరు ప్రధాని అవుతారనే అంశంపై స్పష్టత లేదు. సంకీర్ణ రాజకీయాలకు కాలం చెల్లింది.. రాహుల్ గాంధీ ప్రధాని కాలేరు' అని ఈటల రాజేందర్ అన్నారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967